TIGHT BINDING BOOK

brown book

UNIVERSAL
LIBRARY

OU_204578

UNIVERSAL
LIBRARY

OUP—552—7-7-66—10,000

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T83/L19H Accession No. 383

Author లక్ష్మీనరసింహం, చిలకమర్తి.

Title హాస్య లత.

This book should be returned on or before the date last marked below.

హేమలత.

ఇది

చిలకమర్తి లక్ష్మీనరసింహముగారిచే

రచియింపఁబడి

మట్టె సుబ్బారావుగారిచే

పరిష్కరింపఁబడినది.

పదునొకండవకూర్పు 1000

రాజమహేంద్రవరము.

శ్రీ విద్యానిలయ ముద్రాక్షరశాల.

1920.

[దీనివెల 0—12—0

హేమలత.

మొదటి ప్రకరణము.

ఒకనాఁటి సూర్యాస్తమయసమయమున శిరమునందాతట భస్మము పూసికొని కాషాయాంబరంబులఁ గట్టుకొనిన యొక మార్గస్థుఁడు యమునానదివైపునకు వచ్చుచుండెను. అతఁడేగ్రామము నుండి వచ్చుచుండెనో యేగ్రామమునకుఁ బోవుచుండెనో యెఱిఁగినవా రెవ్వరును లేరు. మార్గమధ్యమున నొకరిద్దఱాతని బలుకరించిరి. కాని యతఁ డెట్టి ప్రత్యుత్తరము నీయలేదు. [illegible] చేసినను మాటలాడకుండుటచేతను, సకల జంతు [illegible] నాసాగ్ర దృష్టముగా [illegible] మౌనముగా [illegible] యుండుటచేతను, [illegible] సూర్యాస్తమయానంతరము [illegible] చేసెనని [illegible] చెప్పవచ్చును. అతఁడు రమారమి నలుబదినాల్గు సంవత్సరముల వయస్సు గలిగియుండెను, [illegible] వలెఁ గన్పడెను. ఆమనుష్యుఁడు పొడగరి కాఁడు. కాని కేవల మాపొట్టయుఁ గాఁడు. [illegible] గౌరవర్ణము గలవాఁడై యుండెను. ఆతనిఁ జూచినవారందఱు [illegible] సుందరపురుషుఁ డనియనక మానరు. లావుగానున్న శిరమునందు పాదమస్తము వఱకును భస్మము పూసికొనియుండుటచేతను మొగమునందు యజ్ఞోపవీతము [illegible] నుండి కనఁబడకుండుటచేతను, అతఁడే జాతివాఁడో తెలిసికొనుట దుర్లభము. కాని యాతఁడు తనరహస్యమును [illegible]

డగ్గియు గంద బ్రహ్మక్షత్రియ వైశ్యజాతులలో నొకజాతివాఁడ యుమాత్ర మూహింపవచ్చును. తీవ్రమైన సూర్యతాపమువలన న యలు వెడలిన చెమ్మటచేత శరీరమునందుఁ దగుల్కొన్న భస్మ మక్క డక్కడ కరఁగిపోయి యతనిసహజకోమలమైన శరీరమును జూపు చుండెను. గడ్డమును జడలను నతఁడు యోగియని చెప్పుచున్నవి. కాని చక్కఁగా నవి పెరుఁగకుండుటచేత నూతనముగా నాశ్రమస్వీకార మును నొనర్చినట్లు చూపరు గ్రహింతురు. ధగ్ధగ్గమని కాలుగాలు చుండినను, నెడనేఁడిమిచే నిస్సృహ మాడుచుండినను, నతఁడు పాదర క్షలు కాని గొడుగు కాని ధరింపకయే దినమంతయుఁ బ్రయాణము జేసెను. బైరాగుల దగ్గఱనుండు కపాల, యతనిదగ్గఱ నుండెనగాని యోగిజనుల కత్యంతప్రీతిపాత్రములగు గంజాయియుఁ జిలుమును నందు లేవు. యమునానదీతీరమున నున్న మధురాపుర సమీపమున కతఁడు నాలుగుగడియల ప్రొద్దువేళ వచ్చినను నేమికారణమునో పట్టణమునఁ బ్రవేశింపక కొంతసేపటిదనుక నున్న మామిడితోఁపులో దాఁగియుండి [illegible] డనే యాసనమును విడిచి, [illegible] [illegible] యమునాతీరమునకుఁ బో[illegible] డెను. నదీతీరముఁ జేరినతోడనే చంకనున్న కపాల నొక మూలఁ బడవైచి రెండుచేతులఁ జన్నీటఁ గడిగి మొగముపై నానిర్మలోదక కణములఁ జల్లుకొని నలుగుపడిసిళ్ళు నీళ్ళు త్రాగి యచ్చట నిసుక తిన్నెపై గూర్చుండి విశ్రమించెను. అప్పుడు యమునాజలబిందువులతోఁ [illegible] యమారుతము వెంచి యాప్తమిత్రుఁడువచ్చి మీఁదఁ జే [illegible] కర్మమార్గాయాసము నొందియున్న యాతని శరీ రమును స్పృశించి యాయాసము శమనయించెను. ఆతఁడును సకలజన సులభమైన యీదైవదత్తసౌఖ్యము చేత పరవశత్వమునొంది కనులు మూసికొని హాయిహాయి యని కొన్నినిమిషములవఱకును దనకిష్టము

లనెల్ల మఱచిపోయెను. ఆసమయమునం దాకాశమున ననంతకోటినక్షత్రములు మినుకుమినుకు మను జ్యోతులవలెఁ బ్రకాశించుచుండెను. అది నిర్జనస్థలమగుటచే కలకోఁడి, చిమ్మట, మొదలగుజంతువుల రొదతప్ప మఱియొకధ్వని యేదియు లేదు. నిశ్శబ్దముగనున్న యా స్థలమునందు శయనించినతోడనే యతనికిఁ దనపూర్వవృత్తాంతము జ్ఞప్తికివచ్చి వానిని విచారమునందు ముంచెను. వెంటనే యతఁడు "హా దైవమా! ఎంతకష్టములకు గురిచేసితివి. ఆహా! ఏమి తురకలదౌర్జన్యము. ఈ మహాక్షత్రియ పవిత్రత్వ మెన్నఁడైన నశించునా!" యని తనలోఁ దా ననుకొనుచు వశముగాక వచ్చిన బాష్పజలముల దుడుచుకొని యాకాశమువంకఁ జూచునప్పటికిఁ [illegible] మబ్బు కనఁబడెను. [illegible] క్రమక్రమముగా గొప్పదై యాకసమునంతను నాక్రమించుకొ [illegible]

యూహించి యిసుక [illegible]

దాఁచుకొందునాయని చింతింపనారంభించెను. కొంచెమాలోచించునప్పటికి తాను బయలుదేరిగొన్న మామిడితోఁపునకును నదికి మధ్యనున్న పాడుదేవాలయమతనికి జ్ఞప్తికిరాఁగా నటకుఁబోవఁ బ్రయాణమయ్యెను. ఆ దేవాలయమునకును నదీతీరమునకును గొన్నిగజముల దూరముమాత్రమే యుండుటచేత నీమనుష్యుఁడు త్వరితముగా నడిచి గుడివైపునకు వెళ్లెను కానియంతకుముందే చినుకు లారంభమై యెండచే గాఁగియున్న యోగిశరీరమును వడఁకునట్లుచేసి యాతనివస్త్రములఁ దడిపెను. ఇట్టెడపెడ జల్లువాన కురియునప్పటికి మన బాటసారి దేవాలయపుముంగిలిభాగమునకు నడచెను.

ఆ దేవాలయము మనము వ్రాయుచున్న యీకాలమునాఁటికి శిథిలావస్థనొందినను బూర్వకాలమునందుఁ గొప్పదనము లున్నదశ [illegible]ను. క్రీస్తుశకము 1016 వ సంవత్సరమునందు గుజరాతమహా

మహ్మూదు హిందూదేశముపై దండెత్తి జగత్ప్రసిద్ధములగు క్షేత్రములను ధనాగారములగు దేవాలయములను దోచికొని స్వామివిగ్రహములను స్వహస్తములతో పెకలించి దేవాలయములనెల్ల భూమితో మట్టము చేసెను. ఈ దేవాలయము పాడుపడియుండుటచేత మహమ్మదీయుల స్వ యముగా నాశనము చేయలేదు గాని తత్కాలపు విగ్రహము మొద [illegible]

[illegible]

ఈక్రింద దేవాలయములు చెంగాను నట్టుగ నున్న కృతులును పెట్టినికో టనల నుండు [illegible] పోటులకు సముపాయ మొక్కవగనుండెను. ఆయాలయమునందు పూర్వము శాస్త్రోక్తమైనమూర్తినాట మొనర్చుచుం గాళీయమర్దనపడగాచ్ఛైన నాట్యసంపు శ్రీకృష్ణునివిగ్రహ ముండెనని పట్టణమునందలి వృద్ధులప్పుడప్పుడు శాస్త్రములను జూచునప్పు డను కొనచుందరు. తురుష్కులుచేసిన నాశమునకుదోడు కాలము గూడ దేవాలయప్రాకారముల నాశనదేవతపాలు చేసెను. మ నమువర్ణించుటకు కాలమునాటికి ముఖాలయము నొకటి తక్క మరి యేదియు లేదు. గర్భాలయము సహజముగా నంధకారబంధురమై

యుండెను. నాఁటిరేయి మేఘములచే గప్పియుండుటఁ జీఁకటి పది రెట్లధికముగనుండెను. వాన తెరిపి తడిసిన వస్త్రములవారిఁ గట్టి కష్టపాలయుండిన్ను పొడిబట్టలు లేని కష్టపాసనము వహించుచు వలె భయంకరముగానున్న యీ దీపతముఁ [illegible] వెలిగించుచుఁ జలబాధ నోర్వఁజాలక గోనెఁజొరఁబడి తప్పటడుగు లిడుచుఁ గొంత దూరముపోయి పూర్వము విగ్రహమునుండు కట్టియున్న [illegible] గూర్చుండెను. ఆఁకటిచేఁ [illegible] ప్రాణాంతకమగు దుఃఖాలోచన సమయమున [illegible] పరవశత్వముఁ జెందుచుండ [illegible] తనిఁ [illegible] మేలుకొలిపెను. [illegible] దేశమున నదుల యందును [illegible] యుండెను [illegible] యగు [illegible] దశకళలైన యును [illegible] సమస్తము [illegible] బడి నది. అప్పటికి వర్షము గాలి తగ్గిపోయినను వారి దేహము లంతగాఁ దడిసి యుండలేదు. కోపములనున్న ఖడ్గమును [illegible] గుప్పము [illegible] మూలలందుఁ [illegible] నటికిల్లుచుండెను. ఇట్లు కొంతసేపు చూచి వారిరువురు లోపలఁ బ్రవేశించిరి. అందొకఁడు మహారాష్ట్రుఁడు; రెండవవాఁడు తురుష్కుఁడు. తురుష్కుఁడు దీర్ఘకాయముతోను, దూలములవలెనున్న భుజద్వయముతోను గుండెలను దాఁకుచున్న నల్లని గడ్డముతోడను జూచువారి కందఱకును భయమును గల్గించుచుండెను భయంకరమైన యీతనిముఖావలోకనముఁ జేసిన వారందఱును దయయను దానియందు లేదని నిశ్చయముగఁ జెప్పఁగలరు. మహారాష్ట్రుఁడు కొంచెము గొప్పకుటుంబమునం దుద్భవించినను గాలవశమున ధనాదులు పోయి దురాచారులస్నేహముఁ జేసి దౌర్జన్య

ములం దాఁతేటెను గాని ముఖవిలాసముఁజూడఁ గొంచెము జాలిగల వాఁడని తోఁచును. అయినను దొంగతనము మనుష్యవధ మొదలగు దుష్కార్యముల నాచరించునెడ జంకును సందేహమును నిరువురకును లేవు. అదివఱకు గోడలకుఁ జేర్పఁబడిన ఖడ్గముల నొరలలోనుంచి వారు దేవళము మునుముందరఁ గూర్చుండి యేదో యోచింపుచుండిరి. అందు నహమ్మదీయుఁడు మహారాష్ట్రునిఁజూచి యిట్లనియె.

నందా! బాలాజీ యింకను రాకుండుటకు నేమి కారణము? అతనిమార్గమున నెవరైనఁ బట్టుకొనియుందురా?

నందు—గులామల్లీ! నీకింత పిచ్చియెందుకు? మన బాలాజీ యిదివఱకెన్నఁడైన నొరికచేతఁ జిక్కెనా? అతఁడు దేశాంతరకుఁ డని యెఱుఁగవా?

గులా—అదియును నేనెఱుఁగుదును. అందుచేతనే మనకింతవఱకె న్నఁడును జకరీవర్తివలన భయము లేదు. మనరహస్యము బయలు పడలేదు.

నందు—నీచేత నీకార్యములఁ జేయించుచున్న రహిమాన్ ఖాఁ నలాయుద్దీనుచక్రవర్తివద్ద గొప్పయుద్యోగమునం దుండఁగా మనకు నెవరిభయమును గలుగదు. అతఁడు సుఖవంతుఁడగుఁగాక!

గులా—మొన్నటిరాత్రి స్త్రీలను దోఁచుకొన్నపుడు దొరకిన నగలలో నెన్నవవంతు మనము తీసికొనునట్లు ప్రభువుగా రేర్పఱచి నారు?

నందు—ఎంతయిచ్చిన నంతే మనము పుచ్చుకొందము.

గులా—అది సరె. కాని యీదినమున మనుష్యులను నఱికి నట్లు నీవిదివఱకెప్పుడు నఱికియుండలేదు. ఒక దెబ్బకు రెండు తునకలు గదా! షహబ్బాస్? శహబాస్. అటువంటి యేటు మరిదొరకదు.

నందు—అదియొకలెక్కా? నేఁడనవలకిఁ దక్షిణ బ్రిటాంగ లో మహాత్రాధరుగుదెంచిన యోధులను దోఁచుకొన్నపుడు దయాదాక్షిణ్యములులేక స్త్రీలను శిశువులనుగూడ నఱకివేసినాను. నాఁడు నీవు చూడలేదా?

అని వీరిరువురు సంభాషించుకొనుచుండఁ జోతకి గ్రామముపతె నాలయమున్యమున నఃఖాసీనుఁడైయున్న మన బాటసారి భయముచే గడగడ వడకుచు నేమియుఁ జేయలేకయుండెను. వారిసంభాషణము నుబట్టి వారు మనుష్యహంతకులని యతఁడు తెలిసికొనెను. వారిదివఱకొకతనిఁ జూడక తమరహస్యముల బయలుపఱచుకొనుచుండిరి. అపుడు నందుఁడు కొంచెము గంజాయి పీల్చవలెనని కోరి సంచిలో నున్న చెకుముకిఱాతిని నినుపముక్కను దీసి వానిరాపిడిచే నగ్నిని సృజించి చిలుకములో గంజయియాకును బాగాకునుపైచి యందు నిప్పంటించి తాను నాలుగు గ్రుక్కలను ద్రాగి గులామున కందిచ్చెను. ఈసిప్పువెలుతురున గులాము మనుష్యుఁడాలయమున నున్నట్లు జాడకట్టి తన యనుమానమును నందుని చెవిలోవైచెను. సహజలక్షణమైన క్రౌర్యము లేకు గంజాయిమత్తు తోడ్పడ, వెంటనే నందుఁడు తాఁచుపాముపలె లేచి మన బాటసారియున్నవైపున కరుగుచుండఁగా గులామతని వెంబడించెను. అదివఱకే భయకంపితుఁడైన మన తెరువరి యీదురాత్ములు తనవైపు వచ్చుచుండుటఁజూచి కెవ్వునఱచి స్మృతితప్పఁగ తనయున్నస్థలమునుండి క్రిందఁబడెను. అతనిఁజూచి నందుఁడును గులామును నాశ్చర్యపడి యొండొరులతో నిట్లు సంభాషించిరి.

నంద—అరే! అయ్యో! ఎవఁడురా వీఁడు?

గులాం—ఎవఁడో మనమాటలువిని మనగుట్టు బైటఁబెట్టఁ దలంచినదొంగ.

నందు — ఈ ఘోడాల నిప్పుడేమి చేయుదము? ఏకీ కత్తి యీలాగున్నదే.

గులా — కసాయిత్రోవ నొక్కవద్దు. ఈలాగునఁ జేయుదము. (అని చెవిలో రహస్యముగాఁ జెప్పెను.)

అట్టిపిమ్మట వారు దండములుకొని స్నానపానాదులఁ జేయుచున్న యాదీనున్నను గద్దెగుర్రిక్కి శిరస్సొకరును పాదములనొకరును బట్టుకొని మోసికొనిపోయి యతఁడు గిజగిజ తన్నుకొనుచున్నను వదలక నదీతీరముఁ జేర్చి యొక్కచోట నగిలి చావుము పడకొట్టక ' యని వానినందుఁ బాఱవైచిరి. తరువాత వారిరువురు నాలయమునకు వచ్చి యాతని కత్తిపాలను వెదకి యందుండి కొన్నివస్తువులను సంగ్రహించి తమమిత్రుఁడైన బాలాజీ రాయని కిచ్చియింటికిఁ గొని యథేచ్ఛం జనిరి.

రెండవప్రకరణము

ఆగ్రామమునకు రమారమి పదునైదుక్రోసుల దూరమున "పాలి" యను చిన్నగ్రామ మొకటి కలదు. శత్రునరసింహ నుద్యాన దుర్గమునకు దానిసమీపమున గలపర్వతము యందొక ప్రాకారము నేర్పఱచి యూరికి సర్వసైన్యాధికారమిచ్చి యొకవ [illegible] యుగు లా యుద్దీను పరిపాలన మొనర్చుచుండెను. పాలిసర్వాధికారము [illegible] బున రహిమాంఖాను బాగుగ నుండెను. అతఁడు మొకటి పారసీకదేశమునుండి వచ్చిన బానిసవాఁడయ్యుఁ దన స్వామిభక్తి పారమ్యముచేతను ధర్మాచారసంపత్తి చేతనో యలాయుద్దీను చక్రవర్తి కనుగ్రహపాత్రుఁడై నానాఁటికి సన్నుతపదవు నొందుచుఁ బాలి సైన్యాధికారము నొందెను. ఈతఁడు దీనూసనపదవినొంది

మూఁడుసంవత్సరములైనది. అధికారప్రాప్తియైనది మొదలాతఁడు గర్వోన్మత్తుఁడై రాజకీయోద్యోగస్థులనందఱ నగౌరవంబుతోఁ జూచుచు నిజాధికారమునకు లోఁబడిన ప్రజల ననేకకష్టముల పాలు చేసి జనవిరోధియై యుండుటయే కాక యంతఃపురస్త్రీలను జెఱపట్టుటయు దురాచారులచే దొంగతనములఁ జేయించుటయు లోనగు దుష్కార్యధురీణుఁడై యహోరాత్రములు మద్యపానమత్తుఁడై స్త్రీజనమధ్యంబునఁ గాలము బుచ్చుచుండెను. అది చిన్నగ్రామమగుటచే నచ్చట నున్నయుద్యోగస్థులలో నెల్ల ఖానుగారే మహోన్నతపదవి నున్నకారణమున జనసామాన్య మాతని నవాబని చెప్పుకొనుచు నతని కత్యంతకృపాపాత్రు లగుటకు యత్నించుచునుండురు. నెయ్యాల, చండతరమైన ఖానుయొక్క పరిపాలనచేఁ బ్రజలు కాలము లమూఁడుచు నన్నవస్త్రములకు దూరులై యాతని మరణమెదురుచూచుచు సాధ్యమగునేని తామె యాతనిఁ దుదముట్టింపఁ దలఁచుచుండిరి. ఈతఁ డన్యమతస్థులగు హిందువులకే కాక సదాచారపరాయణు లగుమహమ్మదీయులకు నిష్టుఁడుగ నుండెను.

॥శ॥ 1301 వ సం॥రమున వేసవికాలమున నొకనాఁటి మధ్యాహ్నము పదునిరువురు మనుష్యు లశ్వారోహణ మొనర్చి పాలిగ్రామ సమీపమునకు వచ్చుచుండిరి. అందు ధవళతురంగము నెక్కి మన్మథునివలె లావణ్యాధికమైన యొకరాజపుత్రకుమారుఁడు సేనానాయకుఁడై తోడివారలను దన మృదుమధురవాక్యములచే హెచ్చరించుచు నెండతాపమున నుస్సురనుచు వచ్చుచుండెను. మదనసింగు రమారమి యిరువదియైదు సంవత్సరముల వయస్సుగలిగి మూర్తీభవించిన పూర్ణయౌవనము వలె సర్వాంగసౌష్ఠవముతోడను నిరంతరమందహాసవిలసితమైన మొగముతోడను, విశాలవక్షస్స్థలముతోడను జూచువారెల్లరు మెచ్చునట్లుండెను. అతని ధవళాశ్వము మీఁదఁ బారసీకదేశ

ఘుజీను వేయఁబడియుండెను. చలువచేసిన తెల్లనిపరాయిదోడిగికొని విశాలమై జరీపట్టెలతోఁ దలఁదలమని సూర్యకాంతిచే మెఱయుతలపాగను ధరించి, నిగనిగకాంతులను గ్రక్కుచున్న నల్లమొహము లంగరకదోడిగి, నడుమునుబటకాతో బిగించి, పైనున్న కాశ్మీరశాలువ నెండకడ్డముగ మీఁదవైచుకొని గుఱ్ఱమును మాటిమాటికిఁ జబుకుతో బెదరించుచుఁ బ్రయాణముసేయుచుండెను. క్షత్రియకులశిరోభూషణుడును, దనయేలికయుఁ, జిత్తూరురాజ్యసంరక్షకుఁడును నగుభీమసింగునకుమరసింగుబాలుఁడయ్యె నాంతరంగికుఁడగుటచేతస్వామికార్యనిర్వాహణమునకై యప్పుడాగ్రానగరమున గారణాంతరమున వసించుచున్న చక్రవర్తి యొద్దకుఁ బోయి తనప్రభువు పంపిన సందేశమును దృప్తికరముగా నిర్వర్తించి చక్రవర్తిదయసంపాదించి తిరిగిచిత్తూరునకతఁడు పోవుచుండెగ. అలాయుద్దీనతోఁ గూడిన జగజంగను నతనికిచ్చి పాలిగ్రామము వఱకు నాదసింగుకు సహాయమొనర్ప వలసినదని పంపెను. నాడుజంగు హిందూస్థాననివాసులగు మహమ్మదీయులలోఁ బ్రఖ్యాతిగన్న వంశసంభూతుఁడై గుణములచేఁ దనవంశమునకుఁ గీర్తిఁ దెచ్చుచుండెను. చక్రవర్తికాతనియందుఁ గొంత నమ్మకము గలదు. నాదసింగును నాజగజంగును సహజసద్గుణసంపన్నులు గనుక నాగ్రానగరమునందు నున్నప్పు డిరువురకు స్నేహమయ్యెను. అట్లిద్దఱును బయలుదేరి పాలిగ్రామమునకు వచ్చుచుండఁగా మార్గమధ్యమున బందిపోటుదొంగలసంఘ మొకటి వారిపైఁబడ శౌర్యరాశియగు నాదసింగు జగజంగుసహాయమున దొంగలనందఱఁ బాఱఁగొలి యందనేకులవధించెను. స్వభావసిద్ధముగ నతఁడు మోటుచౌరవయుఁ దెగువయుఁగల శరీరలక్ష్యములేనిసాహసుఁ డగుటచే సంపూర్ణజయము నొందినను మెడమీఁదఁ గొటికెనవేటులు పాటుగుగా గాయమునొందవలసివచ్చెను. ఎండవేఁడిమిచేతను, గాయపుమంట

చేతను తాళఁజాలక రెండుమూఁడు పర్యాయము లతఁడు మూర్ఛిల్ల సిద్ధముగ నుండె నంటచే తెలుపఁదగ్గుకొని కష్టముమీఁదఁ బ్రయాణ మొనర్చుచుండెను. ఏకధారగ స్రవించుచుఁ జూపఱకుఁగనులు మిఱుమిట్లుగొలుపు రక్తముచే నతనియంగరకాల్లన్నియుఁదడిసి శరీరమున కంటుకొనిపోయి మిగుల బాధకరముగనుండెను. మదనసింగుతోఁ జిత్తూరునుండి వచ్చిన సేవకు లేవురును భయకంపితులై నోటమాట లేక హృదయస్థితవిచారమును నేత్రబాష్పములవలనఁ దెలియఁజేయుచుండిరి. స్వల్పకాలపరిచయుఁడైనను నాజరుజంగు తన మిత్రుని యవస్థకు మిగులఁ గుందుచు నతనికి ధైర్యముఁ గలిగించుటకు బహువిధప్రయత్నంబులు సలిపెఁగాని యవియెల్ల వ్యర్థములయ్యెను. కొంతసేపు నిశ్శబ్దముగ నయ్యాశ్వికులు నడచిరి కాని తుదకు నాజరుజంగు రసపుత్రకుమారుఁ బలుకరించి "నాలుగుగడియలు లోపలఁ గలిగి యుండుము గ్రామసమీపమునకు వచ్చినారము. ఆ చెట్లచాటునున్నదే పాలిగ్రామము" అని హెచ్చరించి కొంచెము మంచితీర్థ మతనికిఁ ద్రావఁజేయించె. నీరుత్రాగి సేదదేఱి రసపుత్రుఁడు ధైర్యమును బూని గుఱ్ఱముపైఁ గూర్చుండఁగా మరల నాజరుజం గిట్లనియె. "ఈ గ్రామమున మాబంధువుఁడును జకీరువృత్తికిఁ బరమాప్తుఁడునైన రహిమానఖానుండువాఁడు. మనకు సమస్తోపచారములు నతఁడు చేయును" ఈమాటలతరువాత నిశ్శబ్దముగా వారందఱును నరుగుచున్నంతకు గ్రామము వారియెదుట ననతిదూరమునఁ గనఁబడెను. ఈ యాశ్వికులు గ్రామసమీపమున కరుగుట, ఖానుయొక్క సేవకులు కోటబురుజుమీఁద నుండి దూరముననే చూచి రహిమానుఖానున కెఱిఁగింప నతఁడును సముచితవస్త్రములు ధరించి వారినెదుర్కొని సగౌరవముగ నాదరించి మదనసింగుయొక్క దురవస్థఁ జూచి గాయములమాన్ప మంగలివానికై వర్తమానమంపెనుగా యతఁ డూఁగలేనందునఁ గొం

చెము విచారించి ఖాను నాజరుజంగుతో నిట్లనియె. 'తమ్ముఁడా! మంగలి వాఁడు లేఁడని మనము విచారింపనక్కఱలేదు. ఆవల మఠమున నొకవృద్ధుండగు బాబాజీ కలఁడు. అతఁ డంధుఁడైనను గాయములను గడుసొగసుగ బాగుచేయును. ఈతనికటకుఁ దీసికొనిపొండు' అని చెప్పి తనసేవకులలో నొకనిని మఠమును జూపుమని పంపెను. మదనసింగును మెల్లమెల్లగా మఠమునకుఁ దీసికొనిపోవుచుండగ రాత్రి నాలుగు గడియల కాలమైనది. బాబాజీయును సాయంకాలానుష్ఠానములను దీర్చుకొని భోజనముచేసి పండుకొనుటకు సిద్ధముగ నుండెను. ఖానుచే నంపఁబడిన పరివారము ద్వారమునను౦డ ఖానుయొక్క సేవకుఁడు 'బాబాజీ మహారాజ్' అని కేకలువేసి తలుపుదట్టెను. బాబాజీ యారాత్రిని కంఠధ్వని నానవాలుపట్టి తనకడ కతఁడెవనినో గాయపడినవారిని దోడుకొనివచ్చెనని యెఱిగి తన ప్రక్కకు బవళించిన మనుమరాలిని మెల్లగఁ జేతఁదట్టి 'హేమలతా! హేమలత! తలుపుఁదీయుమమ్మ' యని పిలిచెను. సాధుశీలయు నవనీతహృదయయు నగు హేమలత తనపితామహుఁడు పిలిచినంతటనే లేచి తన్నతఁడు పిలిచిన కారణ మరసి నిద్రాభారముచేఁ గనులు నులిమికొనుచు నతిదీర్ఘమగు వేణీభరము ప్రక్కలఁ బైఁబడ మెల్లమెల్లఁ దలుపుఁదీసెను. అపుడు రాజసేవకుల వలన వేయఁబడిన కాగడాల వెలుతురున హేమలత ముఖము సంపూర్ణశరత్కాలచంద్రమండలమువలె ముద్దులమూటఁగట్టుచుండుటచే నొకనిమిషమువఱకును వారందఱు నిశ్చేష్టులై మదనసింగుయొక్క యవస్థను మఱచి యనిమిషత్వమునొంది యామెనుజూచుచుండిరి. వారియాశ్చర్య మొకకొంత తగ్గువఱ కామె తాత దగ్గఱకుఁబోయెను. అంతట సేవకులు వృద్ధునితోఁ దమరాకకుఁ గారణ మెఱిఁగించి స్మృతిమెఱుంగకయున్న రాజపుత్రుని జూపిరి. వృద్ధుఁడును వానికిఁ బ్రక్కగదిలో నొకమంచము వేయించి పూర్ణాంధుఁడు

గనుక గాయమును దనహస్తముతోఁ దడవి "యిది దిట్టమైనగాయమే. అయినను రామదేవుని దయచే నాకిది సాధ్యమగునని తోఁచుచున్నది. మీరందఱు నావలెఁ జూడుఁడు. ఒకరుమాత్రమే మిచటనుండుఁడని చెప్పి వారినందఱ నవలకంపకముందే యంధుఁడయ్యు నేత్రము లున్నవారికంటె నేర్పుగ గాయమునుగట్టి దానిపై నొకపట్టికవైచెను. అంతవార్ధకమున నతనికిఁ గల యోపికకును నపారప్రజ్ఞకును నందఱు నాశ్చర్యపడి కన్నులున్నపు డెంతనేర్పరియైయుండునో" యని యోజింప నారంభించిరి. తరువాత వారిపరివారము నొక్కొక్కఁడొక్కఁడ వారలనందఱ నవలకంపి వృద్ధుఁడు మనుమరాలింజూచి "అమ్మాయి ప్రొద్దుపోయినది పండుకొనుమ" చెప్పుగాని యెందుచేతనో హేమలతకు నిద్రరాకుండుటచేఁ "దాదా! ఈయువకుని నేను గొంతవఱకుఁ గనిపెట్టియుండెదను. పెద్దవాఁడవు నీవు నిద్రపొమ్ము నే దివఱకు నిద్రపోయినాను" నని ప్రత్యుత్తరమిచ్చి తానామంచమువద్దఁ గూర్చుండిమదనసింగు లక్షణములఁ జూచుచుండెను. యోగియు మదనసింగుయొక్క యనుచరులవలన నతఁ డుత్తమరసపుత్రవంశస్థుఁడని యెఱిఁగి గాయముతగిలిన కారణ మడిగి తెలిసికొని పిమ్మట నిద్రపోయెను. రసపుత్రుఁడును సుఖముగఁ గొంతవఱకు నిద్రించెను. హేమలత యతనిమంచమువద్దగ్గఱఁ గూర్చుండి ఱెప్పవాల్చక చూచుచుండెను. హేమలత యసమానరూపలావణ్యములయందా కాలపుస్త్రీలలో నెల్ల శిరోరత్నమై యుండెనని చెప్పుటకు సందియములేదు. నిరంతరము నామెను బాయకుండు సద్గుణములుతక్క తదితరభూషణము లామెకడలేవు. ఆకర్ణాంతవిశాలనేత్రములును, దొండపండువలె సహజారుణ్యముగల మోవియు వంకరతిరిగి విండ్లవలెనున్న కనుబొమలును, నిరంతర మందహాసమును, నామె ముఖారవిందలావణ్యమునకు బరిపూర్ణత నొదవించెను.

ఆమెపితామహుండాగ్రామము వచ్చినప్పుడు బాలికగ నుండుటచే శుక్లపక్షచంద్రమండలమువలె దినదినప్రవర్ధమానమగు, నామెరూపమును జూచి తత్పురవాసు లామెయెడ ననురాగసమేతులయిరి. ఆమె రాజవీథిని బోవునెడ తేఱిపాఱి యామెను గన్గొనని బాటసారులును దత్కాంతిగాంచఁ బుష్పహారములు వేయని పూలవర్తకులును, నామెకోరికఁ జక్కెర పెట్టని కోమటులును లేరు. కాని యారాజకన్యామనోహరాకారము ప్రజల కనేకులకు విచారకారణమయి యుండెను. ఇంతసౌందర్యవిలాసవతియగు కన్య యేమహారాజు గర్భమునన్నైన నుదయింపక నిరుపేదయగును జాత్యంధుని మనుమరాలయి పుట్టి సామాన్యస్త్రీవలె పాటుపడవలసివచ్చెను గదా యని జనులందఱు విచారమొందుచుందురు. కెంజిగురాకులకు వన్నె దెచ్చు నామె ప్రశస్తహస్తములతో బావినీరు తోడునపు డామె వేళ్ళు కందినొప్పులెత్తుటజూచి స్త్రీలందఱు నొకమారు కంటఁ దడిపెట్టుకొని యామె నేపనిని జేయనీయక తామె యామెకయి సకలకార్యములఁ జేయుచుందురు. ఈమె సంప్రాప్తయౌవనయైనది మొదలామె తాత యామెను వీథిలోని కరుగవల దనియు, దురాత్ముల దృష్టిఁ బడవలదనియుఁ బలుమాఱులు చెప్పుచుండుటంబట్టి మునుపటివలె నిలువెడలక గృహముననే యుండుట కారంభించెను. అంధుఁడయిన పితామహుని పరిచర్యయందు శ్రద్ధ గలిగి యతని కామె సపర్యోపచారములు విసుగక చేయుచుండును. అందుచేతనే నిద్రాభంగ మగునేని తాతకనారోగ్యమగునని యతని నిద్రపుచ్చి యామె రోగిమంచమువద్దఁ గూర్చుండెను. అప్పుడు రెండు జాములరాత్రియైనది. మదనసింగును గాఢనిద్రాసక్తుఁడై నడుమ "ఓరి, దురాత్ములార! రండిరండి మీప్రాణము లపహరింపక మాననుసుండీ" యని రెండుసారులు పలవరించెను. ఒకపర్యాయము లేచి దాహముఁ ద్రాగి యొత్తిగిలి పండుకొన్నప్పుడు మనుష్యాకారము

ధరించిన సౌందర్యదేవతవలె కట్టెదుట నిలిచి తనకు దాహ మొసంగిన కాంతారత్నమును గన్నెత్తిచూచి మరల నిద్రపోయెను. హేమలత యాతని ముఖావలోకనము జేయుచు సుందరమందహాస మతనిముఖారవిందమున నంకురించునపుడు తాను చిఱునవ్వు నవ్వుచు, వానిశరీరమునం జెమ్మటపట్టునెడం దనశరీరమునం జెమట పట్టువఱకును విసనకఱ్ఱతో విసరుచు గాయమువలన రాచకొమరుఁడు బాధపడునెడ దానెంతయు విచారపడుచు నతఁడు జ్వరపీడితుఁడగువేళ, తాతనులేపి యౌషధ మొసఁగుచు నతనితో సమస్తబాధలం దాను బడుచు సకలోపచారములం జేయుచుండెను. మదనసింగుయొక్క మనోహరాకారమును జూచుటాదిగ హేమలత కదివఱకెన్నఁడును జనింపనిదియు నిట్టిదని రూపింపరానిదియు నగు నొకానొకమనోవికార ముదయించెను. దానితో బాలికకు రాచకొమరునియందు ననురాగముపుట్టెను. హృదయము గాఢముగ ఘటిల్లి యుత్పత్తియుండుఁ దప్పలోకని మరల్పఁదగని యయ్యబల ప్రయత్నించిన మానకయుండెను. అందుచే రాచకొమరుఁ డపరిచయుఁడయినను "గుణసముద్రుఁడై కడు సుందరుఁడగు నీతని కింతబాల్యమున నిందుకష్టము సంప్రాప్తముఁజేసితివి దైవమా! యీతఁడు నిరపాయుండై బ్రదికి యెన్నఁడేయిన బట్టఁగట్టునా" యని దైవము ననేకవిధంబుల వేడుకొనుచు నిష్టదేవతాప్రార్థన మొనర్చుచు నామె స్తుతించుచుండెను. అపుడు రమారమి యొకజాము ప్రొద్దుండుటచే కోడికూఁతవలన నతఁడు మేలుకొని యనుమరాలిని బిలిచి "అమ్మా! నీవు రాత్రి యంతయు మేలుకొన్నావు. ఇఁక నేను గనిపెట్టుకొనియుండెద. నీవు నిద్రపొమ్ము" అని చెప్పి రోగిమంచము దగ్గఱకుఁ బోయి యాతనినాడిఁ జూచి జ్వర మతి తీవ్రముగానుండుటచే మఱియొక క్రొత్తమందు వేసి మనుమరాలిని నిద్రపుచ్చి తానొంటరిగఁ గూర్చుండెను.

అపుడు తనకు జరిగిన మహోపకారము జ్ఞప్తికిరా "అహాహా! ఆలాయుద్దీనుచక్రవర్తియొక్క క్రౌర్యము నన్నింతవఱకుఁ దెల్పినది భగవంతుఁడు దుర్మార్గులకుఁ దోడ్పడుట కలియుగధర్మము కదా! హా జలాలుద్దీనుచక్రవర్తీ! ఎందున్నావు. అట్టి ధర్మశీలుఁడగు పినతండ్రిని జంపి సింహాసనమెక్కిన యలాయుద్దీనునకు నామీఁద దయ యెట్లుండును. ఇంతకు దైవానుగ్రహ మేమో" యని యాత్మవిచారమొందు నప్పటికి రోగి దాహ మడుగుటవలన యోగిని తలంపుమాని దాహ మిచ్చి శరీరముపైఁ జేయి వైచి జ్వరము తగ్గినదని యెఱిఁగి సంతోషించి రాచకుమారుఁడు జీవించు నని నిశ్చయించుకొనెను. తరువాతఁ గొంతసేపటికి కాకులు కూయ నుదయపర్వతశిఖర మలంకరించుచు సకలజనమిత్రుండగు సూర్యుఁడుదయించి తన యరుణకాంతి దిగంతములయందుఁ బర్వ బంగరుపూఁతవలె నీరు లేఁతనీరెండ సమస్త పదార్థములపై వ్యాపింపఁజేసి నానికపూర్వాలంకార మొసఁగెను. తన యాప్తమిత్రుని యవస్థ యెట్లున్నదో యెఱుఁగఁగోరి సూర్యోదయపూర్వమునందే లేచి రహిమానుఖానుప్రముఖులను లేపి తనవెంటఁ బెట్టుకొని వచ్చిన నాజరుజంగు తనమిత్రుఁ డసిత యపాయమును దాఁటి నదని సంతోషించెను. కాని రహిమానుఖానును రోగి యోగక్షేమము లరయక యవల పక్కగదిలోని వలువుచాటున నిలువఁబడి యున్న హేమలతయొక్క యరుణపల్లవములఁ జూచి యాశ్చర్యపడి యా పక్కకే తనచిత్తమును నిలిపి నాజరుజంగు మదనసింగులు తనతోఁ జెప్పుచున్నమాటల కసంబద్ధప్రత్యుత్తరంబుల నిచ్చుచు "నేను విన్న దానికిని నేఁడు చూచినదానికిని సరిపోయినది. నందుఁడు సమయము నకు లేకపోయెనుగద. అయిననేమి?" యని మనశ్శాంతి కలుగని వారితో "నాకీదినమునందు దిమ్ముగానున్నది. మీరనుకొనుమాటలు నాకు వినఁబడుచుండుటలేదు." అని చెప్పెను. మదనసింగును

నాజరుజంగును ఖానుసాహేబుయొక్క సుఖలక్షణములు మాటుట యు నతం డసంబద్ధసంభాషణము డగుటయు గ్రహించి కారణ మూహింపజాలక యూరకుండిరి. తరువాత నందఱును గోటకుఁ జనిరి.

మూఁడవ ప్రకరణము.

మదనసింగునకు గాయము తగిలిన మఱునాఁడు రహిమానుఖానుత యంతఃపురమున నొకగదిలో దీర్ఘవిచారమున బాధపడుచుఁ గూర్చుండెను. అపుడు నాఁటియుదయమున కిర్వురు సేవకులువచ్చి భయవినయములతో వంగివంగి సలాములుచేసి కట్టెదుట నిలువంబడిరి. ఆదినసంధ్యాసమయమునకు కార్యాంతర మాలోచించుచున్నఖాను వారిని గుర్తింపక 'ఎవరువారు?' అని గద్దించి నవ్వి చూచి 'ఓహో! నాకుఁడా! కొండవాఁడెవఁడు? ఓరి గులాములు! మీరు సుఖముగా వచ్చినారా?' యని పలుకరించెను. అంతట నా సేవకద్వయము 'ఏలినవారి కటాక్షమువలన మేమీ గడియవఱకు సుఖముగా నున్నాము స్వామీ,' యని కంటఁ దీరువెట్టుకొనఁ జొచ్చిరి. ఖానుసాహేబు బెదరిపడి జరిగిన యావద్వృత్తాంత మెఱిఁగింపుమన వారిలో నొకఁ డిట్లు చెప్పసాగెను. 'మహాప్రభూ! ముందుగ నప్పటివృత్తాంత మెఱిఁగించెదను. నిన్న నగయ మెవరో పదుగురుమనుష్యు లారాత్రి నగరమునుండి యెటకో పోవుట మాకగపడిరి. భాగ్యవంతులగు సాహుకారుల విడువవలదని నేలినవారిచ్చిన హుకుముప్రకారము మేము ద్రవ్యవంతులవలె నంటచే మే మిరువది యైదుగురము వారిపైఁ బడితిమి. తరువాత నేమి మనవిచేయుదును మహాప్రభూ! అం దొకసుందరుఁ డగురాజపుత్రుఁడు మాపైఁ బడి మాలోఁ దక్షణమే పండ్రెండుగురను స్వర్గమున

కంపెను. మిగిలిన వారొక్కర్వరు గాయములం జెంది మరణమునకు సిద్ధముగ నున్నారు. కాని యీరాజపుత్రునకు గాయము దిట్టముగఁ దగిలినది స్వామీ" యని చెప్పి కన్నీరు కాల్వలుగట్ట నేడ్చుచు గద్గదస్వరముతో 'మన బాలాజీకూడ మృతినొందెను మహాప్రభూ!' యని రోదన మారంభించెను. ఈవృత్తాంతము సవిస్తరముగ నాలకించిన తోడనే సాహిబునకు మహాకోపమును భయమును నాశ్చర్యమును నేకకాలమున జనియింప నడియఁదాఁక మాటాడలేక కొయ్యవలెనుండెను. తుదకు ధైర్యముఁ దెచ్చుకొని «హా! రామా యెంతపని చేసితిని. కొంప మునిఁగినది. పాపపు ముండకొడుకులు మీ కొక కార్యము చక్కఁ జేయఁగలరా? అయ్యయ్యో! వారు చంపిన దిక్కడఁ రాయబారము దెచ్చిన రాజపుత్రకుమారుఁడు మొదలుగునవి. ఈ గ్రామమున వారిప్పు డున్నారు. నాకిలో మును నాజరుజంగుకూడ నున్నవాఁడు. నావిషయమై యాతఁ డేమనుకొనును. నక్రివర్తి సంభాషింపక మానఁడు. హా! షాలాఅల్లీ! హా! మహమ్మద్! ఈ సంకటము తెచ్చిన యెడల నీవాఁబుగుఱు ఫకీరులకు నన్నముఁ బెట్టి చెదను" అని ధైర్యము వదలి పిరికిస్వభావముగలవాఁ డగుటచే సేవకుల ననింపఁ దొడఁగెను. అప్పుడు గులామల్లి గడగడవడఁకుచుఁ దన నేలిక పాదములపైఁబడి మేము నొంటిగక కోపములోఁ బడిన మా మహాప్రభూ! మీ గులాము వాండ్రను రక్షింపవలయు నని స్వామిని బ్రార్థించెను. తరువాత ధైర్యముఁ దెచ్చుకొని ఖాను సింగునితరవృత్తాంతము నెఱిఁగింపుఁడని వారల నడుగ నందుఁ జెనోరు మాటాడక నొకసంచిని దెచ్చి యందు నీ రెంటిక కాగితములకట్టను బైటకుఁ దీసి «మహాప్రభూ! ఇది యమునాతీరమున దేవాలయమువద్ద మాకొక యోగిదగ్గఱ లభించినది. వానిని గడతేర్చి యందు తెచ్చినాము. పలినవారు దత్తగింపవలెను" అని చేతి కందిచ్చెను. అతఁ డాకాగితములఁ జదువఁ దీర్ఘ

ముందెప్పించి వానిని చక్కఁగఁ జదివి పరిశీలించినప్పు డందు మిగుల రహస్యముగు కాగిత మొకటి కనఁబడుటచే విచారసమేత ముగు ఖాకమొగము మందహాసముతో వికసించెను. నూతనముగ సంధించిన యీకాగితములయందు దాను చక్రవర్తిదయ సంపాదించుకొనుట కాధారములు కలిగినవి. అందుచే నానందపరవశ్యమున వెనుక ఁటుంతె మఱచి గులాముని భోజనమునకుఁ బొమ్మని పంపి, నందుని దూరముగఁ దీసికొనిపోయి యిట్లు చెప్పఁదొడఁగెను. నందా! నీవు మిగుల విశ్వాసము గలవాఁడవు నీతో నాకు రహస్యకార్య మొకటి కలదు. ఆకార్యముఁ జేసినయెడల నీచేయిసిండ వరహాలు పోసెదను. ఈగ్రామమున నందుఁ డను మాగవద్దనున్న యానందరాఁగిని నాకు నీవు మాయోపాయముననో సమ్మతినో తీసికొని రావలయును. దాని వివాహమాడనిచో నేను జీవింపఁజాలను. నీకుత్తమయి నే నెదురు చూచుచుంటిని. అని చెప్పినతోడనే నందుఁ డులికిపడి శరీరము జల్లుమన స్వామీ! ఆమె సద్గుణవంతురాలు. ముసలివాఁడును మిగుల మంచివాఁడు. జనులకెల్లను సతి యందు భక్తి గలదు. అది నాకు సాధ్యమగునా? యని నందుఁడు తన యసమర్థత నెఱిఁగింపఁ గోపోద్దీప్తుఁడై పక్కనున్న ఖడ్గమును జేఁబూని విశ్వాసఘాతుకుఁడా! నాసొమ్ముదిని నాకార్యమును జేయలేవా? ఇదిచేయవేని నీప్రాణములు దక్కవుసుమీ యని బెదరింప నందుఁడగు నందుఁడు స్వేచ్ఛనివిడి మూలపైఁబడి, దేవా! ఆగ్రహింపకుఁడు. నాప్రాణములనైన ధారవోసి యీకార్యము సాధించెదను. గోవిందశాస్త్రియింట దాసియగు రాధవలన నీకార్య మగును. నేనలలోపున సమకూర్తును.' అని వాగ్దానము చేసినతరువాతఁ దురుష్కుఁడు నందుని పిలుచి నతఁడు మృత్యుని ముఖమునుండి వెడలి, యట్లు సంతోషించుచు స్వామికార్యసాధనమం దుపాయములఁ బన్నఁదొడఁగెను.

ఇదియట్లుండ మదనసింగునకు గాయము నెమ్మదిగానున్నదని హేమలత యిష్టదేవతల కెల్ల ముడుపులు గట్టుచు సంతోషించుచుండ నాజరుజంగు నమితానందభరితుండయి భగవంతునకు నమస్కరించెను. మదనసింగునకు నానాంటి కారోగ్యము గలుగ నారంభించెను. రక్తక్షయమయినది గనుక నతనికి నీరసము దక్క తక్కిన రోగమేదియుం గానరాదయ్యెను. మసలివాని నేర్పుచే నరములకు బలము కలుగుచుండెను. తన ప్రియమిత్రుండారోగ్యస్నాన మొనర్చువఱకు నాజరుజంగా గ్రామముం బాసి పోవదలంచుకొనందున దానచట నుండు నంతకాలమును భానుగారియింట బసచేసి ప్రతిదినమును భానుయొక్క దుర్గుణములను, మర్కటచేష్టలను స్వానుభవమువలన గ్రహించుచుండెను. అందుచే సద్గుణసంపన్నుండైనందున, నన్యాసుత్తస్థుండయి నను సింగునందనురాగంబును స్వమతస్థుండు నాప్తబంధుండునైనను దుర్గుణుండయిన భానునెడ నసూయయు నాజరుజంగునకుం గలుగ నారంభించెను. హేమలతచేయు వివిధోపచారములును నామె సూహాతిశయమును సుగుణవైభవమును మదనసింగు హృదయమున నామెయెడ గాఢానురాగమును గల్గించెను. మధ్యాహ్నకాలమున సింగునకు నిద్రరాకుండునపుడు చిన్ననాంట తాతదగ్గఱ నేర్చుకొనిన హిందీభాషలోని భక్తిసప్రధానములగు నీతికీర్తనల హేమలత శ్రావ్యతర కంఠముతో నప్పుడప్పుడు పాడుచుండును. ఒకప్పుడు తాం బెంచుచున్న చిలుకకు 'రామరామ' యని మాటలు నేర్పును వినువారి చెవులకు విందు సేయుచుండును. ఈకన్య తన యీండునకును స్థితికిందగిన విద్యలను దనపితామహునిదగ్గఱ నేర్చియుండుటచే నన్యులెవరులేని సమయములయందుం దాతకు వినుపించువంకట్టి తేనెతేటలొలుకు మాటలతోం బుస్తకము జదివి సింగునకు హృదయానందమును గలిగించును. అదిగాక ప్రొద్దుపోకపుడు వృద్ధుండును, వినోదకరము

లగు కథలను మ్లేచ్ఛరాజవృత్తాంతములను దనచిన్ననాఁటియుద్ధముల ను గడుఁజమత్కారముతో వర్ణించి చెప్పుచుండును. ఆగ్రామవాసులందఱును రహిమానుఖాను చేష్టలను హాస్యరసప్రసంగములుగ మార్చి వానికిఁ జెప్పి నవ్వించుచుందురు. అందుచే నతఁడానందమగ్నుఁడై సింగు త్వరలో నారోగ్యస్నానముఁ జేసెను. సింగు సద్గుణవంతుఁడగుటయు సద్వంశసంభూతుఁడగుటయు నెఱిఁగి వృద్ధయోగి తన దీనచరిత్రమును రాచకొమరునకుఁ దెలియపఱుపఁగోరి యాతనితోఁ గూడ నొకటిరెండుసారులు తనయిచ్ఛఁ దెలిపెను. అతఁడును విన నుత్సహించెనుగాని యోగి యేకారణముననో చెప్పలేదు. చిత్తూరు నుండి బయలుదేరి చిరకాలమగుటచే భీమసింగుమహారాజు తనకయి యెదురు చూచుచుండునని ప్రయాణమై పోవుటకు సిద్ధముగనుండియు యోగి బలవంతపెట్టుటచే మఱియొకవారము మట నుండ సమ్మతించి యొకనాఁడు రహిమానుఖానుగారి దర్శనముఁ జేసి యాకచ్చేరియుఁ గోటయుఁ జూడవలెనని పోయి యనేక రాజకార్యముల ముచ్చటించుచుఁ బ్రసంగవశమున మదనసింగు ఖానుతో నిట్లనియె—

మద—మిత్రుఁడా! నీవు కోపగింపకుందువేని నీకొక సలహా చెప్పెదను.

రహి—వంటిసంగతికిఁ గోపమెందుకు! అవశ్యముగాఁ జెప్పవలసినదే.

మద—ఈగ్రామమున మీకీర్తి చక్కఁగా లేదు. మీరు ప్రజల నవమానము చేయుదురనియు బాధించుచుందురనియు నందఱుఁ జెప్పుకొనుచుండ వినుటకు నాకుఁ గష్టముగనున్నది. అదిగాక దొంగతనము మొదలగునవి మీవలన జరుగుచుండునని జనులు దురభిప్రాయముఁ బడియున్నారు. అట్టి దురభిప్రాయమును మీ సత్ప్రవర్తన

మువలన మీరు పోఁగొట్టవలెను. మీదగ్గఱనున్న తుచ్ఛసేవకులను దూరముగఁ బంపివేయుట మంచిది.

అని యివ్విధమున హితోపదేశమును చేయుచున్న రాజకుమారుని పయి మహామంత్రియుండు తాఁకినపామువలె లేచి తనచేతి నున్న ఖడ్గముతో నాతని నొకదెబ్బ వేయఁజూచెను గాని నాజరుజంగాతనిఁ బట్టుకొని యాదౌర్జన్యము నివారించెను. వెంటనే సింగమువలె సింగును లేచి యాయుధపాణియై కలువఖాను వెనుకవేసెను. అనంతరమా మందిరము విడచి మదనసింగు నాజరుజంగుతోఁ గలిసి మరల నగరుదెంచెను. తన దురాచారమును జక్రవర్తికి నివేదించి తన కృపాయమును గలుగఁజేయుదురని నాజరుజంగు మదనసింగులపయి, ఖానుసాహేబున, కివఱకే యాగ్రహమును ననుమానమును నుదయించినవి. గోరుచుట్టుపై రోకలిపోటునున్నట్లు నేఁటికథ దాని నత్యున్నతస్థితికిఁ దెచ్చినది. రాజనందనుని సంబంధమున సజాతియుండైన నాజరుజంగుపై నతనికి మహాగ్రహము గలుగ, నేయుపాయములను నెన్నియైనను నే నేరములను జక్రవర్తితోఁ జెప్పియైనను దాను నిర్దోషియనిపించుకొని నారపరాధులను దండింపఁజేయవలెనని మహామంత్రియుండు యోచింపుచుండెను. శత్రురాజ్యమున నుండుట ప్రాణాపాయకారణమని మదనసింగు ప్రయాణమగునుండెనుగాని యతని ప్రయాణము హేమలతకు దుఃఖకారణమగ నుండెను. వివాదము సమస్తమయిన మఱునాఁడు తెల్లవాఱునప్పుడు ప్రయాణము నిశ్చయింపఁబడెను. ఆరాత్రి హేమలత యన్నము ముట్టుకొనలేదు. ఎట్లయినను రాజకుమారుఁడు పోకతీరదని తలంచి వృద్ధయోగి రహస్యముగ నొకగదిలోని కాతనిం దీసికొనిపోయి రహస్యమును బయలుపఱుపకుండ ననేక ప్రమాణములఁ జేయించి యొట్టు పెట్టించి తన పూర్వాశ్రమవిచిత్రవృత్తాంతము నీతెఱంగునఁ జెప్ప నారంభించెను. "నాయనా! నీవు నాకుమారుని వంటివాఁడవు. నిన్ను జూడ నాబంధువు లందఱు వచ్చినట్లున్నది. నాదీనమైన చరిత్ర నీకుఁ

దెలియఁ జేయుమనియు నీవలన నాకుపకారము కలుగుననియు నాయం తరాత్మ నన్నుఁ బ్రేరేపించుచున్నది. అది యెట్లనఁగాను నేను బావా జీని గాను. నేనుత్తమరాజపుత్రవంశస్థుఁడను. మాకాపురము జయ పురము. కాలవశమునఁ నేను స్వదేశమును బాసి ఢిల్లీచక్రవర్తియొద్ద పౌజుదారుగ నుంటిని. నేనును నాకు మామఁడగు జనార్దనసింగును కిల్జీ వంశస్థాపకుఁడగు జలాలుద్దీనువద్ద సేనానాయకులుగా నుండి యతని యన్నకుమారుఁడును ప్రస్తుతచక్రవర్తియు నగు నల్లాయుద్దీనుతోఁగూ డి దక్షిణహిందూస్థానముపై దండెత్తినారము. అచట మహారాష్ట్ర రాజ్యమును జయించినపుడు నేను జాల సహాయమును జేసినాఁడను. జలాలుద్దీనునకు నాయందు పుత్రవాత్సల్యము గలిగెను. దక్షిణహిందూ దేశమునుండి వచ్చినతరువాత నల్లాయుద్దీనునకుఁ బినతండ్రిని కపట ముగ వధించి రాజ్యప్రాప్తియగుటకు దురుద్దేశము కలిగెను. ఆకాల మున నే నాతని కాంతరంగికుఁడ నగుట వలన నాతో నాతఁడాలో చించఁగాఁ గానట్టి దుష్కార్యమున కేను సమ్మతింపక నిరుత్సాహము గలి గించి రాజభక్తివలన యువరాజును గొంచెము నిందించినాఁడను. అల్లాయుద్దీను మహాగ్రహముతో మరలిపోయి యారాత్రి—హా ఏమి చెప్పుదును—నా కంటికన్నులను దనఖడ్గముతోఁ బొడిచివైచి నాకు శాశ్వతమయిన యంధత్వమును దెచ్చిపెట్టెను. తరువాత నన్నుఁజం పుమని సుబేదారులలో నొకని కతఁ డుత్తరువిచ్చి నాప్రియపుత్రకు నారాత్రి జంపించెను. నాపూర్వస్నేహితులందఱు నన్నుఁజంపకుండ మాయోపాయములచే రక్షించి సన్నిగ్రామమునకుఁ బల్లకిలోఁబంపి రి. ఈపిల్ల యప్పటికి కేడుసంవత్సరముల పసికూన. నిష్ప్రయోజన మైన యీజీవనముకంటె మరణమే యుత్తమమని తలంచియు నీపసి కూన నిరాధారయై యుండునని జెట్టాతోడకును జంపుకొనియు మొండి నై యిట్లు జీవించినాఁడను. ఆమఱునాఁ డల్లాయుద్దీను తనపినతండ్రిని జంపించి మఱికొన్నిదినములకు మహావైభవముతోఁ దాను చక్రవర్తి

యయ్యెను. ఈతఁడు నీతియుఁ బాపభీతియు లేనివాఁడు. ఒకటి తలఁచి యొకటి పలుకును. కుమారా! నాదశ యిట్లున్నది. డెబ్బది యేండ్ల వాఁడను. నాకు మరణము సమీపించుచున్నది. ఈబాల సంప్రాప్త యౌవన. నేను మృతిఁబొందిన పిదపనెవ్వరైన బలాత్కారముగ నను మానింతురు. నాకుఁ గలచింత యిదియే; నాకిపు డెట్టులయినఁ జిత్తూరునగరము రావలెనని యున్నది. భీమసింగుమహారాజుతో నాదీనదశఁ దెలిపి నాపయి ననుగ్రహము గలిగించిన నీకు మిగులపుణ్యముండును. నాపేరు నారాయణసింగు. ఆహాహా నారాయణసింగుదశ యెంతవఱకు వచ్చినది. ఇరుపార్శ్వముల నెచ్చట దిక్కులేక యనాథుడనై యున్నాను గదా నాయనా! అనుచు సహజధైర్యమును విడుచుచుఁ గొలఁకులనుండి వేఁడికన్నీరొలికి తన తెల్లగడ్డమును దడియనేడ్వసాగెను. నవనీతసమాన హృదయుఁడగు గరుణరసమున్నోయించు నారాయణసింగు దీనచరిత్రమును విని మదనసింగు క్షత్రియకారుణ్యమును విశదీ యొక్కనిముసము విచారించి యిట్లనియె "తాతా! నీవు విచారింపకుము. కష్టములు దైవికములు. మీవిషయమయి భీమసింగుమహారాజుతో నేను చక్కఁగాఁ జెప్పి మీపయి వారికనుగ్రహము గలుగునట్లు చేసెదను. మీకష్టములు గట్టెక్కునని నమ్ముఁడు, మీమనుమరాలికిఁ దగిన యుత్తమవంశజాతుని వెదకి పెండ్లిచేయించెదను. నామాట నమ్మియుండుఁడు. కొద్దిదినములలో మీకు నేను వర్తమానము పంపెదను. అప్పుడు మీరు రండు. రేపుదయమున నేను చిత్తూరునకుఁ బ్రయాణమై చిత్తూరుకు పోయెదను" అని చెప్పి యారాత్రి సుఖముగా నిద్రించెను. మఱునాఁడు రహీమానుఖానునొద్ద సెలవుఁదీసికొని నాజరుజంగును నాగ్రానగరమునకుఁ బ్రయాణమయ్యెను.

మఱునాఁడు వేకువజామున రాజపుత్రమహమ్మదీయు లొండొరులవలన సెలవుగైకొని పోవునపుడు మదనసింగు నాజర్జంగును రహస్యస్థలమునకుఁ గొనిపోయి గాఢాలింగన మొసఁగి "మిత్రుఁడా!

మన మిరువుర మన్నదమ్ములవలె నుంటిమి. హీన మన్యజాతులవార మైనను మనకు భేదములేదు. ఇంక ముందుండను. నాకిదివఱకుఁ జేసి నదిగాక యింకొక మహోపకారమును జేయవలయును. ఈవృద్ధుండు ను బాలికయు నిరాధారులై యున్నవారు. వీరికి రహిమానఖానువ లన భయము గలదు. ఆతనివలన నపాయము గలుగకుండ నీవు జా గ్రత్తపెట్టవలెను. ఈయూర నెవరికైనను వారి నప్పగింపుము" అన నాజరుజంగును నట్లేచేయుదు నని యాప్రాటకుఁ బ్రమాణము మానె ను. మదనసింగంతట నాజరునుజూచి "మనమింక మరల నెన్నఁడు కలియుదుమో? మామహారాజును మీచక్రవర్తియు సంధి చేసికొందు రేని మనము రాకపోకలు గలిగి మన స్నేహబీజమునకుఁ [illegible]లముల నందవచ్చును. కాదేని ప్రళయయుద్ధమున మనము కలిసికొందుము. సాఖ్యమయినపుడు నీక్షేమము నాకంపుచుందుము. నేఁబోయివచ్చె దను. సలాము" అని తనపరివారముతోడ బయలుదేఱి మాటి మాటికి హేమలతను దలఁచుకొని తిరిగిచూచి విచారించుచు వెడలి పోయెను. ఆనాఁటిమధ్యాహ్నము నాజరుజంగు తనతండ్రికిఁ జిరపరిచి యుండెడు సయ్యదఖాసిముమాలవి యనునాతనిం బిలిచి నారాయణసింగు నొప్పగించి వారికపాయము కలుగునపుడు సహాయ మొసఁగుమని చెప్పి వానిచే నట్లుసేయుటకు వాగ్దానముఁ గ్రహించి యారాత్రి బయలుదేఱి పెళ్ళెను. మాలవి యాగ్రామమునందు జనమిత్రుండును, భగవత్సే వాపరాయణుండు నయి యుండుటచేఁ బ్రజలకతనియం దతిగౌరవ ము కలదు. నారాయణసింగును వైద్యబలమున సకలజనోపకారి యగుటచేతఁ బ్రజలెల్ల నతని కాప్తు లయిరి. ఈపరిచయమువలన మాలవియు నారాయణసింగును మిత్రులై తమతమమతములఁ గూ

వాదములు సలుపుచు సుఖముగఁ గాలమును బుచ్చుచుండిరి.

నాల్గవప్రకరణము.

మదనసింగు పాలిగ్రామమును విడిచి పోయినతరువాత హేమలత కొన్నిదినములవఱకు మునుపటివలె నన్నపానాదులపై నిష్టము నిలుపక బెంగఁ గొని చిక్కియుండెను. కాని పాతబడినవెనుక యథాస్థితి కామె మరల వచ్చి సుఖముగా నుండినను రాజకుమారుని యందమును, మృదుమధురభాషణంబులును మఱవక నెల్లప్పుడు తలంచికొనుచు నుండెను. నారాయణసింగు, మదనసింగు తనమిత్త్ర మెన్నఁడు వర్తమానమంపునో యెన్నఁడు తాము తురుష్కరాజ్యసరిహద్దులఁ బాసి చిత్తూరురాజ్యమున సుఖముగ నుందుమో యని యెదురుచూచుచు నామార్గమునఁ బోవు బాటసారులనెల్లఁ బరీక్షించి యడుగుచు దినమొక యేఁడుగఁ గడపుచుండెను. హేమలతకిని, నారాయణసింగునకును స్నేహము నానాఁటికి నధికమైనందునఁ బ్రజలు వారిమైత్రికి మిగులనానందించుచుండిరి. నారాయణసింగునకును మనుమరాలికిని మహమూదుఖాను యొక్క దౌర్జన్యములం జూచినకొలఁది భయ మధిక మగుచుండెను. ఖానుసాహేబునకు హేమలతయం దనురాగము క్రమక్రమముగ నభివృద్ధినొందఁ రాజకన్య మ్లేచ్ఛనాయకునిహృదయము నందెల్లప్పుడు నుండసాగెను. బలాత్కారముగనామెను బట్టి తెప్పించి తనయంతఃపురమునఁ బంధించి సఫలమనోరథుఁ డగుట ఖానునకు సులభమే కాని యందున నేమికీడు మూడునో యనభీతియు వారికాపుఁ దైనమాలవికాగ్రహము వచ్చుననుభయమును వానిని బాధించుచుండెను. మాలవిసంపదలు లేక సామాన్యస్థితిలో నున్నను, వాని విద్యాసంపదను బట్టియు, సత్ప్రవర్తనమును బట్టియు, జనులకు తనయెడ భయగౌరవములు గలిగియుండినవి. ధనము స్వీకరింపక రోగులకుచితముగ నౌషధము లిచ్చుటంబట్టియు,

వయోవృద్ధుఁడగుటంబట్టియు నారాయణసింగునందు జనులకు మిగులగౌరవము గలదు. వానియపూర్వకీర్తిని సహింపనివారు ప్రబలకంటకులును విరోధులై యుందురు.

స్వామికార్యమునందపరిమితుఁడైన నందుఁడు శక్తివంచన లేక పాటుపడుచు నేవిధంబుననైన హేమలతను దనయజమానునకు సమకూర్చవలెనని సకలప్రయత్నములఁ జేయుచు ముందుగ రాధతో స్నేహము చేసెను. ఈరాధ కిపుడు రమారమి పదునాలు సంవత్సరములుండును. దానితల్లి భర్తను విసర్జించి లేచివచ్చి వ్యభిచారవృత్తివలన జీవించి రాధ కెనిమిదిసంవత్సరముల వయసున్నప్పుడు మృతినొందెను. అప్పటినుండియు రాధ బ్రాహ్మణులయిండ్లఁ బాచిపని జేసి బ్రదుకుచుండెను. అది యిప్పుడు గోవిందశాస్త్రి యనుబ్రాహ్మణునియింట నుండెను. ఆమెయుక్తవయస్కురాలైన పెనుక శాస్త్రి వివాహముచేయఁదలఁచెను గాని రాధ తనతల్లివృత్తియందే ప్రవేశింప నిచ్ఛగలదగుటచే శాస్త్రియుఁ దనయుద్యమమును మానుకొనెను. రాధ మిగులసౌందర్యము గలశూద్రాంగన యగుటచే స్వల్పకాలముననా గ్రామమున నున్నపడుచువాండ్రకందఱకుఁ బ్రాణమిత్త్రురాలై యఱచేతి నిమ్మపండువలె నుంటయె కాక యొకపర్యాయము ఖానుగారిహృదయమును గూడ నాకర్షించెను. ధనమును నధికారమును గలఖానుమైత్రి యామె కిష్టముకాని తనకన్నవస్త్రముల నిచ్చుచున్నహిందువులకాగ్రహము వచ్చునని యామె వెనుకదీయుచుండెను. నందుఁడు దాసీపుత్త్రుఁడు కనుక రాధతో సులభముగ స్నేహము జేసి తనస్వామి మనోరథమును దెలియపఱచి కార్యసాఫల్యముఁ జేయుమని ప్రార్థించెను. నందునిమాటఁ గీసి వైనలేక రాధ యందుకియ్యకొని బావాసిమతమున కనుదినమును బోయి హేమలతతో నేదోవంకఁ బెట్టి మాటలాడుచు నామె పరిచయమును సంపాదించెను. పరిచయమైనది మొదలు హేమలత

కామె పసిపాటలు చేయుచు వినోదకథలను జెప్పి యామెను నవ్విం చుచు నుండెనుగాని దన్నువహాపాన మొనర్చుట కిష్టములేక రాధతోఁ దిన్నగా మాన హేమలత మాటలాడ దయ్యెను. ఈప్రకారము మదనసింగు పాలిగ్రామమున నున్నకాలమున ననె రాధ రెండుసారులు హేమలతకొఱకు వచ్చి సింగును జూచి మోహించి యాతనితో మాట లాడఁ బ్రయత్నించిన దయ్యె నతఁడు ప్రత్యుత్తర మొసఁగకుండుటచే మరలవలసిన దయ్యెను. రాధకు మదనసింగునందుఁ గల మోహాతిశయింప దాసిగ నున్నతన యంతరమును రాజపుత్రుఁడగుటఁ దని యంతరమును నాలోచి పక యొల్లయిన నతనిఁ దనవలలో వైచికొనవలయు నని యామె యత్నించుచుండెను. హేమలతకు సింగునందనురాగము గల దని యెఱిఁగి యామెయం దసూయ మనస్సునని ల్పి హేమా ఖానునకి మెను సమకూర్చునెపమున దనకు సవతిగా నీమెయుండ దని నమ్మకమగునని సింగును దాను స్వాధీనపఱచుకొన వచ్చునని నిశ్చయించెను. అందుచే "చేకక్రియాద్వ్యర్థకరి" యని యామె ఖానున కుపకార మొనర్చుట్లును దనమనోరథము నీడేర్చుకొని నట్లును గూడ నగునని రాధ హేమలతమనస్సు విఱచుటకై ప్రయత్నించి యప్పుడప్పుడు ఖానుయొక్క గుణరూపముల నామెకడ వర్ణించుచుండె. ఒకనాఁడు ఖానుయొక్క రూపాతిశయమును రాధ వర్ణింపఁగా వినుచున్నపడఁక హేమలత భయమంద యాతనిప్రసంగమును దనవద్ద నెన్నఁడును జేవద్దని యామెను గానముగా నదలించెను. అప్పటినుండియు నీకుగాత్మ్రాలు ఖానుప్రసంగములను మానుకొని నంచునితో "నిఁక హేమలతపై ఖానున కాశ యుండఁ దగదు. ఆమె కీతనియం దిష్టములేదు. మదనసింగున కామె ప్రాణము లిచ్చు" నని చెప్పఁగా ఖానుకొం నందుఁ దావాగ్ని విస్మరించునప్పుడు వానికిఁ గలిగినదుఃఖము వర్ణింపనలవి కాదయ్యెనని యిట నేను వ్రాయనక్కఱ లేదు. కామాద్రేకమును విచారమును మల్లడిగొన మహాన్మ్రదీ

యుఁడు హేమలత నెట్లయిన జేకొని తీరవలయు నని కృతనిశ్చయుఁ డై నారాయణసింగునకును మాలవికిని మిత్రభేదము గల్పింపఁ బ్రయత్నించెను గాని యందుఁ గృతార్థుఁడు గానేరక పోయెను. అందుచేత నందుఁడును, ఖానును, యితరసేవకులును దగు నుపాయమును వెదకుచుండిరి.

ఇది యిట్లుండ ఖానునకు హేమలతయందు దృఢమోహము దగులుకొన్న దని జనులు చెప్పుకొనుటవలన కర్ణాకర్ణిని నారాయణసింగును మాలవియు, హేమలతయు విని యేసమయమున నెట్టి యపాయము మూడునో యని భయపడు చుండిరి. విదేశీయు లయిన వారిని రక్షించుట తనకువిధియని మాలవి వారి కపాయము రాకుండ నేమిచేయుదునా యని చింతింపు చుండెను. మదనసింగువద్దనుండి యిప్పటికి నాలుగుమాసములు గడచినను వర్తమాన మేదియు రానందున నతఁడు తమవిషయ మయి మఱచినాఁ డని వా రాలోచించి నిరాశ పడి గతి తోఁచక యుండిరి. తుదకు వారందఱు నాలోచించి వృద్ధుఁడును మనుమరాలును నర్బదకు నాలుగుక్రోసులదూరమున నున్నయలీఘురుపురమునకుఁ బోవలె నని నిశ్చయించిరి. అందుచే మాలవి వారిని బ్రయాణము చేసి యాయూరఁ దనకుఁ గల యిర్వురుముఖ్యమిత్రులకు నుత్తరములు వ్రాసి యిచ్చి సాధ్యమైనంతత్వరగఁ బ్రయాణమై పోవలసినదని చెప్పి వారితోఁ బోవుట కిర్వురుసేవకుల నేర్పఱచెను. ఆమధ్య హేమలతకు జ్వరము వచ్చుటచేఁ బ్రయాణ మాఁగిపోయెను. మాలవి నారాయణసింగుతో స్నేహముచేయుట తనకనిష్టముగ నున్నందున ఖాను వానితో స్నేహము చాలింపవలసిన దని యాయనకు వర్తమాన మంపెను. మాలవి దానిని లక్ష్యపెట్టనందునఁ గోప మతిశయింప వాని గర్వభంజన మొనర్చుటకుఁ గృతనిశ్చయుఁ డై సమయమున కెదురు చూచుచు సాహేబు దినములఁ గడపు చుండెను. ఈనడుమ హేమలత జ్వరమువలన ని

గుల బాధ నొందుచున్నందునను, నది యేయౌషధముచేతను లొంగ కున్నందునను వృద్ధుఁడు కొందఱియోచన మీఁద, నాగ్రామము నకు వచ్చియున్న గోసాయినిఁబిలిపించి యాతనితోఁ దనమనుమరా లివృత్తాంతముఁ జెప్పెను. గోసాయిని జూచి హేమలత నమస్కరిం చి యెదుట నిలువ నతఁ డామె నాశీర్వదించి యామె మొగమువంకఁ దేతిపాఱ జూచి మనలివానిశరీరము నామూలాగ్రముగఁ బరీక్షించి మిగుల నానందము నొంది తనయానందసూచకముగఁ గొన్ని మాట ల ననుటకు యత్నించియు, బలవంతముగఁ దనసంతోషము నాపికొ ని ‘ఆహా! మీ రిరువురును జీవించియున్నారా? ఎన్నదినములకు మీ రగపడినారు! భగవదనుగ్రహము మనపైఁ బూర్ణముగఁ గలదు’ అని తనలో ననుకొని హేమలతనాశ పరీక్షించి కొంచెము దృష్టిదోషము తగిలిన దని రక్షరేకు నొకదానిని నిచ్చి కంఠమునఁ గట్టుకొమ్మని చెప్పి, యామెచేయి ముద్దువెట్టికొని తరువాత వృద్ధునియొద్దకుఁ బో యి యనేకవ్యవహారముల ముచ్చటించుచు నడుమ నిట్లనియె. ‘అ య్యా! తమసంగతినంతను నే నెఱుఁగుదును. మీరు బ్రదికియున్నా రని నే నిదివఱకు తెలియఁగను. నేఁడు సుదినము’ అని గోసాయి పలు కఁగా, వృద్ధుఁడు భయపడి ‘నాయనా! నీవెవరవు? నా సంగతి బయలఁ బెట్టకుము.’ అని బతిమాలుకొనెను. గోసాయియు వృద్ధునిహస్తమును బట్టికొని ‘నేనెవ్వ రయిన మీ కెందుకు? నాసంగతి ముందుముందు తెలియఁగలదు. నాప్రాణములమీఁద మీకు నమ్మకము గలదేని మీ రహస్యము నేను బయలుపఱుపనని ప్రమాణము చేయుచున్నాను. భయపడకుఁడు. నే నింక నిట నుండరాదు’ అని చెప్పి వారివలన సె లవు గైకొని గోసాయి యరిగెను. ఆదినమున గోసాయి గోవిందశా స్త్రియింట నిండారగించి యాగ్రామముననే యుండెను.

ఆనాఁటిసాయంకాలమున పాలికోటలో నొకవిధ మయినకళ వళము పుట్టెను. అక్కడనుండి కన్నులార నది చూచినవారికే కాని

యన్యులకుఁ దెలియదు. దీపములు పెట్టిన కొండనే రహిమానుఖాను సాధారణముగ యుద్ధరంగమునకుఁ బోవు సమయములయందుఁ దాను ధరించు వస్త్రములను, కవచమును, ఖడ్గమును ధరించుకొని తనయధికారముక్రింద నున్న రాజభటులందఱు నట్లు కలహసన్నాహకానుకూలమగు వేషముల ధరింపవలెనని యాజ్ఞాపించెను. అట్లు సర్వప్రయత్నములు జరిగించి రాజభటసమేతుఁడయి ముష్కరుఁ డగు నాతురుష్కుఁడు రెండుజాములరాత్రియైనదనుక గ్రామమంతయు నిశ్శబ్దముగ నున్నపుడు, వృద్ధుఁడు నివాసము చేయుచున్న మఠమును జుట్టువైచి లోపలివారిని బిలువుమని సేవకులలో నొకని నాజ్ఞాపించెను. అతఁడును భావాజీయని పిలువ రోగపీడితు లెవరో యాపదలోనుండి వచ్చినారని, విసుగుకొనక తడవికొనుచు లేచివచ్చి తలుపుఁ దీసెను. వెంటనే శుద్ధదురాత్ముఁడగు కఱకుతురక డెబ్బదిసంవత్సరముల ప్రాయము కలిగి యశక్తుఁడయి నిరాధారుఁడయి గుడ్డితనమునఁ గదలలేక యతిదీనుఁడయి కాలముఁ బుచ్చుచున్న నారాయణసింగు చేయిపట్టి కఠినస్వరముతో, 'నీదౌర్జన్యమును గుట్టులును విని నిన్నుఁ దక్షణమే పట్టికొని చెఱసాలయందుంచవలసిన దని, చక్రవర్తిగారు మాకుత్తరువు నంపినారు. అందుచేత నిదిగో నిన్నిపుడు పట్టికొన్నాను' అనిచెప్పి 'రెక్కలు విఱిచి కట్టుఁడు జాగ్రత!' యని సేవకులతో నుడివెను. కర్ణశూలములవలె నున్న యాపలుకులు విని నిశ్చేష్టుఁడయి వృద్ధుఁడు నిలువఁబడి, 'అమ్మా! హేమలతా!' యనియొకకేకవైచి 'అయ్యయ్యో! నేనేమిచేసినాను. నావలన నేమియపరాధము వచ్చినది. చక్రవర్తియుత్తరువు నేనెన్నఁడు నతిక్రమింపలేదు. నన్నుఁ బట్టికొనుట యన్యాయము. నన్ను విడువుఁడు' అని దీనస్వరముతో మనవిచేసుకొనుచున్న వృద్ధుని మాటలను చెవి నిడక రాజభటులు గట్టిగ బిగియఁదీసి రెక్కలు నొప్పిపెట్టునట్లు వెనుకకు విఱిచి కట్టిరి. నారాయణసింగుదీనాలాపముల నాలకించి రాజభటులు

గూడ దయగలవా రయిరి. కాని మూర్తీభవించినపాపదేవత యగు రహిమానుఖాను నాసివిలాపమును జూచి, 'ఓరీ! బద్మాష్ లుచ్ఛా! ముసలిదొంగ! నోరుమూసికొనుము; లేకున్న కొరడా దెబ్బలుతినెదవు ఏమియు నెఱుఁగనివానివలె నటించెద వేమి? నీవు రాజపుత్రిన గలిసి చక్రవర్తిమీఁదఁ గుట్రలు చేయుచున్నావు. మీయింట బసచేసిన మదనసింగుతో నీవు మాటాడిన రహస్యముల నేనెఱుఁగుదును. నాజగు జాగు నీకుట్రల నెల్లఁ జక్రవర్తితోఁ జెప్పినాఁడు. అందుచేత నాతఁడు నిన్నుఁ గారాగృహమున కంపు మని యాజ్ఞ యొసఁగెను. నీపాపము నీవే యనుభవింపు' మని నిష్ఠురము గఁబలుకఁ దనపై వచ్చినయపవాదమునకును, దుస్సహమున మిగులఁ గుందుచు వృద్ధుఁడుండె నీకోలాహలమంతయు విని హేమలత దిగ్గున లేచిబంధింపఁబడియున్న పితామహుని గాలయముని వలె నెకటనిల్చియున్న రహిమానుఖానుని, యమదూతల కీడఁ దన పితామహుని బట్టికొని యున్న రాజభటులను, జూచి వెఱఁగుపడి శరవేగముతో నతనికడకుఁ బోయి దాదా! దాదా' యని కెవ్వన నఱచి, వానిఁ గౌఁగిలి చికొని రోదనము చేయసాగెను. రాజసేవకులకు వెఱచియూ యున్నను, సహజగాంభీర్యమును ధైర్యమును, నారాయణసింగును విడిచిపోవ, మనుష్యస్వభావమును బట్టి పొరలిపొరలి వచ్చుదుఃఖము నాపలేక యాతఁడు మనుమరాలిని గౌఁగిలించి 'ని స్త్రీవలె అమ్మా! నేను జెఱసాలకుఁ బోవుచున్నాను' అని పెద్ద పెట్టున నేడ్చెను. ఇట్లు వాపోవువారి రువురను జూచి దయాహీనుఁడగు రహిమానుఖాను విచారమును లేశము నొందక, హేమలత సౌందర్యాదులను గని మానందించుచు వారిని విడఁదీయ భటుల కాజ్ఞ యొసఁగి ముసలివానిని లాగనారంభించెను. ఈనడుమ గ్రామముననున్న వారందఱు నీకలకలధ్వనులనువిని, మిన్ను ముట్టుచున్న వారిరోదనధ్వనుల వలనను మేలుకొని, మరమునఁ జుట్టుకొని యీవిచిత్రమును జూచు చుండిరి. దుఃఖభారమున నిలువలేక తాత మొడకుఁ దనబాహు

లతికలను జెనవైచి గాఢాలింగనముం జేసికొని విలపించుచున్న హేమ లతను విడందీయుట దుర్ఘటమని తలంచి తురుష్కులు ముసలివానిని లాగుచుండ నంత దొంగడు కొరడాతో బాలిక చేతులమీంద రెండు దెబ్బలు కొట్టెను. ఆనొప్పిచే బాలిక కౌంగిలింత వదలెను. వెంటనే రాజభటులు నారాయణసింగును గొంటుకొనిపోవుటంజూచి. 'అయ్యో! అయ్యో! దాదా! దాదా! నేనెట్లు బ్రదుకంగలను! నన్నెవరికప్పగించి పోవుచున్నావు! నా కెవరుదిక్కు! నన్నుం గొనిపోవేమి? నేంజచ్చి పోవుదును; నేనుండ లేను. అయ్యో! మాటాడవేమి! దాదా' యని సకలజనుల హృదయములును నీరైపోవునట్లరచి మొగలు నఱికిన తీంగెవలె నేలం బడి మూర్ఛిల్లెను. ఆ మూర్ఛిల్లినవెనుక నారా యణసింగును రాజభటులు గొనిపోవుటకు వలనుపడెను.

అంతట రహిమానుఖాను సేవకులలోం గొందఱకు బాలికనప్పగించి 'మీరీ ముసలివానిని గొనిపోయి కోటలోని జైలులో నుంచుండు. నా కెంతయు పనియున్నది. నే నిప్పుడే వచ్చెదను' అని నాలుగుబదుగు హేమ లతకుం గాపుగ నిద్దఱు సేవకులం గావలి యుంచి తానావలిప్రక్కకుం గొంచెము సాగిపోయెను. అపుడు నాదారి గుమిగూడిన గ్రామస్థులలో హేమ లతానారాయణసింగుల దురవస్థం దలంచి కంటం దడిపెట్టనివారును మహమ్మదీయుని నిందింపనివారును లేరు. కాని యాయుధపాణు లయి యున్న రాజభటులకు వెఱచి యెవరును సాహసించి యాదురాత్ము ని దౌర్జన్యమును మాన్పరయిరి. గాఢమూర్ఛ నొందిన హేమలత శరీరము నెఱుంగక రెండుమూడుసారులు 'దాదా! దాదా! తెల్లవాం ఱిందటెమ్ము' అనియు 'మహాసింగు! మహాసింగు!' అనియు బలవరించుచు మఱ ల మూర్ఛిల్లెను. గ్రామస్థులు కావలి యున్న రాజభటులకు వెఱచి యామెకు సహాయ మొసంగకయె క్రమక్రమముగ నొక్కొక్కరు గం బోవ నారంభింపం గొంత సేపటికి నెవ్వరును లేకపోయిరి. ముష్క రతురుష్కుండు సపరివారముగం బట్టణములో మహమ్మదీయులు ని

వాసముచేయు భాగమునకుఁ బోయి యబ్దుల్ ఖరీము సాహెబుని గృహ
మును ముట్టడించి, సుఖముగ నిద్రించు చున్నసాహెబుని ప్రక్కలమీ
దనే పట్టికొని బంధించెను. అతని దారాపుత్త్రులు కద్రవ్యము నెల్ల
గక గొల్లున నేడ్వ సాగిరి. ఆపిమ్మట వారందఱు వచ్చి ఖానును గాంచి
యడిగిరి. కాని మొదట నాతఁడు నిరుత్తరుఁడై తుదకిట్లనియె.
"ఈతఁడు మహమ్మదీయుఁడై యుండియు హిందవులతో స్నేహముచే
యుచున్నాఁడు. కాఫరులతో నాలోచనలు గలయుపాపాత్ముఁడు
సత్యమతస్థుఁడగునా! అదిగాక రాజపుత్త్రులఁ గలిసి చక్రవర్తిపైఁ
గుట్రలు పన్ను చున్నాఁడు. మతవిరోధియు రాజద్రోహియు నగు
నీమహాత్ముని బట్టి బంధింప వలసిన దని చక్రవర్తివద్దనుండి నాకు
హుకుము వచ్చినది. అందుచేతఁ బట్టికొన్నాను' అనిచెప్పి సేవకులు
వెనుకకు విఱిచుఁ గట్టించి సాహెబుని జెఱ కంపెను. కామాతురుఁడు
నీర్ష్యాపీడితుఁడగుటచే రహిమానఖా నక్కరాత్రి తన బలవద్వి
రోధుల నిర్వురను బట్టుకొన్నందున కానందమును సఫలమనోరథుఁ
డయి వారినిర్వురఁ జెఱయొక గదిలో నుంచి తలుపులు మూయించి
తాళములు వేయించెను. తరువాత గడచు రాత్రి యుండఁగ నతఁడొం
టరిగ బయలుదేరి మందిరమునకు వచ్చెను. అప్పటికచట కాపలి
యుంచిన సేవకులిద్దఱును గాఢముగ నిద్రించు చుండిరి. హేమలత
ప్రథమమున మూర్ఛిల్లిన చోట లేకుండుట రహిమానుఖాను గదిలో
నికిఁ బోయి చూచెను. అందును నామె గన్పడనందున నిల్లునాలు
గుప్రక్కలను దొడ్లను ఖానుగారు స్వయముగ వెదకికొనిరి గాని
హేమలత యగపడ లేదు. ఆశాభంగమును దుఃఖమును బాధింప
సాహెబు బాడ వెలుఁగక నిద్రించుసేవకుల దగ్గఱికి లేచి 'హేమ
లత యేదిరా? యని యడుగ వారునుదిగులుపడి మాటలాడక చూ
డ నారంభించిరి. వారిని వెంటఁబెట్టుకొని ఖాను కోటకుఁ బోయి తన
మందిరమున శయనించి గ్రీవమున బ్రాహ్మణక్షత్రియవైశ్యశూ

దరిఁ బివేచనము లేక ప్రతిగృహమును, మాలమాదిగగూడెములను మ
హమ్మదీయుల యిండ్లను, సందులు, గొందులు, తుప్పలు మొదల
గువానిని వెదకించెను; కాని హేమలత యెందును గానఁబడదయ్యె.
తనకు నిరాశపడి కోపమెన్నను దీరక కావలియుండి పరాకున హే
మలతను దాఁటిపోవవిచ్చిన సేవకులఁ బిలిచి యందత్యంతోపకారి
యగువానిని క్షమించి మేనకుండగు రెండవవానికి మరణదండన వి
ధించెను. పాపము చిరకాలము దారులు కొట్టికొట్టి మార్గస్థులఁ జంప
చేసిన దోషమె ఘోరమున కాపుట్టిన గులామల్లికి నేఁడు మరణము తప్ప
డయ్యెను. వానిని వృక్షమునకుఁ గట్టించి కత్తితో ఖండము తానే న
రికించెను. అంతకుమున్ను మనశ్శాంతి లేక పిచ్చివానివలె నటునిటుఁ
దిరుగుచు గృహము నొకసారి సవరించుకొనుచుఁ గుళ్ళాయి నేలఁ బొఱ
లుచు, సేవకులనెల్లఁ దిట్టుచు కేకసాలకెదురుఁ బోయి నారాయ
ణయంగారు మనుమరాలిపై యెటుగను, వానిని సంహరించె
దనని పాపకరమనుచు నన్నము ముట్టక సకలావస్థలఁ బొందుచు దుః
ఖించుచుండెను. ఇది యిట్లుండ రాధ మఱునాఁటి యుదయమున
లేచి హేమలతాగృహమునకు వచ్చి మతి మంతయు వెలవెలఁబాఱ
చిన్నఁబోవుటయు బాలిక పెంచు రామచిలుక దిగులుపడి యుండుట
యు నామెవాడుకొను వస్తువులన్నియు నెక్కడివక్కడనుండుటయు
ముఖ్యముగ వాసమంచముపై నిడిన చిన్నదుమ్ము బాయనిచేతకఱ్ఱయు
నట్టె పడియుండుటయుఁ జూచి కొంచెము చిత్తి యయ్యె నామె స్త్రీజన
స్వాభావికమగువిచారమును బొందక తప్పదయ్యెను. తరువాత రా
ధ గృహమునంతను వెదకి హేమలత మ్లేచ్ఛులపాలఁ బడియుండు
నని తనమనోరథ మీడేరెనని సంతోషించి హేమలతవస్తువుల నన్నిఁ
టిని వెదక నారంభించెను. తనదగ్గఱ నున్న మాలుతాళములతో
జోపాణము పని యందున్న పెందుకా పెట్టెమూఁత తెఱచి హేమ
లత యాభరణములను పోఁగొలించి యందున్న రెండు కాగితములను

దీసి చదువుకొన్న దగుటచే వానిని మెల్లగఁ జదువుకొని, నగలకంటె వానికయి సంతోషించుచు నెవరును జూడకుండ రవికెలోఁ బెట్టికొని పోయెను. అట్టి మనోన్నత్యుఁడై చిత్తవైకల్యము గలిగి ప్రవర్తించు రహిమాన్‌ఖానునకు నలాయుద్దీను చక్రవర్తి యొద్దనుండి ఫరమాన యొకటి వచ్చెను. చితూరుదండయాత్రను బోర్బ ఖిల్లాదారులతో నెల్ల యోచింపవలసియున్న దని ఖానును చక్రవర్తి నమ్మెను. నిరంకుశ మగుచక్రవర్తి యుత్తరువు, నతిక్రమింపజాలక యొక్కరమ్ముతో ఢిల్లీకిఁ బోవను, నగును మాలపిని విడువవలదని తత్క్రింద యధికారిని గాఁ జేసి చనెను. గ్రామస్థు లందరును హేమలత బలవంతముగ హరింపఁబడె నని నిశ్చయించిరి.

అయిదవ ప్రకరణము.

మహామ్మదీయులు భరతఖండమును బరిపాలించినంతకాలము ముసు ఢిల్లీనగరము రాజధానియై యుండెను. ఈఢిల్లీచక్రవర్తులు తరతరాజులవలనఁ గప్పమును గ్రహించి మహారాష్ట్రభూపులను బాదాక్రాంతులఁ జేసిరి. ఈఢిల్లీచక్రవర్తుల మాసేతుహిమాచలము గుభరతఖండము నేకచ్ఛత్రముగఁ బాలించిరి. గజనీమహమ్మదు పండ్రెండుసారులు హిందూదేశముపై దండెత్తి దేశముల నెల్లఁ గొల్లగొని లక్ష్మిదేవిని దనవెంటఁ గొని దారిద్ర్యదేవత నిట నిలిపి చన్నయనంతరము మహమ్మదుఘోరి యను నతఁడు ఢిల్లీమహారాజుగ నుండిన పృథ్వీమహారాజును ధనేశ్వరయుద్ధమున వధించి దేశము నాక్రమించెను. తదనంతరము బానిసరాజులు 1206 మొదలు 1290 వఱకు నుత్తరహిందూస్థానమును బాలించిరి. వారు సాహసులైనను వృద్ధుఁడయ్యె జలాలుద్దీను ఖిల్జీయుచే బానిసలను గద్దె సింహాసన

క్కు ఖిల్జీవంశస్థాపకుఁ డయ్యెను. జలాలుద్దీన్ చక్రవర్తి 1290 మొదలు 1295 వ సంవత్సరమువఱకు మాత్రమె పరిపాలించెను. రాజ్యకాలము స్వల్పమైనను మహాశ్చర్యకరమును నదివఱకెన్నఁడు నెఱుఁగని దక్షిణహిందూదేశము పై ప్రథమదండయాత్ర 1294 వ సంవత్సరమున జరిగెను. అది జలాలుద్దీనుని యన్నకుమారుఁడును, కపటోపాయధురీణుఁడును, రాజనీతివిశారదుఁడు నగు నల్లాయుద్దీను సేనానాయకుఁడై నడిపి మహారాష్ట్రదేశము నాక్రమించెను. ఆకాలమున మహారాష్ట్రదేశమునకు దేవగిరి నగరము రాజధానియై యుండెను. అల్లాయుద్దీను మహారాష్ట్రదేశాధిపతియగు రామదేవమహారాజును గెల్చి యాతఁడు ఢిల్లీకి సామంతరాజుగ నుండునట్లును గప్పము గట్టునట్లును నొడంబఱచి మహానగరములను గొల్లగొన్న దోఁపుడుధనముతో సేన, కాల్బలముతోడను బినతండ్రి నెదుర్కొనుట కరుగఁగ. అరిగిన తోడనె యాతఁడు పినతండ్రిని జంపించి తాను చక్రవర్తి గాఁ గోరి యపారసేనాసమేతుఁ డయి యుండుటచేఁ దనమనోరథమును సులభముగ నెఱవేర్చుకొని మహావైభవముతో 1295 వ సంవత్సరమున సింహాసన మెక్కి 1316 వ సంవత్సరమువఱకును రాజ్యము చేసెను. ఈతఁడు లోకవ్యవహారములయందారితేఱి దిట్టరియై కాని కుటిలుఁడు. కార్యసాధన సామర్థ్యముఁ గల బాహుశాలియై నీతిలేనివాఁడు. ఈతఁడుత్తరహిందూస్థానమునందాదాపుగ స్వాధీనము జేసికొనినను, రాజపుత్రస్థానము జయింపలేదు. అతఁడు సింహాసన మెక్కినాఁటికి దక్షిణమున మహారాష్ట్రము దక్క తక్కిన దేశము లెవ్వియు వానిపాలనమునకు లోఁబడి యుండ లేదు. దేవగిరి మహారాష్ట్రసామంతుఁడగు రామదేవేలుచుండెను. ఓరుగల్లు రాజధానిగఁ ద్రిలింగదేశము కాకతీయవంశజులు పాలించుచుండిరి. బల్లాలవంశస్థులు ద్వారసముద్రమునుండి మైసూరు రాజ్యము నేలుచుండిరి. కర్ణాటకమునున్న దేశరాజులు పాలించుచుండిరి. రాజస్థానమును దక్షిణరాజ్యములను స్వాధీనపఱచుకొనవలయు

నని యలాయుద్ధమునకు గతకాలమునుండి కోరుచుండిన కృష్ణహిందూదేశము పై మాలికాఫరను సేనానాయకుని గొప్పసైన్యముతో పంపగా సత్త మును దనప్రభువువలె నీతిసంపత్తి లేనివాఁడగుటచే మాయచేతనో బలముచేతనో స్వదేశప్రభువుల నడఁచి రామేశ్వరమువఱకుఁగల దేశ మును జయించి యనేక పురాతనరాజకుటుంబముల నిర్మూలన మొన ర్చెను. ఈ రీతిని సర్వాణకేరళమునందుండి చక్రవర్తి రాజానందుండ యాత్రకు గూర్చి మోహించుచున్నాఁడు. ఈ నగరమునందున్న సైన్య మును జాలకాలమునుండి యుద్ధమునకు సిద్ధము నట్లు చేయుచునిశారి మండలములయందుండి సైన్యములఁ గూడ పిలిపించినవాఁడా హను న్నను ప్రతిదినము లక్షల గొలఁది సైన్యముగ్రాలను, గజములను, గుఱ్ఱ ములను సిద్ధపఱచుచుండెను. చక్రవర్తి ప్రియుఁడైనను నాఁటి సాయంకాలము సంధ్యారాగము దర్శనీయమై నగరము పైగట్టుఁ జిడిపియొట్టునట్లు తానమునవలె నైయుండెను. సంధ్యారాగము క్రమ ముగ నన్యోన్యమయి వెన్నెల వ్యాపించెను. నగరియమునానదీ తీరమునందు నగరమును మేడలతోడను మిద్దెలతోడను మహాగోపుర ములతోడను నిటుల గట్టబడినట్లు ఉన్నదని పైత్రి... చూపట్టు చుండెను. సాయంకాలము నమాజునకు భక్తులను బిల్చువారి కేకలతో మసీదులు ప్రతిధ్వనించుచుండెను. మసీదులయగ్రభాగములును, హిందూదేవాలయ శిఖరములును సూర్యాస్తమయ కిరణములను వెన్నె లలో ధగధగ లాడుచు నగరము యొక్క యున్నతస్థితిని మహాశోభచే దెలియఁజేయుచుండెను. గిరిమధ్యమున వున్నకోటలోని కోవెల మధ్య మున మిలమిల తెలదామరవలెఁ జక్రవర్తి నివసించుచుండు మేడ కొత్తకాంతులతో నావెన్నెలయందుఁ గన్పట్టుచుండెను.

ఆనాఁటి రాత్రి నాలుగుగడియ లైనతరువాత చక్రవర్తి రహ స్యములు మాటలాడుకొనుగదిలో మొన్నటిదినముల వేయ బడినయొక నిశ్చయమునకు వచ్చినది హాజరాతు చక్రవర్తి సంతోషముతో

నంతఃపురసేవకుఁడగు నొకనల్లని శీర్ణకాయముగల తురకఁ గదిఁ జొచ్చి వే గించి చక్రవర్తి పాదములదగ్గఱ సాష్టాంగపడి భయవినయములతో, 'మహాప్రభూ! పలినవారిగులాంపుర్వాని యొకమనవి యున్న' దని మెల్లగఁ బలికెను. ఆమాట విని యదివఱకేదో యోజించుచున్న చక్రవర్తి మహాకోపముతో బానిస నొకతన్నుఁ దన్ని, 'ఏమిరా! లుచ్ఛా! నీ వెందుకిట్లు చదవరాదా' యని భయంకరముగఁ గేకవైచెను. బానిసయు వడఁకుచు, 'స్వామీ! పాలిజిల్లాదారు రహిమానుఖాను వచ్చియున్నాఁడు; సెలవు దయచేసిన పక్షమున దమపాదములసన్నిధికిఁ దోడుకొని వచ్చెద' నని పలుకుటయుఁ జక్రవర్తి తనయంగీకారసూచకముగఁ దల యూఁచెను, సేవకుఁడు ఖానుగారిని వెంటఁబెట్టికొనివచ్చి గదిలోని కంపి తానావల నిలుచుండెను. ఖానుసాహేబు పాలిగ్రామమున గొంచువచ్చిన గర్వమును వదలి, చక్రవర్తి సమ్ముఖమున నేలఁబడి తత్పాదముల కెఱఁగి నల్లమొగము వేసెను. చక్రవర్తియు వానిని జూడఁగానే వానిదురాచారములఁ గూర్చి నాజరుజంగు విన్నవించిన యంశములు జ్ఞప్తికిరా మండిపడి, 'ఓరీ! రాజద్రోహీ! మాదేశమునఁ గలద్రవ్యసంతతులను సామంతులను దోఁచుకొనుటకా నీకధికార మిచ్చినది? నీనీ మొగము చూపఁదగదు. నీవు నాయెదుటనుండి పో' యని తనపాదమున్నుఁ బడియున్న వానిని ద్రోసివైచి రెండుతన్నులు దన్నెను. స్త్రీవలె రోదనము సేయుచు, 'ఓ మహమ్మదీయమానసంరక్షకా. సకలలోకచక్రవర్తీ! నేను మీబానిసను. నేనపాప మెఱుఁగను! ఈర్ష్యాత్మకముగ నాయందు నోర్వలేక తుచ్ఛులెవరో నేరములఁ జెప్పినా' రని విలపించుచున్న యానిర్భాగ్యునిఁ జూచి చక్రవర్తి యించుక కరుణించి, 'నీగ్రామస్వామ్యమున నీ వెట్లు స్థాపింపఁ గలవు? అట్లు చేసికొనిన నే కూడనే నీప్రాణములు దక్కఁగలవు. నేను సాయంకాలమువఱకు నీకు గడు విచ్చినాను. రేపురాత్రి దర్బారు. ఆసమయమునకు నీవు సంసిద్ధుఁడవై యుండవలె' నని పలికి యాపుటకు ఱుమాంచెను.

వాక్యములతో మనశ్శాంతికలిగి హేమానుఖాను సంతోషించి మహా ప్రభూ! ఏలినవారు ధర్మమూర్తులు. రేపు సాయంకాలము నేను నిర్దోషి నని స్థాపించుకొనఁగలను. అంతేకాక రాజపుత్రస్థానదండయాత్రను గూర్చి యత్యంతరహస్యమయిన కాగితములు కూడ నాకు లభించినవి. అవి యన్నియు నేను మీకు నిచ్చెదను. అప్పుడు నా సత్ప్రవర్తనమును మీ రెఱుంగఁగలరు. ఇంక నేను సెలవు గైకొనిపోయి వచ్చెద నని ఖాను చెప్పిన నలాయుద్దీ నాశ్చర్యమును సంతోషమును మురఁజల్లని కటాక్షవీక్షణములు వానిపైఁ బఱపుచు, నీకు లభించిన కాగితముల నీరాత్రి తెచ్చి మాకుఁ జూపవలయును. ఆకాగితములఁ జూచినదాఁక మాకు నిద్ర పట్టదు. నీవతివేగ మేగి వానిని దెచ్చికొనిరమ్మని ప్రత్యుత్తర మొసఁగ పలుక మందహాసముతో ఖాను సెలవు గైకొని యింటికిఁబోయెను.

ఆఱవప్రకరణము.

ప్రపంచమునం దిప్పటికి నిలిచియున్న పురాతనకట్టడములలో నెల్ల మిగులనున్నతమయి సర్వజనస్తవనీయమయి యున్నది. ఢిల్లీ నగరమునకు నైఋతికోణమున పదిమైళ్లదూరమున నున్న కుతుబుమినారు గోపుర మని చెప్పవచ్చును. ఇది కుతుబుద్దీనను మహమ్మదీయప్రభుని పేరఁ గట్టఁబడినది. ఇది కట్టుట కారంభించిన యిరువదియైదు సంవత్సరములకు ముగింపఁబడినది. ఇప్పటి కది నిర్మింపఁబడి యేడువందలయేఁబది సంవత్సరములు గడచినను, నేటికిని చూపఱకుఁ గనులపండువు సేయుచు నాశనదేవతపాలఁ బడక మహమ్మదీయుల శిల్పశాస్త్రనైపుణ్యమును బ్రకటించుచున్నది. అది యిన్నూటనలువది రెండడుగుల యెత్తుగలిగి గర్భమునందు వంకరగాఁ బాముమెలికవలె దిగియున్న మున్నూటతొంబదితొమ్మిది మెట్లతో వెలయుచున్నది. పూర్వకాలమున ఢిల్లీ రాజ్య

మును బరిపాలించిన మహమ్మదీయచక్రవర్తులలో నొకనిచే గట్టఁబడిన
నేఁడు దీనిసమీపమున నొకచిన్నగ్రామము బయలుదేరినది. మనము
వర్ణించుచున్నకాలమునాఁటికిఁ గూడ తత్సమీపమునఁ గొన్ని
సమాధు లుండుటచే జనులు రాత్రులందుఁ దఱచుగ నాప్రక్కలకుఁ
బోవుచుండుట లేదు. ఈగోపురముపయికిఁ బోవుదారి క్రమక్రమముగ
నుండ విశ్రమింపఁ గట్టకొనుటకు నడుమనడుమ నంతస్థులు మండపములు
కట్టఁబడి యున్నవి. పైవిన్నఁ గడచి చివరయంతస్థుపై నెక్కి చూచు
వారినేత్రములకుఁ గ్రిందనుండు మనుష్యులు పిల్లలవలెఁ గన్పడుదురు.
దీనియందు సాధారణముగా పరదేశగాములగు ఫకీరులు వసించుచుందురు.

నాఁడు సూర్యాస్తమయము నగునపుడు సిద్ధపురుషుఁ డొకఁడు గోపురము
నుండి మెల్లమెల్లగ గోపురపుమెట్లమీఁది క్రిందికి దిగెను. మెట్లన్నియు
దిగి క్రిందకు వచ్చి తనశిష్యులతోఁ గొన్నిహాస్యములను జెప్పి వారియొక
శిష్యునకుఁ బంపి వారు ... యాలు లేచిననాలుగుగడియలకతఁడు తత్ప
దేశమును బాసి పురము వంకఁ బోవుచుండెను. అతఁడు షష్టివయః
ప్రాప్తుఁ డగువృద్ధుఁ డని ... అసినగడ్డము తెలియఁజేయుచుండెను. కాని
శరీరదార్ఢ్యము జూచువారు తరుణవయస్కుఁ డని నమ్మరు. తనశరీర
మునఁ బ్రాఁత బొంతకాధరించి తలగుడ్డచుట్టుకొని పుసలతావళిమును
బ్రీతిపూర్వము నతఁడు ధరించి బ్రవేశించి వీధులవెంబడిఁ దిరుగుచుండెను.
మహిమాన్వితుఁ డను చక్రవర్తియొద్ద సేనాధిపతిగా నుండిన రాజము దిరములను
బాసి వీధిలోనికి వచ్చువారికి ఫకీరును దనచేతికఱ్ఱను చెప్పుచు చేయుచు
వినోదమును గల్గించుపాటఁ బాడుచు నాస్థలమునకు వచ్చెను. చక్రిన
స్థితనవిమయమున నేమిచేయునో తనకాగితములను దనవృత్తాంతము
ను నమ్మునో నమ్మక ప్రాణములఁ దీయించునో యని భయపడుచు
మందగమనముతో వచ్చుచున్నఖానును, ఫకీరును జూచి వారు భూతభవి
ష్యద్వర్తమానముల నెఱిఁగినవారగుటఁ దానును విని యుంటఁ దన
భవిష్యదవస్థ నీఫకీరు నడిగి తెలిసికొనవలయు నని తలంచి యాతని

సమీపమునకుఁ బోయి వినయముతో, “అస్సలా మూలేఖుం” మ్మని సలాము చేసెను. ఫకీరును ‘ఆలేఖుం సలాం’ మని యచట నిలిచెను. అంతట వారిట్లు మాటాడిరి.

ఖాను—మీరు కులందర ఫకీరులా? మదార్య ఫకీరులా?

ఫకీ—నేను కులందర ఫకీరునే. అయ్యా! నా సంగతి నీ కెందుకు?

ఖాను—అయ్యా! తమరు మహాత్ములు. పైగంబరులవంటి వారు. నాకు నేఁ డొక్కటాపద తటస్థించినది. అది యెట్లగునో మీరు తెలుపవలెను.

ఫకీ—(మాటవిని కొంచెమాలోచించి) హా! మహమ్మదు! మౌలా అల్లా! నాయందుఁ గదయగలిగి యుండుఁడు. అయ్యా! నాకుఁ దెలిసినంతవఱకు నీయవస్థను జెప్పెదను. అది నిజమగునేని నీవు మాయాఱుగురు ఫకీరులకు నన్నము పెట్టగలవా?

ఖాను—సందేహ మేమి. మీ సెలవుప్రకారము చేసెదను.

ఫకీ—అయ్యా! నీపేరు రహిమానుఖాను గాదా!

ఖాను—(ఆశ్చర్యముతో) చిత్తము.

ఫకీ—నీపైని దుర్మార్గులు చక్రవర్తితో నేరములఁ జెప్పిరి కాని మహమ్మదువారిదయవలన నీదగ్గఱ నున్న కాగితములనుబట్టి నీ మాటయే పైనుండును. నీశత్రువులు నశింతురు.

ఈవాక్యముల నాలకించినతోడనే ఖానత్యాశ్చర్యమునొంది “మీరు సర్వజ్ఞులు. నేను పాపాత్ముఁడను నాపాపములు నశించునట్లును నాకు శుభములు గల్గునట్లును నన్ను మీ రాశీర్వదించి దేవతలఁ బ్రార్థింపవలెను.” అని వేఁడుకొనెను. అంతట ఫకీరు సంతోషముతో “నీపై నల్లాకు దయ గలదు. మహమ్మదీయుఁడ వగుట నీపాపములు తుడుపఁబడినవి. శత్రు లందఱు నీచేత హతులగుదురు. నీకు శుభమగుఁ బొమ్ము” అని తాను సాగిపోయెను. ఖానును మహానందముతోఁ దనబసకరిగెను. ఆలోపునఁ జక్రవర్తి ఖానురాక కెదురు

మాడుచు, నిర్లక్ష్యతకమైన యాలస్యమునకు వానిని నిందించుచు సమీపమున నున్న బాలీసలపై నొరగియుండుచు గొంత సేపటికి ముఖ్యమంత్రియైన జహాందరులోడికి వర్తమానము నంపెను. అతఁడును వచ్చి చక్రవర్తికి సలాముచేసి చేతులు జోడించుకొని యెదుట నిలువఁ జక్రవర్తి కూర్చుండు మని కనుసన్నఁ జేయ నొకపీఠము పైఁ గూరుచుండెను. అంతటఁ జక్రవర్తి వజీరును జూచి “రహిమాన్ఖాను కొన్ని రహస్యము లగు కాగితములఁ దెచ్చినాఁడఁట! వానిని మనము పరీక్షింపవలెను.” అని చెప్పఁగా నావజీరు ఖానునిమిత్త మెదురుచూచుచు నుండెను. అంతలో రహిమాన్ఖాను కాగితములకట్ట చేతఁ బట్టుకొని మెల్లమెల్లగా మేడమెట్లు నెక్కి మూఁడవ యంతస్తు మీఁదకు వచ్చి చక్రవర్తియు వజీరును నున్న మందిరముఁ బ్రవేశించి వినయపూర్వకవందనముల సల్పి యెదుట నిలిచెను. చక్రవర్తి వాని నుచితాసనమునఁ గూర్చుండ నియమించి యతనిచేత నున్నకాగితములకట్ట నందుకొని విప్పి చూడ నందు నాలుగైదు కాగితములుండెను. ఆ కాగితములు మహారాష్ట్రభాషలో నుండుటవలన, నాభాషయందెవరికిని దెలియకుండుటను వారందఱు యోచించి రాజభక్తి గలిగి మాయోపాయములెఱుంగని దాక్షిణాత్య వసంతభట్టను మహారాష్ట్రబ్రాహ్మణునకు వర్తమానము నంపిరి. అతఁడును నర్ధరాత్రి వచ్చిన వర్తమానమునకు భయపడుచుఁ, జపలచిత్తుఁడైన పాదుషావలన నేమి కీడు మూఁడునో యని, యీగండము గడచినయెడల భవానికిఁ గుంకుమపూజ చేసెద నని మ్రొక్కుకొని యచ్చటికి వచ్చెను. అతని నుచితగౌరవముతోఁ గూర్చుండ నియమించి చక్రవర్తి యాకాగితములనిచ్చి చదువుమనెను. అతఁడును నామూలాగ్రముగ వానినెల్లఁ దనలోఁ జదువుకొని యైదుకాగితములలో నాలుగు బంధువు లొకరికొకరు వ్రాసికొన్నయుత్తరములనియు నైదవది మాత్రము ముఖ్యమైనదనియుఁ జెప్పి దాని నిట్లు చదువ నారంభించెను.

"శ్రీ సూర్యకులప్రదీపకులగు భీమసింగుమహారాజుగారికి దే
వగిరిరాజు రామదేవుఁడు నమస్కారములు చేసి వ్రాయుచున్న దేమనఁగా:-
ఈమధ్య మీకును గూర్జరుడైన యల్లాయుద్దీను చక్రవర్తికిని మనస్పర్థ
లు గలిగినట్లును, చిత్తూరురాజ్యముపై నతఁడు దండెత్త నూహించు
చున్నట్లును మేము వినుచున్నాము. అది నిజమగునేని మిగుల విచా
రము నొందుచున్నాము. ఈయవనుఁడు దక్షిణహిందూస్థానమునకు వచ్చి
మహారాష్ట్రులఁ బీడించుట మీరు విని యుందురు. సమానాపదలో నున్న
మనయిరువురము క్షత్రియులము. నేను దేశీయులమగుటచే
నన్యమతస్థుఁడు దురాచారుఁడు నగు చక్రవర్తిపైఁ గలిసి యుద్ధము చే
సినపక్షమున గెలువకపోము. పౌరుషధనులు నభిమానధనులు న
గు మీరు మేము తోడ్పడినయెడ దైవానుగ్రహమువలన శత్రులనుండి
మిమ్ములను బారద్రోలవచ్చును. మహమ్మదీయుఁడగుచక్రవర్తి దురాచారుఁ
డగుటచే స్వాభిమానము గల నేను ఆతనికి శిష్యులుగ నున్నానని విని సం
తోషింపకున్నాను. మీదేశముమీఁద దండయాత్ర ముందుగ జ
రుగునేని మాబలమును మీకు సాహాయ్యముగ నంపెదను. అది
యిటుల జరుగదేని మాకు మీరు సహాయము చేయుఁడు. నీతివి
శారదుఁడు [illegible] యోగి మనకు రహస్యపత్రములఁ దెచ్చి యిచ్చు
చుండును. ఇఁక వెంటనే యుత్తరము నంపఁగోరుచున్నాము. త్వర
పడవలయును. రామదేవవ్రాలు."

అని మహారాష్ట్రభాష నున్న యాయుత్తరమును బారసీకభా
షలోనికి మార్చి చక్రవర్తికి విన్నవించి వసంతభట్టారకుండుండెను.
చక్రవర్తికి క్రాగ్రహమును నాశ్చర్యమును నేక కాలమున జనించెను.
ఉత్తరహిందూస్థానమున నున్న గొప్పరాజ్యమగు చిత్తూరును దక్షిణమున
గొప్పరాజ్యమగు దేవగిరియును గలిసినఁ జక్రవర్తి వారిని గెలుచుట
యసాధ్యము. అందుచేఁ జక్రవర్తి భయపడి కర్తవ్య మూహింపుచు
[illegible] అని యాలోచించెను. ఇఁక నేమో యని

ధములఁ జెప్పుట కాలోచించు చుండెను. 'ఈ యుత్తరమునుబట్టి చూడ నీ వఱకు రాజపుత్రులు మహారాష్ట్రుల కేమియు వ్రాసినట్లు కనఁబడదు. మహారాష్ట్రులు మొదుగ రసపుత్రులకు వ్రాసిన కాగితములు మనకు దొరకినవి, కాబట్టి భీమసింగివార్త యెఱుఁగడు' అని వజీరు పలుకఁ దద్వచనములయందుఁ జక్రవర్తి విశ్వాస ముంచి యూనని తలయూఁచి 'నీ కెవరివద్ద నివి లభించినవి?' అని ఖానును మరల నడిగెను. అంతట ఖానులేచి చక్రవర్తి కభిముఖుండై నిల్చి చేతులు జోడించి, 'ఓ మహాప్రభూ' మదనసింగు పై మీకుఁ గలకోపాభిప్రాయమును జెప్పుటకు నాకిష్టము లేదు. అయినను మీయాజ్ఞ శిరసావహించి రాజ్యముకొఱకును మీకొఱకును బాటుపడునట్టివాఁడ నగుటచేఁ జెప్పక తప్పదు' అనెను. విని యాశ్చర్యము నొంది 'మదనసింగున యాచార మెందుకు? అతని కీవృత్తాంతము తెలియునా యేమి? వేగముగఁ జెప్పు' మని చక్రవర్తి త్వరపెట్టఁ ఖానిట్లనెను. 'ఈ కాగితములు నాకు మదనసింగునొద్దనే లభించినవి. అతని దగ్గఱ నీ కాగితము లున్నవని విని నా సేవకులు నాఁడు బలవంతముగ నతని దోఁచివేసిరి. నేనతని కేవల రాజభక్తితో నొనర్చినను దారులు కొట్టించి దోఁపిడి చేసితినని యేలినవారితో దుర్మార్గులు చెప్పి విశ్వసించి నాయెడ నలుక వహించిన ట్లున్నది. ఆ మదనసింగునకును యోగికిని బరమమైత్రి కలదు. ఆ యోగి యెవరో నిలుకడమీఁదఁ దెలియవచ్చును.' అనఁపుడు చక్రవర్తి యాగ్రహము పట్టఁజాలక 'తెలిసియే యాదుర్మార్గుఁ బట్టి యేల చెఱలో వేయలేదు? నీవు సమయోచితబుద్ధి లేనిగాడిదవు' అని తిట్టుచుండఁగా రహీమానిట్లు చెప్పుచుండెను. 'మదనసింగు నటుకనాతననియే నేను రోషముతో ఖడ్గము నెత్తి యూపాపాత్ముని పయిఁ బడితిఁగాని నాజరుటాంగి నన్నుఁ బట్టుకొని యాపెను. అప్పుడు మండిపడి పీఠమునుండి లేచి చక్రవర్తి 'నాజరుటంగ ద్దువచ్చెనుగా? అతఁడును వానిలోఁ గలిసె

నా?' యని యడిగెను. అందు ఖాను మెల్లన నిట్లనియె. 'దేవరవా
రు నన్ను క్షమించినపక్షమున నాసంగతి మనవిచేసికొందును. మదన
సింగునకు నాజరుజంగు ప్రియమిత్రుండు. అతఁ డుక్కటలోఁ జేరకున్న
యెడ, విదేశీయులు విమతస్థులు నగువారికి నీస్నేహ మెట్లు కుదురును?
దానికి నిదర్శనముగ నిప్పుడు చదివిన యుత్తరములో మనబలములో
గొందఱు రాజపుత్రులతోను మహారాష్ట్రులతోను జేరుదురని యుండె
లేదా? నాజరుజంగు మొదలగువా రుండుట చేతనే యీయుత్తర
మనట్లున్నది.' అని చక్రవర్తికి సలాముచేసి ఖాను కూర్చుండెను.
తరువాతఁ జక్రవర్తి వజీరును వసంతభట్టును జూచి 'నాజరుజం
గువిషయమున మీయభిప్రాయమేమి?' అని పలుక వజీరని
యె. 'ఆవిషయమున నాతఁడెట్లు చెప్పకొనినను మీకర్తవ్యమూహిం
చుట శ్రేయము' అనుచుండఁగా పాదుషా 'ఇవి కల్పనలని వినుట
యెందుకు? లిఖితనిదర్శనముండఁగా నింక సందేహము లేదు' అనెను. ఖాను
త్రవ్వినగోతిలో మదనసింగును నాజరుజంగును దప్పక పడుదురని పూ
ర్ణవిశ్వాసముతో రహిమానుఖాను నానందమొందుచుండెను. చక్రవ
ర్తి రాజపుత్రులపై దండెత్తుట కర్తవ్యమగునా యని తనలోఁ దానాలో
చించుకొనుచు 'రాజపుత్రుల దేశముపై దాడివెట్టఁదగునా? మదన
సింగుతో దండయాత్ర లేదని చెప్పినాము. ఈవిషయమున మీయభి
ప్రాయ మేమి?' అని యడిగిన రహిమానుఖానిట్లనియె. 'మహాప్రభూ!
రాజస్థానదండయాత్ర మీరు మానవలదు. రాజపుత్రులు సగాంభీ
ర్యము గలవారు కాని సరిగాఁ బ్రతికెడువారు. చిత్తూరు జయింపకున్న
యెడల మహమ్మదీయులు రజపుత్రులను జయింపఁజాలరని ప్రజలకు
మనపై గౌరవము తగ్గును' అని చెప్పఁగా నేచక్రవర్తి యుండి సరేయని
'రేపు రాత్రి దర్బారగును. అప్పుడు దండయాత్రసంగతి నెల్లరకుఁ దెలియ
జేయుదుము. ఈరాత్రి ప్రొద్దుపోయినది. మీరు రహస్యమును బయలు
పఱుపకుఁడు' అని చక్రవర్తి లేవఁగా రహిమానుఖానప్పుడు మరల
,మదనసింగుతో దేవరవారు యుద్ధమునకు రా మని చెప్పుట మిగుల

లాభము. మనము దండెత్తి రాణానివారణకొనుచుండ నాకస్మికముగ వారిపైఁ బడి యోడింపవచ్చు' ననెను. పాదుషాహ కరక నవ్వి శెహబాస్ మంచియోచన చేసినావు. నీవంటి బుద్ధిమంతుఁడు మా రాజ్యములో నింకొకఁడు లేఁడు. అని వజీరును పొమ్మని పిదప హిమాయూనుఖానును వసంతభట్టును పిలిపించుకొనిపోయి వేఱువేఱుగ నిద్దఱికిని జెఱియొక రహస్యమును జెప్పి పుచ్చెను. ఖాను తనబసకుఁ బోవుచుండ మార్గమునఁ గులందరు ఫకీరు మరల నగపడి యతనిని బలుకరించి 'నీవని నేఁజెప్పినట్లయినది గదా?' యని యడుగఁగా నైన దని చెప్పి ఖాను ఫకీరుకోరిక మీఁద నతనికి నారాత్రి జరిగిన విశేషము లన్నియు విన్నవించెను. మఱునాఁటి యుదయమునఁ జక్రవర్తి రహిమానుఖానును దనసన్నిధికి రావించి సంతమాత్రేనుగూర్చి ముచ్చటించుచుండఁగా వసంతభట్టుత్సాహము కలిగి వచ్చి తలఁచి ఖానుఁదేవరవారికి నే నొకప్రియము విన్నవించెద. హిస్తానురాజ్యసంరక్షకుఁ డగు భీమసింగుమహారాజు భార్య పద్మినియను నొకజగన్మోహనాంగి కలదు. ఆమెను భోగసుందరులు ప్రపంచమున లేరు. మహాచక్రవర్తులకైన నామె కానుకగాఁ దగినది. ఈదండయాత్రవలన రాజస్థానము లోఁబడుటయేగాక పద్మినియు మీకు లభించును. అని విన్నవించినతోడనే యమితానందభరితుఁడై చక్రవర్తి వజ్రపుటుంగరము ఖానునకు బహుమానము నొసంగి, సాయంకాలపుదర్బారునకు మరల రమ్మని యాతని నంపివైచెను.

ఏడవప్రకరణము.

ఆనాఁటి రాత్రి కొలువుకూటమున దర్బారు జరిగెను. నానాభాగములనుండి ఖిల్లేదారులు, జమీందారులు, ఫౌజుదారులు వచ్చి చక్రవర్తికి దమతమ యధికారగౌరవంబుల కుచితమగు నజరుల నర్పించి యర్హమర్యాదల నొందిరి. చక్రవర్తివలన ననేకబిరుదములఁ బొందిన

ఢిల్లీనగరవాసులగు మహమ్మదీయప్రభువులు గూడ వచ్చి దర్బారు నలంకరించిరి. అంతలో నాజరుజంగు వచ్చి యుచితాసనమునఁ గూర్చుండెను. సభ పూర్ణమైన వెనుక చక్రవర్తి రాజపుత్రస్థాన దండయాత్రను గూర్చి తన యభిప్రాయమును బూర్ణముగ నెఱిఁగించి సైన్యములును, సేనానాయకులును యుద్ధసన్నద్ధులై యుండవలయునని యాజ్ఞ యొసఁగెను. ఇదివఱకెప్పుడును దర్బారులయందు నాజరుజంగు నతిగౌరవముతోఁ జూచి యాతని యాలోచన నడిగెడి చక్రవర్తి యాదిన మాతనివంకఁ జూడక, దర్బారుముగిసెడువేళఁ గోపముతో. మనలోననేకులు రాజద్రోహులున్నారు. మా సొమ్ము దినుచు మాశత్రుపక్షమునఁ జేరి మాప్రాణహానియుఁ గోరుచున్నవారీసభలో ననేకులు గలరని పలుక సభామండపమెల్ల నిశ్శబ్దమయ్యెను. అచటఁజేరిన సామంతులందఱు నొకరిమొగము నొకరు చూడ నారంభించిరి. అప్పుడు జరగుచున్న కలవరపాటును వలోకించి చక్రవర్తి సభ నుద్దేశించి, మీరందఱు నిటు మౌనమొందవలదు. మా కీర్తి యనుమానమునకు నెడ మొసఁగినాఁడు మాకత్యంతాప్తుఁడని మేమిదివఱకెంచుకొనుచు వచ్చిన నాజరుజంగు. అతఁడు రాజపుత్రులలోఁ జేరి మనపైఁ గుట్రలఁ జేయుచున్నాఁడఁట! అతని కింతకాలమునకు మేము సలిపిన మహోపకారమునకు మాకతఁడు చేసిన ప్రత్యుపకారమిది యని యెలుఁగెత్తి చక్రవర్తి పలుక, నాజరుజంగు గుండెలు ఝల్లుమనియెను. సహింపరాని దుఃఖమున ముఖము మందహాసముతోఁ గూడుకొని యుండెను. మహమ్మదీయసామంతుల హృదయములాశ్చర్యముతోను విచారముతోను నిండిపోయెను. పిడుగువలెఁ దనపైఁ బడిన యపనిందభరింపలేక నాజరుజంగు ధైర్యము దెచ్చుకొని చక్రవర్తి కభిముఖుఁడై, మహాప్రభూ! నాచేసిన యపరాధ మేదియు నేనెఱిఁగినంతవఱకు లేదు. నా యపరాధమును నాకెఱిఁగించి యది యిందు ఋజువుచేసి యీమహాజనమధ్యమున నన్ను శిక్షించుట యుచితముగాని నిష్కారణముగ నిటు

ముఖవంటి మాటలతో నన్ను బాధపెట్టుట తగదు. నేను నా రాజునకును నా దేశమునకును వ్యతిరిక్తముగ నెన్నఁడు ప్రవర్తింపలేదు' అని సభ్యులెల్ల జాలి జనియింపఁ బలికిన నా రాజపుత్రుని వచనంబులు చక్రవర్తి లక్ష్యపెట్టక మహాకోపముతో 'నీవిక మాటలాడవద్దు. నీవు చేసిన యపరాధమునకు నీయుద్యోగము నూడఁదీసినారము. నీవు సేనకధిపతిగ నుండఁదగవు. నీతండ్రి తాతల యందలి గౌరవమున నిన్ను మేమింతటితో విడచినాము. పొమ్ము' అని తక్షణము సభనుండి సాగఁద్రోలెను. రాజపుత్రుఁడు పరువుగల యుత్తమ హిందూస్థాన మహమ్మదీయ కుటుంబములోనివాఁడు. అతని తండ్రి బాదుషావంశము నాఁటనుండి యుఁ జక్రవర్తులకొలువునఁ గూడి యాఖండనానాదేశసంచారముల జలాలుద్దీనువద్ద సేనానాయకుఁడుగ నుండెను. ఈకాలమున వృద్ధుఁడై పనిచేయఁజాలక తనకు మాన్యముగ రాజు లొసఁగినయందు నియోగించి తాఁగిరి వద్దసుఖముగఁ గాలక్షేపముఁ జేయుచుండెను. చక్రవర్తికి నా రాజపుత్రునిపై నింతవఱకును నమ్మకమును దయయు నుండెనుగాని రహిమానుఖానుని దుర్బోధనలవలన నిప్పుడలుక పుట్టెను. అట్టి పరాభవము నొంది నా రాజపుత్రుఁడు తన గృహమునకు చేరి జరిగిన వృత్తాంతమును జనకునకెఱిఁగింపవలెఁ దాఁ జేరి విని యత్యంతపడి రాజభక్తికిఁ బుట్టినిల్లని ప్రజలచే స్తోత్రము నందిన తనకుటుంబము నేఁడు గౌరవహీనమాయెనని చింతాక్రాంతుఁడయ్యెను. ఇచటఁ జక్రవర్తి దర్బారునందున్న వారిలో రాచయోగ్యులు పులో నిసరదారు లెవ్వరును లోలోపలఁ గుందుచుండిరి. పక్ష నాయకుఁ బ్రతిపక్షులుగా నున్నవారు నిప్పుడొక నాయకుని గోలుపు నడిచిపోవునని సెలవిచ్చెను. ఆమాట లాలకించి సభాసదు లెవ్వరును లేవ వెరిరి గాని యొక పురుషుఁడు మాత్రము లేచెను. మాయలమారి యగు వసంతభట్టను మహారాష్ట్రుఁడు తన యాసనము నుండి లేచి నిర్భయంబుగఁ గరగ మోడ్చి యోలికతో నిట్లనియెను. 'ఓ మహాప్రభూ! ఈవఱకుఁ జాలకాలమునుండి తమవద్ద సేవఁజేసినవాఁడను. నేనింకఁ దమవద్దనుండఁజాలను. ప్రభువారి క్రూరస్వభావమును

జూడ నాకిం దుండుట కష్టముగ నున్నది. నాకు సెలవొసంగుఁడు' అని మహారాష్ట్రుఁడాడినతోడనే పండ్లు పటపటఁ గొఱుకుచుఁ దురాత్మ! మా కొలువు నీకు భారముగ నుండినఁ బోఁదగును కాని యిట్టి కాఱుకూఁతలుఁ గూయ నేల? మా ప్రతిపక్షులు నిర్భయముగఁ గొలువు విడిచి పోవచ్చునని మేమభయహస్తమిచ్చి యుండుటచే నిట్టి కాఱు లఱచియును బ్రాణములతోఁ బోఁగలిగితివి పొమ్ము' అని చక్రవర్తి 'యీతఁడు మాకిదివఱకుఁ జేసిన సేవఁ బట్టి వధియింపక విడిచినాము. వెంటనే యీతనిఁ దీసికొనిపోయి కారాగృహమున బంధింపుఁడు' అని భటుల నాజ్ఞాపింప వారట్లు చేసిరి. ఇట్లు రాజస్థానమందు మహాక్రోధము బ్రకటించి చక్రవర్తి దర్బారు చాలించెను. అంతటను మతవాదములు కరిగిరి. నాజరుజంగు తండ్రి మహాక్షాంతుఁడను మునిఁగి, తనకు మారుని వెంటఁబెట్టుకొని యారాత్రి చక్రవర్తి దర్శనము చేసి యుచితసత్కారమునొంది వేఁడుకొనఁగా చక్రవర్తి దండయాత్రతోఁ దనసైన్యముతోఁ గూడ నాజరుజంగు వచ్చుటకు మాత్రము సెలవొసంగెను. అంతటితోఁ దృప్తినొందని నాజరుజంగుఁ దద్రశియు నింటికిం జనిరి. మఱునాఁడు సూర్యోదయకాలమున ఢిల్లీనగరమునందు వసంతభట్టు చెఱసాల నుండి పాఱిపోయెనని యొకవాడుక ప్రబలెను. అట్టి సాహసకృత్యము సలిపినవాఁ డెన్నఁడుఁ గని విని యెఱుఁగమని జనులు పరిపరివిధములఁ జెప్పుకొన సాగిరి. కారాగృహాధికారి భయముచే వడఁకుచు వచ్చి పాదుషా పాదములపైఁబడి యేడ్చుచు నావార్తఁ దెలిపి క్షమియింప వేఁడుకొనెను. చక్రవర్తియు నాశ్చర్యమునొంది యాతనికి నభయమిచ్చి, వసంతభట్టును బట్టి తెచ్చినవారికి నూఱువరహాలు బహుమానముగ నిచ్చెదమని పట్టణముఁ జాటఁ బంచి, యతనిని వెదకుటకై యనేకులను బంపెను.

అక్కడ నట్లు నారాయణసింగు చెఱలో నుండఁబడిన రాత్రి వర్ణింప నలవిగాని మహాదుఃఖము నంది తెల్లవాఱినదాఁక నిద్ర లేక తనకు సంభవించిన మహాపదలంగూర్చి మనుమరాలి సంగతి యేమయ్యెనో యని యెక్కుడు సంతాపము నొంద నారంభించెను. మఱునాఁ డుదయ

మున హేమలత యెచ్చటను గనఁబడ లేదని తెలిసినప్పుడామె మృతి నొంది యుండు నని నిశ్చయించుకొని యతఁడు కంటికి నేలకు నేక ధారగ నేడ్చుచు ననుమననుము మూర్ఛిల్లి యామూర్ఛలో 'హేమలతా! మందు నంచితే మన్త్రి కలవరించుచుఁ గలఁత నిద్రగలిగినప్పుడు మనుమగాలి పై దుస్స్వప్నములఁ గనుచు, లేచి విలపించుచు, మూలఁ గుపగనుండు నన్నప్పుడు 'అమ్మా! హేమలత చిన్నతనమునుండియుఁ దల్లిదండ్రులులేని పసిపిల్లను నిన్నుఁ బెంచి నేను నేలపాలు చేసినాను. అమ్మా! నీవేనూతిలోఁ బడి చచ్చినావు! నాకడుపు మీఁద తలపెట్టికొని నీవిఁక నెప్పుడును నిద్రపోవు గదా. కథలను జెప్పుమనినన్నెఁక రాత్రి బలవంతపెట్టవారెవరు? అయ్యయ్యో! ఆనాఁటి రాత్రియే మనకుఁ గడెసారి కాలమాయెను' అని పరిపరివిధముల హేమలత చేసిన చేష్టలను నామె ముద్దుమాటలను, దియ్యనిపాటలను, దలఁచి తలఁచి విలపించుచుండెను. ఆమఱునాఁటి మధ్యాహ్నమునకు గోపి దశాస్త్రి భోజనమును దెచ్చి పెట్టెను. ఈపరికారమొక వారముగతించునప్పటికి ఖాను పల్లెకిఁ బోవలసి వచ్చెను. ఖాను స్థానమునందంతకంటెఁ గఠోరుఁడొకఁడు నియమింపఁబడెను అతఁడు ఖానుచేతిక్రింద నున్నచిన్న యుద్యోగస్థుఁడే యైనను, నధికారి యైనతోడనే గర్వముగలవాఁడై జనసామాన్యముతో మాటలాడుట తన గౌరవమునకుఁ దగనిదనియుఁ దనతో సమానులు లేరనియు దురభిప్రాయమునొంది తనకంటెను కటిఖానే గనసంతుం డని జను లనుకొను నట్లు ప్రవర్తించుచుండెను. అతఁ డాయుద్యోగమునకు వచ్చిన నాల్గుదినములకుఁ జెఱసాల పరీక్ష చేసి నారాయణసింగును మొలఁపి జూచి 'నారాయణసింగు బ్రాహ్మణులు తెచ్చి యిచ్చిన భోజనమును దినఁగూడదు. ఇచ్చట మహమ్మదీయులు వండిన యన్నమును దినవలయు' నని యాజ్ఞనొసంగెను. ఈయుత్తరువు వలన మహమ్మదీయుఁ డగుతనకు బాధ లేకపోయినను పరమతసహనము గలవాఁడగుటచే మౌలవి నారాయణసింగు స్థితికి మిగుల దుఃఖింప నారంభించెను. మఱునాఁడు మధ్యాహ్నము తుంకలి ద్రబ్బన్నమునందే

చిప్పలో వైచి తెచ్చి నారాయణసింగునకు భుజింపుమనిరిగాని యాతఁడు తినక నుపవాసములు చేయుచుండఁగా నతనికిఁ బ్రాణాపాయము వచ్చిన యెడలఁ జక్రవర్తిచేఁ దనకు మాట వచ్చునని భయపడి యింకొకస్త్రీ యనుకారి యాతని కెప్పటియట్లు బ్రాహ్మణు లన్నము పెట్టవచ్చునని యుత్తరువు చేసెను. వారాప్రకారముగాఁ జేయుచుండిరి. ఈసాహేబు మతవిషయమై పట్టుదలగలవాఁడు. మహమ్మదీయులెట్టి గిహాంషిని గారాగృహమునుండి విడువు మని సాహేబును బలవంతపెట్టసాగిరి. వారిప్రోత్సాహములకును స్తోత్రములకును సాహేబు మిక్కిలి యుప్పొంగి యొకనాఁడు చక్రవర్తియొద్దనుండి తనకుత్తరువు వచ్చెనని మాలవిని విడుదల చేసెను. తోడివారిని విడిచి తన్ను బాధించుట నారాయణసింగునకుఁ గష్టముగ నుండుటచే మాఱుగ మాలవి స్వేచ్ఛగానున్న పక్షమునఁ దన విషయమై పనిచేసి తనకు బంధవిమోచనఁ గలిగించునని సింగు సంతోషించుచుండెను. మాలవియు విడువఁబడినతోడనే తనమువలి నెచ్చెలికి సాయము చేయుదునని వాగ్దానముచేసి తద్విషయమయి ప్రయత్నము చేయుచుండెను.

ఎనిమిదవ ప్రకరణము.

ఉత్తరహిందూస్థానమందలి క్షత్రియకుటుంబములలో రాజస్థానములోనివారు రాజ్యము నేలుకుటుంబమే ముఖ్యమైనది. పరాక్రమము తోడను సత్కార్యములతోడను నగ్రగణ్యమై యొప్పెను. మహమ్మదుఘోరీ హిందూదేశముపై దండెత్తి వచ్చి యాకాలమున నుత్తరహిందూస్థానమునం దుండెడిరాజులనెల్ల స్వదేశములనుండి పాఱఁదోలెను. అప్పుడు రాజ్యభ్రష్టులైన రాజకులశిఖామణు లందఱును దద్దేశమున స్వతంత్రరాజ్యముల నేర్పఱచుకొని వసించుటచేసి యాదేశమునకు రాజస్థానమను పేరు కలిగెను. ఆరాజస్థానమునం దనేకరాజపుత్రకుటుంబము లున్నను వానిలో ఉదయపూరుకుటుంబము నేఁటికిని గౌరవమునందు నెల్లింటి

స్థితికిఁ దీసిపోకయున్నది. మీవారు రాజ్యమునకుఁ జిత్తూరు రాజధానియై యుండెను. ఆకాలమునందు రాజస్థానమునఁ జిత్తూరునకు సమానమైన పట్టణ మేదియు నందును లేదు. చిత్తూరు రాజవంశము శ్రీరాముని ద్వితీయపుత్రుఁ డగు కుశమహారాజు సంతతి యని చెప్పుదురు. అందు చేత సూర్యవంశజు లనియు రాజపుత్రదీపకు లనియు వారిని రాజు లందఱు గణించుదురు. పరాక్రమమునందును సత్కులప్రసూతియం దును సద్గుణవైభవమునందును రాజస్థానమందలి తక్కిన రాజులు చిత్తూరు రాజులకుఁ దీసిపోవుటం జేసి వారందఱుఁ జాలకాలమునుండి చిత్తూరు కుటుంబగౌరవము నెఱింగి యారాజులను దమకు సార్వభౌములుగ నేర్పఱచుకొని వారి యాజ్ఞలకు బద్ధులై యుండెడివారు. శత్రురాజులు, రాజస్థానము పై దండెత్తినప్పుడు చిత్తూరు రాజునకుఁ దక్కిన వా రందఱు నొకకట్టుగ వచ్చి సాహాయ్యము జేయు చుండుటయుఁ గలదు. మనము వర్ణించుకాలమునఁ జిత్తూరునను మహారాజు లక్ష్మణసింగను నొక బాలుఁడు, చిన్నతనమునందె మాతాపితృ పరలోకగతుఁ డగుటచే నాతనిపినతండ్రియు శౌర్యశిఖామణియు సింహపరాక్రముఁడు నగు భీమసింగుమహారాజ లక్ష్మణసింగునకు సంరక్షకుఁ డయి రాజ్యపరిపాలన మొనర్చుచుండెను. అతఁడు యుద్ధమునం దెంతి శౌర్యవంతుఁడో రాజకార్యములయం దంత నిపుణుఁడు. అతనికి రణరంగమున నెంత సాహసమో న్యాయపరిపాలనమునం దంత శాంతమునుండెను. లక్ష్మణసింగప్పటికిఁ బదునాలుగేండ్ల ప్రాయము గలకుమారుఁడైనను శౌర్యసద్గుణములచే మిగుల వృద్ధుఁడై యుండెను. రాజస్థానము పై ఢిల్లీచక్రవర్తి యగు నల్లాయుద్దీను దండెత్తునని భీమసింగు విని చక్రవర్తి సమ్ముఖమునకు మదనసింగును రాయబారిగ నంపెను. చిత్తూరుసేనానాయకుఁ డగు ప్రతాపసింగునకు మదనసింగన్న కుమారుఁడు. అతఁడు బాలుఁడయ్యు దృఢ రాజభక్తియుక్తుఁడు విమలగుణసంపన్నుఁడు నగుటచే మహారాజున కాంతరంగికుఁడై రాజకీయవ్యవహారములయందుఁ గొంతభారమువహించి పాటుపడు

చుండెను. అందుచేత నాతఁడు చక్రవర్తికడకు నంపఁబడి పాలిగ్రామము విడుచునంతవఱకును జరిగినవృత్తాంతమును మీ రందఱెఱుఁగుదురు. చిత్తూరునుండి రాయబారిగ నేగినమదనసింగు దర్బారునందుఁ గడుచమత్కారముగ సంచరించుటచేఁ జక్రవర్తి యాతని నెక్కుడుగౌరవముతో నాదరించెను. కాని కార్యములయం దాతనితోఁ గపటము విడిచి మాటలాడ లేదు. చిత్తూరుపై దండయాత్ర జరుపుటకుఁ దనకిష్టము లే దనియు, నెట్టికారణముగూడ లే దనియు రాజపుత్రులతో నత్యంతమైత్రి నుండుటఁ దనమనోరథ మనియుఁ జక్రవర్తి యాతనితోఁ బలికి యతనిని సబహుమానముగ దేశమున కంపెను. మదనసింగు చిత్తూరునకు వచ్చిననాఁడె తనసందేశార్థమును భీమసింగుమహారాజునకు విశదముగఁ దెల్పెను. అంతట మహారాజును దక్కిన యుద్యోగస్థులును సంతోషముఁ జెంది మదనసింగును స్తోత్రము జేసిరి. మదనసింగింటికి వచ్చినతోడనే కనపినతల్లియగుసువర్ణబాయికి నమస్కరించి యామె యాశీర్వచనముల నంది యనేకాంశములఁగూర్చి యామెతో ముచ్చటించెను. మాటలాడునప్పుడు పరధ్యానముచేతఁ దడబడుచుండుటయు నారాత్రి నిద్రలేక నటునిటు విహరించుటయు సువర్ణబాయిచూచి యతఁడు మోహపరవశుఁడైయుండెనని కనిపెట్టెను. మఱునాఁడుదయమున మదనసింగుతోఁగూడఁ బ్రయాణము జేసినకృష్ణసింగనుసేవకునిఁ దత్కారణమడుగ నాతఁడు, హేమలతసమాచారమును, నామె యందాతనిచిత్తము దగులుటయు సమగ్రముగా విన్నవించెను. సువర్ణబాయి యుత్తమకులస్థురా లగుటచే హేమలతవంటిబీదకన్యను దనకుమారునకు భార్యగా గ్రహించుట కిష్టపడక తనభర్తయగుప్రతాపసింగునకావార్త నెఱుఁగించి యతఁడును దనతో నేకీభవించునట్లు చేసెను. మదనసింగు రెండుసంవత్సరములప్రాయముగ గలవాఁడై నపుడు తండ్రి మాధవసింగు మహాయుద్ధమున మృతుఁడయ్యెను. మృతినొందినభర్తకళేబరముతో నాతనిభార్యయు మదనసింగుతల్లియు నగుమోహినీబాయి వ్రటి

వాడుకప్రకారము సహగమనము జేసెను. సువర్ణబాయికి బిడ్డలు లే
రు గనుక భావఋణమాండగు మదనసింగును పెంచికొని యామె క
డగారమున జూచుకొనుచుండెను. ప్రతాపసింగునకు మాధవసింగు
దమ్ముండగుటచే నాతనికే నానాయకత్వమిచ్చి ఉత్తూరుప్రభువులీత
నిగౌరవించిరి. ఆనాటనుండియు సువర్ణనుదనతల్లిగను బ్రతాపసింగును
దండ్రిగను నెంచికొని మదనసింగు తల్లిదండ్రుల మఱచి సుగుణసం
పత్తిగలవాడై తండ్రికిని గుటుంబమునకును గీర్తి దెచ్చుచుండెను
మదనసింగు ఉత్తూరు ప్రవేశించి హేమలతానారాయణసింగులను
మఱచక యొకదినమున మహారాజొంటిగ నున్నప్పుడు పాలిగ్రామ
మున నొక కష్టములతోఁ గాలము బుచ్చుచున్న వృద్ధుని వానిభ
మరాలిని రాజస్థానమునకుఁ బిలిపింపవలయు నని చెప్పి యా
మలఁ బ్రార్థించెను. దయాళుండగు భీమసింగు వారల పై
విని విచారించి చక్రవర్తికిని దయను జరుగుచున్న సందే
గిని తరువాతఁ గొన్నాళ్ళకు వారిని రాయింపనగు నని
నసింగును సంతోషపెట్టెను. మదనసింగునకు హేమ
రాకయు నానాఁటికి దృఢమగుచుండ నామె యెంతద
ను సింగుహృదయ మామె సమీపముననే యుండెన
సింగు మదనాగ్నిచే వేగుచు నాగతానాగతవేది య
క్కాచిదానందయోగిదర్శనముఁ జేయఁగోరి యొకనా
రామదేవుని మఠమున కరిగి యోగిని దర్శించి నమస్కా
తండు గనుసన్నఁ జేయ నొకచోటఁ గూర్చుండి యిత
జవ్వనమందే యోగాశ్రమస్వీకార మేలచేసెనో య
చుండెను. చిదానందయోగి సామాన్యావతార మని
కొనుట కలదు. మదనసింగు ముఖవిలాసము జూచి యా
మీఁద వచ్చినాఁ డని తెలిసికొని యోగి 'బాబా! ఏమి
నావు?' అని యడిగెను.

మద — స్వామీ! మీదర్శనము నకే వచ్చినాను.

చిదా — నీ వేదో రాడుగవలెనని వచ్చినట్లున్నావు. అడుగ వచ్చును.

మద — అయ్యా! దూరదేశమున నాకాప్తులున్నారు. వారు సుఖులై యున్నారా?

చిదా — వారు తురకలా? హిందువులా? ఏజాతివారు?

మద — హిందువులు. మారాజపుత్రులు.

ఇట్లు మదనసింగు చెప్పినతోడనే కొంచెమాలోచించి చిదానందయోగి పైకిఁ జూచి స్ఫటికాక్షసూత్రమును ద్రిప్పి సంచిలోనుం యొక తాటియాకుల గ్రంథమును దీసి యొక చిన్నపుల్లతో నూఁ గాజు లోపుస్తకముపయిఁ గొట్టి గ్రంథమును విప్పి యేదియో యోగి యిట్లనియె. 'బాబా నీవడిగినప్రశ్న రామదేవునను నే నాకుఁ బూర్ణముగఁ దెలిసినది. నీ వడిగినవారిలో మనస చున్నాఁడు. పద్మనాభేంద్రకన్య యొక తెయుఁ గలదు. వా కలో నున్నారు. ఆమె యతనివద్ద లేదు. పరదేశమందు ంతలోఁ గష్టము తొలఁగునట్లు తోఁచదు.' అని చెప్ప కు మఖవికాసము గాగెను. తరువాత యోగివద్ద సెలవు కొండింటికిఁ గ్రి యూఁడిన మన్నమును ముట్టక విచారగ్ర డెను. రాత్రి జామెంతరువాత మదనసింగు మంచముపై నుండఁ గృష్ణసింగు వచ్చి యాతనితో 'అయ్యా! మహా మొక్కసారి రమ్మని వర్తమానము పంపినారు. వీనిలో డున్నాఁడు' అని నమ్రతతో విన్నవించుటయు వెంటనే మ ల్లిదండ్రులకావార్తఁ జెప్పి రాజసమ్ముఖమున కరుగుటకుఁ ంకారము లధరించి యశ్వారోహణముఁ జేసితిన్నగఁ గోట పుత్రభటులు కావలియున్న యనేకద్వారములు గడచి మోతీ వేశించి గుఱ్ఱముదిగి మహారాజు కూర్చుండియున్న గదిలోనికిఁ

బోయిత నదేలిక యెదుట లుచుండెను. భీమసింగు తనిజూచి 'కుమారా! ఇచ్చట గూర్చుండు' మని చెప్పి పీఠమును జూపెను. ఆగదిలో నొక యున్నతాసనమున భీమసింగు కూర్చుండి యుండగా లక్ష్మణసింగును బల్లకును గూర్చుండి పినతండ్రివైపు చూచుచుండెను. వారికెదుట నెఱ్ఱ వస్త్రములు గట్టుకొని నిలువంబడి యున్న యొక పురుషుని జూపి 'కుమారా! ఈతడొక విచిత్రవృత్తాంతమును జెప్పుచున్నాడు నీవు దానిని విని కార్యాంశము నాలోచింపుము' అని మహారాజు మదనసింగుతో జెప్పి యెదుట నున్న యాపురుషుని వంక జూడ నతడు 'మహారాజా! నేను మహారాష్ట్రదేశస్థుడను. బ్రాహ్మణుడను. నాపేరు వసంతభట్టు. నేనివఱకును శిల్లిచక్రవర్తియగు నల్లాయుద్దీను కొలువులో నుంటిని. కాని యతని దౌర్జన్యమును దురాచారమును జూచి సహింపలేక నాతని కొలువు విడిచి వచ్చినాను. గోవులను జంపు పచ్చితురకల దగ్గఱ నింతకాలము కొలువు సలిపిన పాపము నా కాశీవిశ్వేశ్వరుడు క్షమించును గాక! స్వదేశీయులును వేదశాస్త్రసంరక్షకులు నగు మీకు కొలువు సేయవలయునని మీ పాదముల చెంత జేరినాడను' అని విన్నవించిన యాకథ విని మదనసింగు మహారాజునకభిముఖుడై 'స్వామీ! ఈతని చరిత్రము నాకు సందేహాస్పదముగనున్నది. దేవర వారును యోజింపవలె' ననెను. ఆమాటలువిని భీమసింగుతో 'దేవా! ఈబాలుని మాటలు నమ్మి నా పై ననుమానపడబోకుడు. నేను జేయబోయెడి యుపకారము ముందుముందు నాకార్యము లవలన నే మీకు బోధపడును. అల్లాయుద్దీనుయొక్క గుట్టుమట్టు నదగ్గఱ నున్నందున నేను మీరనాయాసముగ జక్రవర్తి నిగెలుచునట్లుచేయగలను' అని మహారాష్ట్రుడు పలుక భీమసింగునచ్చిలుండగుటచేననుమానపడక, వానికి నెలకు పదివరహాలు జీతమేర్పఱచి యుద్యోగమిచ్చెను. మహారాష్ట్రుని చమత్కారసంభాషణమున బాలుడైన లక్ష్మణసింగు వాని

మొదల ననురాగము గలిగియుండెను. మదనసింగు కేలనో కాని వసంతభట్టు చూపులును, రూపును జూచినతనుక నాతనియం దవిశ్వాసము కలిగెను. కాని తనయేలిక నాతని నాదరించుటచే దానును గౌరవముతో నాతనిఁ జూచుచుండెను. అందఱును సంభాషణ చాలించిన తరువాత లక్ష్మణసింగుమహారాష్ట్రునిఁ జూచి 'అల్లాయుద్దీనుమా దేశముపై దండెత్తునా' యని యడిగెను. వసంతభట్టు కొంచెము యోజించి 'స్వామీ! తమదేశముపైఁ జక్రవర్తి దండు వెడలఁడు. అతనికి రాజపుత్రుల పేరు విన్నఁ గడు భయము' అని పలికె. వసంతభట్టుమాటలను మహారాజును లక్ష్మణసింగును విశ్వసించిరి. మదనసింగు వానియెడ దృఢవిశ్వాస ముంచలేదు. కాని కేవలమునసమ్మతి పోలేక ఆసంభాషణము ముగిసినపిమ్మట భీమసింగు మదనసింగుప్రముఖులకు సెలవొసంగెను. ఆనాఁటి మొదలు కుమారుఁడయిన లక్ష్మణసింగుమహారాజునకు వసంతభట్టు ప్రాణమిత్రుఁ డయ్యెను. భీమసింగున కతఁడాంతరంగికుఁడై యుండి సర్వకాలములయందు నాలోచనము జెప్పుచుఁ బ్రభుసమ్మానముచే జనులకును గౌరవపాత్రుఁడై యుండెను. అదియట్లుండ మదనసింగు త్రికాలవేది యగుచిదానందయోగి మఠమున కనేక పర్యాయము లరిగి వేదాంతవిషయములను రాజకీయవ్యవహారములను ముచ్చటించుచుండుటచే యోగికిని మదనసింగునకును స్నేహ మయ్యెను. అందుచేత మహారాజునకుఁ గూడ యోగిని రెండుసారు లాతఁడు చూపి వారి కాతనియందు గౌరవము కుదురునట్లు చేసెను. యోగి రాజపుత్రులయం దత్యంతాభిమానమును మహమ్మదీయుల యం దసూయయు మెండుగఁ జూపుచు, మదనసింగునకు నురాణాకును ఢిల్లీవిషయవర్తమానముల నెట్లో తెప్పించి యనుదినమును దెలియఁజేయుచు వచ్చెను. అందుచేత యోగితోఁ బలుమారు రాజులర్ధరాత్రములం దాలస్యములు మాటాడుచు వచ్చిరి. ఇట్లు నాలుగుమాసములు గడచెను.

తొమ్మిదవప్రకరణము.

ఒకనాఁటిరాత్రి దీపములు పెట్టిన నాలుగుగడియలకు మదనసింగును ప్రతాపసింగును గూర్చుండి రాజకీయవ్యవహారములు ముచ్చటించి కొనుచుండిరి. ఆసమయమున వ్రేలాడుచున్నజడలతోడను శరీరము నిండ నలఁదుకొన్నభస్మముతోడను తెల్లమచ్చలు గలకృష్ణాజినముతోడను మెల్లమెల్లఁగాఁ జిదానందయోగి వచ్చి వారికెదుట నిలిచెను. అతఁడు తఱుచుగా రాత్రులయందుఁ బ్రతాపసింగుగృహమునకు వచ్చుట కలదు. కాఁబట్టి యాతఁడు దెంచినకార్యము నెఱిఁగి ప్రతాపసింగు వెంటనే లోనికిఁ జనెను. మదనసింగు లేచి 'నమోనారాయణ! బావాజీ!' యని నమస్కరించి యాతనిం దోడ్కొని గదిలోనికిఁ బోయి వచ్చినకార్యమేమని యడుగ, యోగియిట్లనియె. 'బాబా! నీవు రాజభక్తి గలరజపుత్రులలో నగ్రగణ్యుఁడవు. రాజునిమిత్తము ప్రాణములనైన ధారవోయఁ గలసాహసికుఁడవు గనుక నేను నీనిమిత్తము వచ్చితిని. ఈరాత్రి చిత్తూరునగరమునందు నేను ముందుగా మీతోఁ జెప్పఁదగని ఘోరకృత్యములు జరుగఁదలఁచి యున్నవి. మన మీరాత్రి యేమాత్రము నశ్రద్ధచేసినను నాజన్మాంతము విచారింప వలసి వచ్చును. తెల్లవాఱునదాఁక నీవు నాతో నుండుము' అని యోగి పలుక మదనసింగుశరీరము వడఁక నారంభించెను. యోగి యాతనిపైఁ జేయి వైచి 'నాయనా! భయపడకు. నే నుండఁగ నీనగరమున కాపద కలుగదు. నీవు వచ్చునప్పుడు యుద్ధములయందు నీహస్తము నలంకరించు ఖడ్గమును దీసికొనిరమ్ము. నీవు నీరాజపుత్రవేషమును మార్చి బ్రాహ్మణ వేషమును ధరించి జామునరాత్రి యైనతరువాత యోగానందమఠము దగ్గఱ నన్నుఁ గలిసికొనుము. 'జయక్షీరసాగరశయన' యని నీవు పలికిన వెంటనే నేను నిన్నానవాలు పట్టెదను. నేనుమఱొకరితోమాటలాడను

చుండినయెడ నీవు నాకడకు రావద్దు. ఈరాత్రి నీరాజ్యమును నీదేశ మును నీవు గాపాడికొందువు' అని యోగి చెప్పి వెడలి పోయెను. అతని సాగనంపి రెండుజాములపయిన మదనసింగు వానిమాటలసారాంశమేమై యుండునా యని యోచించెను గాని తెలియరాలేదు. అంతఁడులోనికిం జని ప్రతాపసింగును జూచి యోగికిని దనకును జరిగిన సంభాషణమును సవిస్తరముగఁ దెలియఁజేయ నాతఁడు విస్మయమునొందికుమారునితో నాయనా! నీ వాలస్యమును జేయక త్వరగ నరుగుము. యోగిమాటల యంతరార్థము విస్తారముగ నున్న దని నేనూహించెదను. అతఁడు మన రాజ్యముపై మిగులభక్తిఁ గలవాఁడగుటచేఁ గారణాంతరమున యోగి గా నున్నట్లు లగపడునుగాని నిజముగా యోగికాఁడని నాయభిప్రాయ ము. త్వరగా నీవుబ్రాహ్మణవేషమువైచికొనుము. అనియాతనికుత్సా హజనకము లగు మాటలఁ జెప్పెను. మదనసింగుతత్క్షణమే లోనికిఁబోయి తనరాజచిహ్నముల నెల్లఁ దీసివైచి మొగమునిండ బూదిఁబులిమికొని చిన్న యంగవస్త్రమును గట్టికొని చేతితో నొకచెంబును భుజముపై నొకదర్భాసనమును సంతరించి తండ్రియెదుటికివచ్చినమస్కరించెను. అంతటఁ బ్రతాపసింగు కుమారునిఁ జూచి, నాయనా! నిజముగ బ్రాహ్మణునివలె నున్నావు' అనిలోపలకత్తియమర్పఁబడిన చేతికఱ్ఱ నతని కిచ్చెను. అది గైకొని మదనసింగు పోవుచుండఁగా నర్ధరాత్రి మునందు దుర్జనసంచారము లగువీథుల కొంటరిగఁ దనకుమారుఁడు పో గుట కిష్టములేక ప్రతాపసింగు తత్సహాయముగ నిద్రించుచున్న కృష్ణ సింగును లేపి, నిద్రమత్తునను గంజాయిమత్తుతోడుగఁ దూలుచున్న వానిని వెంట నంపెను. అపుడు వారిరువురును గృహమును విడిచి పోవు నపుడు ప్రతాపసింగు, నాయనా' కడుజాగ్రత్త. శత్రువు లనేకులుందు రు. నీకపాయమేదైన నుండు నేని కృష్ణసింగును నావద్దకుఁబంపిన నేను వెంటనే తగుబలముతో నీసహాయార్థము వచ్చెదను' అని చెప్పి వారల

నంపెను. వారరిగిన వెనుక ప్రతాపసింగు తనశిబిర మింట నున్నను మనస్సు కుమారునిమీఁదికే పోఁగా, నానాఁటిసంగతులెల్ల మదిలో నూహించుకొనుచుఁ జిత్తూరు రాజ్యక్షేమమును గూర్చి భయపడుచుఁ బురమునఁ గుట్రలు జరగుచున్నవని విచారించుచు నడుమనడుమ, ఓ భగవంతుఁడా అతిపురాతనమైన చిత్తూరు రాజ్యమున కాపద రాకుండఁ జేయుము. ఆవశ్యకమైనచో నాప్రాణములనైన నిచ్చెదను. నాకుఱ్ఱ వానిని సుఖముగ నింటికిఁ దెమ్ము' అని ప్రార్థించుచు నిద్రరాక పలు మాఱులు పీఠితలుపులు దెఱచి చూచుచు, నారాత్రి కలవలపడు చుండెను. అట్లు మదనసింగును కృష్ణసింగునుబయలుదేఱి పదినిమిష ములలో రాజవీథికిఁ జనిరి. గంజాయిమత్తుపూర్ణముగఁ గృష్ణసింగును విడువనందున వడచుచునే యతఁడు కునుకుపాట్లు పడుచు యజమా నుఁడు వచ్చి వీఁపుమీఁదఁదట్టగా మేల్కొని వడివడిఁ బరుగెత్తుచు నతనివెంట వచ్చుచుండెను. వారు రాజవీథిమధ్యమునకువచ్చునప్పటి కిజాము రాత్రియయ్యెను. అది వెన్నెలగలదినము గావున నంధ కారము నగరమునందు నావరించెను గాని గగనమండలమునందు వజ్ర ములవలెఁ దళతళ మెఱయుచున్న నక్షత్రకోట్లు కాంచెను వెలుతురు నిచ్చుచుండెను. పట్టణమెల్ల మాటుమడుఁగుటచే మనుష్యసంచార మంతగా లేకపోయినను చలువవస్త్రములఁ గట్టుకొని యత్తరు మొద లగుసుగంధద్రవ్యములను గమ్మప్పూదావులను దమరాకను దెలియఁ జేయఁ దాంబూలములను నమలుచు వేశ్యాంగనాగృహముల నలంకరింప బోవురసికశిఖామణులు మాత్రము కొందఱందందు వారికగపడుచు వచ్చిరి. అక్కడక్కడరెండుమూఁడుమిఠాయిదుకాణములునొకటి రెండు తమలపాకులదుకాణములునుదక్క తక్కినబజారులెల్ల మూయ బడియుండెను. మెల్లమెల్లఁగ నడచి రాజవీథిని దాఁటి ప్రక్కసందుల లోనుండి కొంతదూరముపోయి, మదనసింగు తనకు యోగిచెప్పిన

గుర్తులనుబట్టి చూవీథినున్న చిన్నమఠమును జేరి కృష్ణసింగును వీథిలో నుండ నియమించి తాను లోనికిం బోయెను. అతఁడు మఠముఁ బ్రవేశించునప్పటికిఁ జిదానంద యోగి యెవరితోనో రహస్యములు మాటలాడుచుండుటంబట్టి మదనసింగు వెంటనే యోగిదగ్గఱ కరుగక యొక యరుగుమీఁదఁ గూర్చుండి వారి సంభాషణము వినుచుండెను.

చిదా — ఏమి రా! దామోదరా! ఢిల్లీ వార్త లేమి?

దామో — స్వామీ! చక్రవర్తి దండయాత్రమాట నిజము. ప్రయాణసన్నాహము జరుగుచున్నది. మురళీధరదాసు మఠములో మనవాండ్రందఱు నెప్పటివర్తమానముల నప్పుడు తెలిసికొనుచున్నారు.

చిదా — అట్లయిన నీవు పో. (అని వాని నంపి) ఓరీ సదాశివా! ఇటు రా.

సదా — మహాప్రభూ! ఆపిల్ల మీరు చెప్పినచోట సుఖముగ నున్నది. నేను జూచి మాటలాడి వచ్చినాను. ముసలివాఁడు పాండే యున్నాఁడు.

చిదా — గంజాయిదుకాణమునకు వెళ్ళినావా? అందలి విశేషము లేమి!

సదా — ఆసంగతి చెప్ప మఱచినాను. రాముఁడు గంజాయి మత్తుచే రహస్యము వెడలఁగ్రక్కినాఁడు. ఈదినమున జరగఁ దలచినదియు మనము విన్నదియు నిజమే.

చిదా — నీవింక పొమ్ము. ఓరీ గంగా! రా రా నీవార్త లేమి?

గంగా — మహారాష్ట్రులు మాలికాఫరుచే నోడింపఁబడిరి. ఆదేశమును గూర్చి మన మింక నాశ పడఁగూడదని మనబావాజీలు చెప్పినారు. గోకులమఠమున గోసాయీ లిచ్చినయుత్తరము లివిగో! (అని యుత్తరము లిచ్చెను.)

ఆయుత్తరముల గ్రహించి చిదానందయోగి వారినందఱ నంపి

తనయెదుట గుండమున వెలుఁగుచున్నయగ్నిహోత్రపుకాంతి నాలేఖలఁ జదువుకొని యేదో పరిశీలించుచుండెను. అప్పుడు మదనసింగు 'జయ్ క్షీరసాగరశయన,' యని యఱచెను. చిదానందయోగి త్వరితగతి లేచి మదనసింగును వాటఁ బెట్టికొని లోపలికి వచ్చి తలుపు గడియవైచెను. కృష్ణసింగు వీథిలో మఱ్ఱిచెట్టుక్రింద పైబట్టఁ బఱచుకొని నిద్రపోవ నారంభించెను. చిదానందయోగి వేషభాషాదులఁ జూచి మదనసింగాశ్చర్యము నొంది కొంతసేపటికి 'స్వామీ! మన మేమి చేయవలయును. దాదాపుగ రెండుజాములరాత్రియైనది' యనెను. యోగి తద్వచనము లాలకించి కొంచెము యోచించి మదనసింగును దగ్గఱగ రమ్మని యిట్లనియె. 'బాబా! నీవాయుధముతో సిద్ధమై వచ్చినావా? ఏదీ! కత్తి యెక్కడ' అన మదనసింగు 'నేనెవరి నైన వధింపవలెనా యేమి? ఎవరిని? ఈవేషమున నున్న మీ రెవ్వరో నాకెఱిఁగింపుఁడు. ఈవిషయమున నన్ను సంతుష్టునిగఁ జేసి రేపటి సెలవునకు బద్ధుఁడను' అని రాజకుమరుఁడు వలుక యోగి వానికుడిచేయిపట్టి 'కుమారా! నా వృత్తాంతమును బూర్ణముగ నీ కెఱిఁగింపరాదు. అయినను నీసందేహనివారణార్థము నేనొక సంగతిఁ జెప్పెదను. శత్రురాజ్యసంరక్షణమునకై నేను నాశక్తిని ధారవోయుచున్నాను. దేశముయొక్క నానాభాగములకు మాఱువేషములతో నరుగుచు నాయావృత్తాంతము లెఱుఁగుచున్నాను. నేను గూడ శౌర్యవంతమైన వంశస్థుఁడనే కాని కారణాంతరమున నీయాశ్రమంబును స్వీకరించితిని. నేను జెప్పినట్లు నీవీరాత్రి నడచికొనిన నా ప్రాణమునైనఁ గోల్పడి నీకాపద రాకుండఁ జేసెదను' అని చెప్ప మదనసింగాశ్చర్యపడి 'మీరు రసపుత్రులా! అట్లయిన నేను దమయాజ్ఞప్రకార మీరాత్రి నిస్సందేహముగ నొనర్చెద' ననెను. ఈవరకే రాత్రి ప్రొద్దుపోయినది. ఇఁక మనపనిమీఁద మన మరుగుదుము. రమ్ము' అని యోగి లేచెను. మదనసింగును లేచి యాతనిని వెంబడింప

నిర్వాహము నడువ నారంభించిరి అప్పుడు సరిగ రెండుజాములరాత్రి యగుటచే నమ్మహానగరవాస్తవ్యులందఱు నిర్భయముగ నిద్రపోవు చుండిరి. వీధులన్నియు నిర్మానుష్యములై యుండెను. ఉత్తమకులస్థు లెవ్వరుఁ బ్రవేశింపఁగూడని పేటలును సందులును గొందులును వారు తిరుగుచుండిరి. అప్పుడు మదనసింగు, అహాహా! ఈవీధులయందర్ధరాత్రముల నరహత్యలు జరిగినను దిక్కు లేదు గదా. ఒంటరిగ నీసందుల నరుగువాఁడు నిరపాయముగఁ జనఁడు' అని తనలోననుకొనుచు గమ్యస్థానమెఱుఁగుచూపుచుఁ జిదానందయోగితోఁ గూడ నరుగుచుండెను.

పదవ ప్రకరణము.

ఆమాఱుమూలసందులలో నొకచోట శిథిలమునొంది చూచు వారలకుఁ జాలిగలిగించునొక పురాతనమందిరముండెను. అది పూర్వము సంపన్నులగుచున్న తద్వంశజులు గాఁపురముండు గృహమే. కాని తద్వంశజులు కుమార్తెల వివాహములకయి చేసిన ఋణములఁ దీర్పలేక సర్వస్వముఁ గోలుపోయి యిల్లువిడిచి దేశాంతరములకరిగి. అప్పటినుండియు నది పాడయి యుండెను. మదనసింగును జిదానందయోగియు నాఁటిరాత్రి యామార్గమునఁ బోవుచు దానికిఁ గొంచెముదూరమున నాలుగుప్రాకుగోడలను జూచిరి. ఆగోడల మధ్య నొకచిన్న పెంకుటిల్లుండెను గాని వీథిలోనుండి చూచినపుడు వారికందు గృహమున్నట్లు కనఁబడదు. ఆయింటికి ద్వారమేవైపుననున్నదో యెవ్వరు నెఱుఁగరు గాని గోడకడుగున నున్న పెద్దకన్నము మనుష్యుఁడు దూరిపోవునంతటి విశాలముగనుండుటఁబట్టి గృహమున కరుగువారందు నుండి దూఱి లోనికరుగుదురు. దీనిఁబట్టి యీగృహము మహాకార్యములకు శరణ్యంబయి

యుండు నని చెప్పనక్కఱ లేకయే మనమూహింపవచ్చును. ఆగృహ సమీపమునకుఁ బోయినతోడనే చిదానందయోగి 'మనకుఁ గావలసినది యీయిల్లే. ఇక్కడ నిలుపుము.' అనిసింగునాపెను. చిదానందయోగి యానములోనుంచి లోనికరిగి, తనకాపదసంభవించునెడ మదనసింగును లోనికి రమ్మని యాతనిని గృహముదగ్గఱ వీధిలో నిలిపెను. అతఁడు లోపలి కరుగనప్పటికి నాయింట నిరువురు పురుషులు మాటలాడుచుండిరి. అందొకఁడు దృఢశరీరము గలదక్షిణహిందూస్థానవాస్తవ్యుఁడు. రెండవవాఁడతిసుకుమారుఁడైన బాలుఁడు. వారిసంభాషణల నాలకింపఁ దలఁచి యోగి తనకడ నున్నకంబళమును గప్పుకొని యా పంచను గూర్చుండి యుచ్ఛ్వాసనిశ్శ్వాసములను వదలక మొదలక యుండెను. అప్పుడం దున్నవా రిట్లు ముచ్చటించిరి.

బాలు—ఏమయ్యా! రెండుజాము లయినది. వారింకను రాలే దేమి?

బ్రాహ్మ—మహారాజా! చిత్తము వారు తప్పక వచ్చెదరు. మదనసింగు మహల నందఱినిగాఢనిర్మూలించుటకుఁ బ్రతిజ్ఞఁ గైకొన్నవాఁడు. మీ రాజవంశమునకు మదనసింగు మిగుల క్షేమముజేయుపట్లగపడునుగాని వాఁడు చక్రవర్తితో మిగుల స్నేహము గలిగి యున్నాఁడు. మిమ్ముఁ జంపి మీశిరస్సును చక్రవర్తికిఁ గానుకగా నంపెదనని వాగ్దానము చేసినాఁడు. అందుచేతనే దుర్గ్రహుఁడయిన మ్లేచ్ఛునివలన నతఁ డట్టిగౌరవము నొందెను. వారునీసమయమునకు వచ్చుచున్నారు. వారుపట్టణమునఁ జేయుకుట్రల నెల్ల మీకు నివేదించుటకే నుండి మిమ్ము నీమాఱుమూలకుఁ దోడ్కొనివచ్చినాఁడను. మీకు భయము రవంతయు లేదు. నాచేతఁ గత్తియున్నదిదిగో —

బాలు—భయము నాకుఁ గాదు. నాజాతిలో నెవ్వరికి లేదు. నాచేతఁ గత్తి యుండఁగా నాకుభయమేల? మదనసింగుమాకింత

ద్రోహము దలఁచునని మే మెన్నఁ డెఱుంగము. వారి నిదివఱకుఁ బట్టుకొని భీమసింగుమహారాజున కప్పగించవలెను.

బ్రహ్మ — మహారాజా! దేవరవారికి నే నుపదేశింపఁదగినదాని కంటె మీ రెక్కువవిషయములనీ రాత్రి చూడఁగలరు. వారుకుట్రలఁ జేయునపుడు సాధారణముగ నిగ్రహమునకు వత్తురు. నేఁ డెంత చేతనో యిటకు రాలేదు. వారు హరిసింగుతోఁటలో నేఁడు కుట్రలు చేయుచుండి యుందురు.

బాలు — మన మక్కడకుఁ ద్వరితముగఁ బోవుదము రమ్ము. తెల్లవారకముం దెట్లయిన నాదురాత్ములఁ బట్టికొందము.

బ్రహ్మ — ఈ నిమిత్తమొక సేవకుఁడు రావలెను. వాఁడు వచ్చినతోడనే మన మాస్థలమున కరుగుదము. నే నావంకఁ బోయి చూచి వచ్చెదను.

అని బాలు నాఁగి కట్టింట నిలిపి బ్రహ్మయ్య సేవకునకు వచ్చుటకు యత్నించుచుండెను. ఆమాటలు నాలకించి చిదానందయోగి తోఁటను నుండి సత్వరముగా బైటికి జని మానసింగును సంబోధించుకొని 'అబ్బాయీ! ఇటురా. లోపలినుండి బ్రహ్మయ్య యీవలకు వచ్చుచున్నాఁడు. వానికి మన మగపడకుండ నీ గోడచాటున నుందము. వాఁ డొకసేవకునితో మాటలాడునట్లు. ఆమాటలఁ గూడ వినెద'మని యాతని దీసికొని పోయెను. లోపలనుండి బ్రహ్మయ్యగారుఁడు బైటకు వచ్చునప్పటికి వారికి కనపడి గజములదూరమున సేవకుఁడైన యానందదాసు వచ్చెను. అతఁడు తనదగ్గఱకు వచ్చినతోడనే బ్రహ్మయ్యగారుఁడు 'ఆనందా! విశేషము లేమి? బండిసిద్ధముచేసినావా?' యనియడిగెను. అంతట నానందుఁ డానందము నొంది 'చిత్తము సర్వము సిద్ధమైయున్నది. మనశంకరుఁడును బండివాఁడునుగూడ నాయుధపాణులై సిద్ధముగ నున్నారు. మీరు తక్షణము వానిని దీసికొని వచ్చుటయే యాలస్య' మని

చెప్పను. ఆమాటలువిని బ్రాహ్మణుఁడమితానందమునొంది యానంద దాసునను సంకేతస్థలమునకంపమరలగ హాస్యగృహమున ప్రవేశించెను. లోపలనుండియున్న చిదానంద యోగియు మదనసింగును వారి సంభాషణల నాలించి తాము ను వారి ననుసరించిపోవుటకు నిశ్చయించిరి. ఆసమయమున యోగి రాజపుత్రుని విలోకించి, కుమారా! ఈ బ్రాహ్మణుఁడు మనకుం బరమశత్రువు. వారనుకొన్న కుఱ్ఱవాఁడు మనకుం బరమాప్తుఁడు. మన ప్రాణముల విడిచియైన బాలుని రక్షించి యీ బ్రాహ్మణుని నెట్లయిన మట్టు పెట్టవలెను. నేను 'జయకాళి' యనునప్పుడీ బ్రాహ్మణు నీ ఖడ్గముతో సంహరింపుము. ఇది హాస్యము తెల్లవారకముందే నీ పనిముగియఁగావలెను' అని చెప్పి రసపుత్రునకుఁ బ్రోత్సాహము నొసఁగెను. బ్రాహ్మణుఁడు లోనికరిగి యా బాలుని వెంటఁబెట్టుకొనివచ్చి తాను దాఁటిన యూరు బైట నున్న మామిడితోఁపు నైపునకుఁ బ్రయాణ మయ్యెను. తమజాడ వారు లక్షింపకుండ యోగియు సింగును వారి ననుసరించుచుండిరి. ఇట్లు కొంతదూరము చనినపిదప గమ్యస్థాన మగు మామిడితోఁపు కట్టడములుఁ గన్పించెను. అంధగార దేవతకు లయమైన యాతోఁటలో ముందుగా బ్రాహ్మణుఁడును బాలుఁడును బ్రవేశించిరి. మన యోగియు శిష్యుఁడును వారి వెనుకనే చనుచుండిరి. ఆతోఁటనడుమ నొకచోట బాలునిఁ గూర్చుండ నియమించి బ్రాహ్మణుఁడు ముందుకు వచ్చి నిహాస్యముగఁ దన సేవకులను జూచి. శ్రీశంకరా. ఓరీ యానందా! తుపాకులు కత్తులు సిద్ధముగా నున్నవా? తుపాకులలో మందుకూరి మీ మీ ప్రయత్నముల నుండుఁడు' అని హెచ్చరించెను. అప్పుడు బద్ధాంజలులై సేవకులు. మహాప్రభూ! సర్వము సిద్ధమైనది. ఢిల్లీనుండి పాండురంగనాథుఁడు సన్యాసి వేషముతోఁ గొన్నియుత్తరములను మీకుఁ దెచ్చి కొద్దవనమునందు బస చేసియున్నాఁడు' అని విన్నవించిరి. ఆపలుకులు యోగి విని సంతోషించెను. బ్రాహ్మణుఁడా సేవకుల వచనములు విని

మనకార్యసాఫల్యము దినము నైనది. ఇంక నత్తరములతోఁ బ్రయో-
జనము లేదు. రేపు చిత్తూరుసంగతులను విని యతఁడే మనకడకు
వచ్చును. మన మాతని దగ్గఱ కరుగనక్కఱలేదు. బండికి గుఱ్ఱములఁ
బన్నుఁడు' అని యాజ్ఞాపించెను. నిశాసంచారమెన్నఁ డెఱుఁగని యా
బాలుఁడు బ్రాహ్మణుని చేష్టలను రహస్యాలోచనములను జూచి
సందేహింప నారంభించి యాయర్ధరాత్రమున నా నిర్జనప్రదేశమున నా
గాఢాంధకారమునం దాబ్రాహ్మణుఁడు సహచరసమేతుఁడై యుండు
టచేఁ దన కెట్టియపాయము నైనఁ జేయఁ గలఁడని భయపడసాగెను.
ఒకవిదేశీయుని మాటలు నమ్మి యంతఃపురములఁ బాసి తానిట్టి యకాల
మున మాఱుమూలలకు వచ్చినందులకు నతఁడు చింతింపఁ జొచ్చెను.
కాని బాలుఁడైనను ధైర్యసంపన్నుఁడగుటచే మనస్థైర్యమును విడువక
తాఁ దలఁచినకార్యమున కెదురు చూచుచుండెను. అంతట బ్రాహ్మ
ణుఁడు బాలకుని సమీపించి 'స్వామీ! వారు తోఁటలోనికి వచ్చినారు.
మేము వారలఁ బట్టికొనియెదము. దురాత్ములవలన నపాయము కలుగ
కుండ మీరీబండిలోఁ గూర్చుండుఁడు' అని చెప్పి శకటమును జూప
భయసందేహములు ద్విగుణములై మనస్సును గలంప బాలుఁడా శకట
మధిరోహించెను. బ్రాహ్మణుఁడు పిమ్మట నానందదాసుని శంకరుని
దూరముగాఁ బిలిచి 'బండివాఁడిగాఁ దోలుఁడు. ఆఱేసిక్రోసులకొక చోట
నంచెబండ్లు కలవు గనుక మన మతివేగముగఁ బోఁగలము. ఈతఁడు
పెంకెతన మధికముగాఁ జేసినఁ బిస్తుతుపాకులతోఁ బేల్చివేయవచ్చును.
గాని ముందుగా నట్టిపని చేయుట సాధ్యమైనంతవఱకుఁ బ్రాణములతో
నీతని ఢిల్లీకిఁ దీసికొనిపోవుఁడు' అని యాదురాత్ములకుత్సాహ మొసఁగి
తానును శకటములో నెక్కెను. ఆసమయమునఁ దనయేలికయవస్థ
యపాయముగ నుంటఁ జూచి గాంభీర్యమును విడిచి తొట్రుపాటుతోఁ
జిదానందయోగి మదనసింగును జూచి 'బాబా! కసి. కసి. నవమున్న

ధనమానుఁ డగు నా బాలుఁడు మాస్వామియు రసపుత్రకులతిలకము నగు శ్రీకుమారలక్ష్మణసింగుమహారాజు గారు. దుర్మార్గుఁ డగు నా బ్రాహ్మణుఁ డాతని నపాయసముద్రమున ముంపఁ దలఁచినాఁడు. కనుక జాగ్రత్తగ నుండుము' అని రహస్యముగఁ జెప్పెను. అర్ధరాత్రమునఁ దన యేలిక నిజాంతఃపురములఁ బాసి పయోముఖవిషకుంభమును బోలు నొక దురాత్ముని విశ్వసించి వచ్చినందుల కాత్మగతమున నొచ్చుకొనుచు నతని కపాయ మగు నేమో యని ముందుకు దుముకఁ జూచుచు దైవమును దూఱుచు మదనసింగు పరిపరివిధముల విచారింపనారంభించెను. ఉదానందయోగి మాత్రము బండిపై దృష్టి నిలిపి ఱెప్పవాల్పక చూచుచుండెను. తనతోఁ గూడ బ్రాహ్మణుఁడును శకటమారోహించినందున బాలుఁడు వానిఁ జూచి నిశ్శంకముగ నిట్లనియె 'నన్నిటకుఁ దెచ్చుటలో నీయభిప్రాయ మేమి? నీవేమైన ద్రోహము చేయఁ దలఁచినావా?' అని యడుగఁగానే బాలుని కంఠముపైఁ జేయివైచి నొక్కిపట్టి 'నిన్ను నేఁ బైసిగఢనగరమునకుఁ గొనిపోవుచున్నాను. అల్లాయుద్దీను నిన్నుఁ దెమ్మని మాకు నాజ్ఞ యిచ్చినాఁడు. నేఁడు నీవు నాచేతఁ జిక్కినావు. నింక నేమి చేయఁగలవు? రాజపుత్రుఁడ వగుదు వేని ధైర్యము జూపి తప్పించుకొని పాఱిపోవ యత్నించితివా నాచేతఁ జచ్చితివని నమ్ముము' అని క్రూరుఁ డగు వసంతభట్టు రెండవచేయి తనవాఁడికత్తివంకఁ బఱపెను. ఆయాపదఁ జూచి వెఱవక రాకొమరుఁడు తన మొలనున్న ఖడ్గము నూడఁబెఱికి హస్తమున ధరించునంతలో మదనసింగు స్వామిప్రాణరక్షణమున కురుదెంచి 'నిలునిలు దురాత్మా' యని తోఁటప్రతిధ్వనులెసఁగ నఱచి బండిమీఁదకు ఱికి మూయఁబడియున్న బండితలుపును గడాలునందప్ప విఱుగఁగొట్టి లోనఁ బ్రవేశించెను. వసంతభట్టు బ్రాహ్మణవేషధారి యగు మదనసింగును గుర్తింపలేక భయకంపితుఁడయి యుండ, మదనసింగు కోపోద్దీపితుఁడై యా

మహారాష్ట్రభటుని బండిలోనుండి యీడ్చి నేలంబడవైచెను. ఆనంద దాసును శంకరుఁడును ఖడ్గపాణులై యున్న యోగినిగూడఁ గాంచి విగత ధైర్యమునఁ దమకుఁ దీసిపోవు బండివానితోఁ గలిసి వెనుకకుఁ దిరిగి చూడక పరుగిడిరి. మదనసింగు మొదట బ్రాహ్మణుఁ బ్రాణముగాపా డఁదలంచెనుగాని దురాత్ముఁడగు నవసంతభట్టు ఖడ్గము దనపై విసరి నందునను, యోగి 'జయకాళీ' యని కేక వైచినందునను మదనసిం గా దెబ్బతప్పించుకొని తన ఖడ్గముతో బ్రాహ్మణాధముని నొక్క వ్రేటున సంహరించెను. తరువాత నర్ధరాత్రమున నీ కలను విశ్వసించి రాఁగూ డని స్థలమునకు వచ్చినందుకు లక్ష్మణసింగును యోగియు మదనసింగును మృదువుగా మందలించి యా రాత్రి యాతని నింటికిఁ జనవల దని మఠ మునకు వెంటఁ బెట్టుకొనిపోయి యతనికి సకలోపచారములఁ జేసిరి. తన ప్రాణము రక్షించిన యా బ్రాహ్మణుఁ డెవ్వఁడో లక్ష్మణసింగు తెలియ గోరెను కాని వారుభయులు గొప్పదర్బారున మా విషయమై మీరె ఱుఁగఁ గలరు గాన మమ్మేమియు నేఁ డడుగవల దని ప్రత్యుత్తర మొసఁగ లక్ష్మణసింగు తన కృతజ్ఞతా సూచకముగ రత్నపుపిడిగల తన కత్తిని మదనసింగునకు బహుమానముగ నొసఁగి యా రాత్రి యట [illegible]లించెను. చిదానందయోగి మదనసింగును వెంటఁ బెట్టుకొని యవశిష్ట మగు కార్యమును సమాప్తము నొందఁ జేయుటకు మరలఁ బ్రయాణమై పోవుచు లక్ష్మణసింగుతో 'మీరు తెల్లవారినతరువాత మా నిమిత్తము వేచి యుండక మీ గృహమునకరుగ వచ్చును. మా సేవకు లీలోపల మీకుఁ గావలసిన యుపచారములు చేయుదురు' అని సెలవు దీసికొని సాగి పోయెను.

పదునొకండవ ప్రకరణము

అట్లు లక్ష్మణసింగును మదనునందు విడిచి మదనసింగు నిదానంద యోగియు నవశిష్ట కార్యములను సమాప్తి నొందించుటకుఁ దమ ప్రయాణమును మరల నారంభించిరి. ఈపర్యాయము చితూరునగరము యొక్క పశ్చిమభాగమునకుఁ బోవలసియుండెను. వారు ప్రయాణమై పోవునప్పటికి రమారమి జామున్నర ప్రొద్దుండెను. అప్పటికి వీధులు నిర్మానుష్యముగ నుండుటచేత నిరువురును మునుపటికంటె వడిగ నడచి యొక్కసందు గడచి కొంత సేపటికి విశాలమైన బౌద్ధమఠము సమీపమునకు వచ్చిరి. రాజస్థానమునం దాకాలమున బౌద్ధమతవ్యాప్తి లేదు గాని తన్మతము భరతఖండమునకెల్లఁ బ్రధానమతమై యుండునప్పుడు చితూరునం దీమఠము నిర్మింపఁబడినది. మనము వ్రాయుకాలమున క దుర్భాగ్యులు నివాసము చేయుటకు లేకున్నను దానిపురాతననామమునానే యది పిలువఁబడుచు వచ్చెను. అందు సన్యాసులును యోగులును ప్రయాణసమయమున నొకటిరెండుదినములుండి పోవుచుందురు. మనకథానాయకుఁడును యోగియు మఠద్వారమునకుఁ జని లోపలఁ బ్రవేశింపఁబోయిరి గాని యొకసేవకుఁడు వారిని గదిమి నిలిపెను. మదనసింగంతట నిలువక సేవకుని నొకచేతితోఁ ద్రోసి యోగితోఁ గూడ గుమ్మము దాటఁగా నాసేవకుఁడు వారి కడ్డముపోయి వారితో నిట్లు మాటాడెను.

సేవ — మీరెవరు? ఈమఠమునందు మీ కేమిపనియున్నది?

మద — ఇక్కడ మాస్నేహితుఁడున్నాఁడు. ఆయన నిమిత్తమై వచ్చినాము.

సేవ — మిమ్మెవరు పంపినారు? ఎవనినిమిత్తము వచ్చినారు?

మద—నీవిక్కడివాఁడవా? విదేశీయుఁడవా? మాఁదామాట చెప్పుము.

సేవ—మా దీగ్రామము కాదు. నేను జ్ఞానానందులవారి శిష్యుఁడను.

మద—జ్ఞానానందులవారి దర్శనమునకే మేము వచ్చినారము.

సేవ—అట్లయిన నర్ధరాత్రమం దేల రావలెను? రేపుపగలు రండు,

చిదా—ఈరాత్రి రమ్మని స్వామి మాకుత్తరవు చేసినాఁడు. నీయసంబద్ధప్రశ్నలతోఁ గాలము పుచ్చక మారాక వారి కెఱిఁగింపుము.

సేవ—అట్లయిన లోపల నున్నారేమో చూచి వచ్చెదను. ఆయన యిట్టిసమయములయందు స్మశానములో జపము చేసికొనుచుందురు గాని యింటిదగ్గఱ నుండరు. ఉన్నట్లయిన మీరాక చెప్పెదను. మీ రెవరు?

చిదా—మమ్ము వసంతభట్టు పంపినాఁడు. అతిరహస్యము లున్నవి.

సేవకుఁ డీమాటల నాలకించి లోపలి కరిగి మఠమునకు వెనుక పక్క గోడకుఁ జేరంగమువలె నున్న నేలకొట్టులోఁ గూర్చుండి యున్న జ్ఞానానందస్వాములవారిం జూచి యీమనుష్యులజాడ దెలుప స్వామి కొంచెము యాలోచించి యాక్రొత్తవారలవిషయమై సమస్తము దెలియఁగోరి తాను మఠమున్న యొకగదిలోఁ బ్రవేశించి తలుపు మూసికొని వీరి నిరువురను దద్వారముదగ్గఱకు రమ్మని వర్తమానము పంపెను. వారట్లు వచ్చి గదిగుమ్మముదగ్గఱ నిలువ జ్ఞానానందులవారు మదనసింగుచిదానందులతో నిట్లు మాటాడిరి:—

జ్ఞానా—అయ్యా! మీ రెవరు? నాతో మీ కేమిపని యున్నది?

మద.—అయ్యా! తమరు మాపైనయమై యనుమానపడవద్దు. మే మన్యులము గాము. తలుపు దీసి మాతో మాటాడుడు.

జ్ఞానా—అట్లయిన నేను మిమ్ము నమ్ముటకొఱ కానవాలు చెప్పుడు.

చిదా—మీపేరు పాండురంగనాథుఁడు కాదా?

జ్ఞానా—(ఆశ్చర్యముతో) అవు నవును.

అని తత్క్షణమే తలుపు దీసి వెలువడెను. అతని పసుపుపచ్చని దీర్ఘకాయము గన్గొనినతోడనే యోగియు సింగును వానిని గపటసన్న్యాసిగ నెఱింగిరి. అంతట వారందఱు నిట్లు సంభాషించిరి.

జ్ఞానా—అయ్యా! మీచరిత్రములను గొంచెము చెప్పి మావసంతభట్టు వృత్తాంతమును దెల్పుఁడు.

చిదా—అయ్యా! వసంతభట్టీనగరమునకు వచ్చినదాదిగ మే మిరువుర మాతని యనుచరులమైయుంటిమి. అతఁడు మాకు నెఱిఁగింపకుండ నీవఱకే కార్యమును జేయలేదు. ఈ రాత్రి లక్ష్మణసింగు నీ జెఱఁబెట్టినాము. అందుకే తమదర్శనమునకు మమ్మాతఁడు వడిగ నంపెను.

ఆపలుకు లాలించి జ్ఞానానందస్వామి యానందముతో 'పట్టుకొన్నారా? పట్టుకొన్నారా? ఆహాహా! ఔరా! వసంతా! ప్రజ్ఞయనగా నీదే ప్రజ్ఞరా. చక్రవర్తివలన మన కగుగౌరవమును నేను వర్ణింపఁజాలను.' అనియత్యుత్కంఠజనితమగు నానందమును బట్టఁజాలక తత్సాధకములగుమాటలాడి 'అతఁ డెక్కడనున్నాఁడు? నన్నేమి చేయుమన్నాఁడు' అని యడిగెను. 'మిమ్మిక్షణమే వెంటఁబెట్టుకొని రమ్మని మాకు సెల విచ్చినాఁడు. జోడుగుఱ్ఱములబండిపై బాలుని నెక్కించి బంధించినాము. మీరువచ్చినవెంటనే ప్రయాణమై పోవచ్చును. చక్రవర్తి వసంతున కిమ్మని తమచేతికిచ్చినయుత్తరములఁగూడఁ దేవలయు ననిమీతో మనవిచేయుమనెను' అని చిదానందయోగి చెప్పెను.

ఆమాటలువిని పాండురంగనాథుఁ డాశ్చర్యమొంది వారు వసంతుని యోగాంతరంగికులని నమ్మెను. మదనసింగును చిదానందయోగి జ్ఞానానందులవారిని ద్వారపెట్టి మననిమిత్తము వారు మామిడితోఁటలోఁ గనిపెట్టుకొని యుందురు. ఇఁక బ్రొద్దెంతో లేదు. తమ రాజ్యము జేసినఁ దెల్లవారునప్పటికిఁబడికొగ్రసుం దూరమయిన సాగిపోలేము. అం పోచ్చరింపజ్ఞానానందులవారు తన పాతాళమందిరమునకరిగి చెఱలోఁ బెట్టి భూమిలోఁ బూడ్చినయుత్తరముల గ్రహించి మన శూరశిఖామణులిరువురుఁ దనవారని భ్రమపడి ప్రయాణమయ్యెను. ఇట్టుకొద్ద మఠమును బాసి వారుముగ్వురును గలిసి పూర్వదిక్కునకభిముఖులై నడువసాగిరి. జ్ఞానానందులవారు చిత్తూరునగరముయొక్క మార్గమును నందులనెఱుంగరుగాని చిదానందయోగి యాతని మార్గముదప్పించి కొంతసంకటమునుండి తిసికొనిపోవుచున్నను వాఁడది గ్రహింపలేక పోయెను. కొంతదూరము వచ్చినతరువాత వారికిట్టి సంభాషణము జరిగెను.

జ్ఞానా — వారిప్పటికి మనుష్యుల తోటనుండి వెడలి పోరుగదా?

చిదా — మనము వెళ్ళిపోవుదాఁక వారక్కడనుండి యుందురేని కదలరు. త్వరగా రండు.

జ్ఞానా — మనము దళము మిక్కిలి సదృష్టవంతులము. మనకుఁ జగన్నివర్తివద్దనుండి మంచిబహుమానములు దొరకఁగలవు. మన మొక్కపనిజేయవలయును. అదిమీరతిరహస్యముగనుంచవలయును. ఈబాలుఁడు మనవాఁడే కదా?

చిదా — ఈకుఱ్ఱవాఁడు మనవాఁడే. మీరు సందేహింపక స్వేచ్ఛగా మాటాడవచ్చును.

జ్ఞానా — సరే సరే. దగ్గఱగారమ్మా నాయనా [అంత్రోవంకో నిలిచి మెల్లగా] ఈచిత్తూరునగరమునకు సంరక్షకుఁడై రాజున కొంత

రంగిశుఁడగు మదనసింగను నొకరసపుత్రవీరుఁడు కలఁడఁట. ఆతఁడు మహా పరాక్రమసంపన్నుఁడఁట. అతఁడుండఁగ మనకీ ఢిల్లీరాజ్యములోఁ బడ డుగనుక మన మెట్టులైన నతని నీరాత్రి పట్టుకొని వధింపవలయును. ఈవేళ నేఁడు చక్రవర్తిపక్షమున మన సింహపురమున నాల్గుదినము లైనఁ దలచి యాతని నంతము నొందింపవలయును. ఈకార్యము జేయు టన్న మనకు మాటదక్కదు. నీయభిప్రాయమేమి? అని బ్రాహ్మణ వేషధారియగు మదనసింగు నడిగెను. మదనసింగా మాటలు విని జ్ఞానసంపన్నులవారికిఁ దనపైఁగల మహాకోపమున నాశ్చర్యమొంది చేతికఱ్ఱతో నమర్పఁబడిన కత్తిపిడిపైఁ జేయివైచి యుత్తరవు మిత్తుమని చిదానందయోగి మొగమువైపుఁ జూచుచుండెను. చిదానంద యోగి కన్నుసంజ్ఞలచే మదనసింగు ప్రయత్నమును మాన్పి యుఁడకను వాం దగ్గఱనుండి కొన్నిమాటలు వినఁగోరి స్వాములవారి కిట్లు ప్రత్యుత్తరమిచ్చెను.

చిదా— 'నాకును చిరకాలమునుండి మదనసింగును గడతేర్ప వలెనని యున్నది. ఆతఁడు సహా దుర్మార్గుఁడు. నాకీసంగతి మన యీ కుట్రవాడు చక్రవర్తి నెఱుఁగును' అని మదనసింగును జూపెను. వెంటనే మదనసిం గిట్లు వారితోఁ జెప్పసాగెను—

'అయ్యా! మదనసింగునకును నాకును నేనే యెఱిఁగున్నంత వైరము గలదు; కాని యాతఁడు రాజపుత్రపక్షమువాఁడు, నేను జక్రవర్తిపక్షమువాఁడను. అయినను బ్రభుభక్తిచేత మేమాతనిఁ గడతేర్చుటకిపుడు కుట్రనొకటి పన్నియున్నాము. అతనిం దోడ్కొనివచ్చుటకు నొకమనుష్యు నంపితిని. ఈపాటికి వారు వచ్చియే యుందురు. కనుక మన మానందోత్సవమునకు శీఘ్రముగఁ బోవుదము' అనెను. అంతట స్వాములవా రానందపరవశులై 'నేనే యీకార్యమును జేసెదను. ఈచేతులతో రాజపుత్రకుని ప్రాణములఁదీసి చక్రవర్తివద్ద పారి

తోఁపికమును గైకొనవలెను.' అని యుత్సాహవాక్యములు బలుకఁ జొచ్చెను. తరువాత వారు ప్రథమమున వసంతభట్టు లక్ష్మణసింగుతో రహస్యాలోచనలు సలిపిన యాగోడలమధ్యమున్న కుటీరమువద్దకు స్వాములవారిని గొనిపోయి యదియే మదనసింగువచ్చెడిగృహ మని చెప్పి మందాతూములోనుండి వారులోనికరిగి పిమ్మట నతనింగూడ దీసికొని పోయిరి. ఆగృహమున కరిగి స్వాములవారు చీకటిలోఁ గూర్చుండి తనకక్షపాలయందున్న యుత్తరముల వెదకికొనుచు 'అయ్యా మననిమిత్తము వారుతోఁటలోఁ గాచుకొనియుందురేమో మన మరుగవద్దా' యని యడిగిరి.

'మనము మదనసింగును జంపుట యావశ్యకముగాని తోఁట కరుగుట ముఖ్యముగాదు. మనము రామని వారివలెకే నిశ్చయించుకొని లక్ష్మణసింగుతోఁ బైనమైపోయియుందురు. లక్ష్మణసింగు వారి చేతఁబడ మదనసింగు మనచేతఁబడును. అందుచేత మనమీస్థలమును బాయవద్దు. మేమిరువురము వీథిలోని కరిగి వారు వచ్చుచున్నారేమో చూచి వచ్చెదము' అని చిదానందయోగి చెప్పి స్వాములవారి నొడఁబఱచి మదనసింగునుగూడి వీథివైపున వారిట్లు మాటాడిరి

చిదా—అబ్బాయి! ఈతని నిచట నేమిచేయుదము? చంపి వేయుటుచిత మగునా?

మద—నిరాయుధుఁడై యసహాయుఁడైనపురుషుని జంపుట మనశౌర్యమునకుఁ దగినకార్యము గాదు. కాఁబట్టి నేనీక్షణమున మాపి తండ్రివద్ద కరిగి యాతనిఁ దోడ్కొని వచ్చి వీనిం బట్టుకొని తేపుద యమున రాణాకు నప్పగింపఁ బ్రయత్నించెదను.

చిదా—ఈయుపాయము చక్కఁగా నున్నది. నీవుమీపిన తండ్రికడ కరుగుము. నీవు వచ్చినదాఁక నే నిచట నుండెదను.

అని పలికి యోగి మదనసింగు నంపి స్వాములవారు దాఁటిపోకుండఁ దాఁచ్చటఁ గావలియుండె ప్రతాపుని రాక కెదురుచూచుచుండెను. మదనసింగునువడిగనింటికిఁజని తనరాకకు నిరీక్షించుచున్న పినతండ్రికడ కరిగి సపరివారముగ నాతని వెంటఁబెట్టుకొని యారాత్రిజరగిన వృత్తాంతముల రహస్యముగ నాతనికిఁ జెప్పుచు స్వల్పకాలముననే కుటీరమువద్దకు వచ్చెను. ఈనడుమ చిదానందయోగి లోపలి కరుగ 'వారు వచ్చుచున్నారా?' యని స్వాములవారడుగ యోగి 'వారిమిత్రము మనబ్రాహ్మణుఁడవాని నంపినాఁడను. ఇప్పటికివారునువచ్చుచుందురు గానిమీక్రొత్తమొగమునుజూచినతోడనే పారిపోవుదురేమో యని భయమగుచున్నది' అనిపలికెను. ఎట్లయినఁగార్యమువిఘ్నము గాకుండ సఫలము చేయుట స్వాములవారియభిప్రాయ మగుటచే 'అయ్యా? నేను ముసుఁగు వెట్టుకొని యొక్కెడఁగూర్చుండెదను. వారు రాఁగానే నాకాలు గోకుఁడు. అప్పుడు లేచి వానిని వధించెదను' అని స్వాములవారు శరీరమునిండ ముసుఁగువేసికొనియొకమూలఁగూర్చుండిరి. చిదానందయోగి వెంటనే వానికక్షపాల యందలికాగితములకట్టను సంగ్రహించి స్వామికొసఁగెన్నయాశయములను చ్చటించుచుండఁబ్రతాపసింగునుమదనసింగునునాకస్మికముగలోనికివచ్చిరి. వెంటనే స్వాములవారు లేచి 'వీఁడేనా మదనసింగు? కత్తి కత్తి' యనికలవరపడుచుండ మదనసింగు ముందటికి వచ్చి 'ఓరీ! పాపాత్ముఁడా! నీకుఁ గత్తియెందుకురా! నీబ్రతుకునకుఁ దోఁచు నీవుమదనసింగునుజంపఁగలవా? అట్లయిన రారమ్ము. నేనేమదనసింగును. ఇదిగో కత్తి' అనికత్తి నందించుచుండఁ బ్రతాపసింగునాజ్ఞచే సపరివారము స్వాములవారి పైఁబడి వెనుదెక్కలు కట్టి బలవంతముగఁ బట్టిబంధించిరి. తరువాతబ్రతాపసింగు స్వాములవారిని దనయింటికిఁదీసికొనిపోయి తెల్లవాఱువఱకు వారొక గదిలోనుంచెను. చిదానందయోగి తానుస్వాములవారికక్షపాలనుండి

నంగ్రహించిన కాగితములకట్ట మదనసింగున కిచ్చి దర్బారునందా కాగితముల రాణాకు సమర్పింపవలయు నని చెప్పి తాను మఠమునకుం బోయెను.

పండ్రెండవ ప్రకరణము.

ఆ మఱునాఁ డుదయమున మహారాణావారి దర్బారు నియమింపఁబడెను. సభామంటపమునకు రాజబంధువులును, రసపుత్రశూరులును సామంతులును వేలువేలుగఁ దమతమ బిరుదచిహ్నములతోడను సేవకసమూహములతోడను, సమస్తభూషణముల ధరించి వచ్చి తమ గౌరవములకుం దగుస్థానములయందుఁ గూర్చుండిరి. అప్పుడు మదగజేంద్రము నుండి మెల్లగ దిగి కనకదండముల ధరించి జైవారము సేయు వేత్రహస్తులిరుగెలంకులఁ గొలువ సేవకులు మార్గమును బ్రకటించుచుండ శ్రీ లక్ష్మణసింగు మహారాణావారు, భీమసింగు మహారాజులవారును గొలువుకూటమును జేరిరి. సభామందిరము రెండువేల మందిమనుష్యు లేకకాలమునఁ గూర్చుండునంతటి వైశాల్యము గలిగి పాలరాతిశిలానిర్మితములై స్నిగ్ధములయిన గోడలతోడను, పైనుండు చిల్లకూర్పు మీఁదఁ జేర్పఁబడిన విన్నాణపు కళాపములతోడను నేలఁబఱపఁబడిన నానావర్ణముల రత్నకంబళములతోడను మహాలక్ష్మీవిలాసభాసురమై యలరుచుండెను. అట్టి కొలువుకూటమును జేరి తన్మధ్యంబున స్ఫటికశిలానిర్మిత మగు వేదికపై ధగధగ మెఱయుచున్న బంగరుకోళ్ళ దంతపు సింహాసనముపై మహారాణా లక్ష్మణసింగు సుఖాసీనుండయ్యెను. ఆయనకు దక్షిణభాగమున రసపుత్రకులప్రదీపకుండగు భీమసింగును భీమసింగున కావల సింగపుఁగొదమలవంటి యాతని పండ్రెండుగురు కుమారులును వాని కావల వారి మేనమామయు రాజపుత్రసేనాధిపతియు

భీమసింగునకు ముఖ్యుఁడు మఱఁదియు నగు గోరాసింగును, వానికందఱ
బాలుఁడయ్యుఁ బరాక్రమవృద్ధుఁడని పేరుగాంచిన గోరాసింగుపుత్రుఁ
డగు బేడల్‌యును గూర్చుండిరి. మహారాణా కెడమప్రక్క సామంత
రాజులును వరిశావల మంత్రిదండనాయకప్రముఖనియోగులును,
వారివెనుక విదేశాగతులగు రాయబారులును గూర్చుండిరి. కాని
ప్రతాపసింగు మదనసింగు లేమికారణముననో రానందున సభ్యులందఱుఁ
గత్కారణము నూహించుచుండిరి. లక్ష్మణసింగు, మదనసింగుప్రతాప
సింగులు రాకుండుటకుఁ గారణమును దెలియఁగోరి సభ నుద్దేశించి
యిట్లనియె. ఓసభాసదులారా! అల్లాయుద్దీను మనదేశము పైదండెత్తుటను
గూర్చిన యథార్థస్థితి మీ రెఱుఁగుదు రేమో తెలియఁగోరి మిమ్మిట్టు
రప్పించుటకయి గర్వ్యము బిలచినాఁడను. కాని నిన్నటిరాత్రి తద్విష
యమై పరిష్కారముగ మేము చెప్పనకొంటిమి. ఆయంశముల నిచట
నుపన్యసించుట ముఖ్యమైనను మదనసింగుప్రతాపసింగులు రానందున
సందేహింపవలసివచ్చెను. వారు రాకుండుటకుఁ గారణమెవ్వరైన నెఱుఁగు
దురేని అనఘాను స్వాములవారు కుంఠు గారలెల్లఁ దెల్లఁబోయి తత్కార
ణము నెఱుఁగక యొండొరుల మొగములఁ జూచుకొనుచు రాత్రి జరిగిన
యంశముల నాలకించుటకు నాతురముతోఁ గూరుచుండిరి. ఆసభలో
ననేకులు వసంతభట్టు రానందున గుసగుసలాడుచుండ నాసమయమున
నొక సేవకుఁడు వచ్చి ప్రతాపసింగు మదనసింగులు వచ్చుచున్నట్లు రాణా
తోఁ జెప్ప సభ్యులందఱు వారిరాక కెదురుచూచుచుండిరి. అప్పుడొక
పచ్చవిద్యద్ధశరీరము గల మనుష్యుని వాటుఁ బట్టుకొని యాయుధ
పాణులైన వారిరువురును వచ్చి రాణాకు నమస్కరించి యామనుష్యుని రాణా
నెదుట నిలువఁబెట్టిరి. ఆమనుష్యునకు రెండుచేతులును వెనుకకు విఱిచి
కట్టఁబడియుండెను. తలవంచుక నేలచూపులఁ జూచుచు సన్యాసి
వేషముతో నిలువఁబడియుండిన వానిని జూచి సభ్యులు మహాశ్చర్య

మేదియో వినకపో మరి యూతల్లిముతో నిశ్శబ్దముగ నుండిరి. అంతట బిత్రాపసింగు తనస్థానమునఁ గూర్చున్నతోడనే మదనసింగు నవరేలిక కభిముఖుఁడై చేతులుజోడించి యిట్లు చెప్పసాగెను. "మహాప్రభూ! ఈ నిలువఁబడినవాఁడు మహారాష్ట్రబ్రాహ్మణుఁడు. ఇతఁడలాయుద్దీనున కాంతరంగికుఁడై మనవద్ద నేమోయుపాయముచేత జీవించుచున్న యూం వసంతభట్టునకుఁ జక్రవర్తి వద్దనుండియుత్తరప్రత్యుత్తరములఁ దెచ్చుచుఁ దన్నెవరుఁ బట్టుకొనకుండ సన్యాసివేషముతో నున్నాఁడు. ఈతని వృత్తి యిదియైనట్లును వసంతభట్టు దురాత్ముఁడైనట్లును నీనిదగ్గఱనాకు దొరకిన యీయుత్తరములే సాక్ష్యము నిచ్చుచున్నవి. నీని నిజమైనపేరు పాండురంగనాథుఁడైనను జ్ఞానానందస్వామి యనుపేర వర్తించుచున్నాఁడు." అని తన చేతనున్న యుత్తరములు లక్ష్మణసింగునకందిచ్చెను. వసంతభట్టు దురాత్ముఁడని వినుటకు ననేకులాశ్చర్యపడిరి. పారసీక భాషలో నున్న యాయుత్తరములను లక్ష్మణసింగు రాసింగున కిచ్చి చదువుమనఁ నతఁడు కాగితములనెల్లఁ బరీక్షించి యందుముఖ్యమగునొకదాని నీక్రింది ప్రకారము చదువ నారంభించెను. "శ్రీఖిల్జీచక్రవర్తియగు నలాయుద్దీను వసంతభట్టునకు వ్రాయునదేమనగా—మిత్రుఁడా! నీతో నేను కపటకలహమును కల్పించుటయు నిజముగ నాగ్రహము వచ్చినవానివలె నేను సభనుండి నటించుటయు నారాత్రి నిన్ను నేను రహస్యముగఁ జెఱనుండి విడిపించుటయుఁ జిత్తూరునగరమునకు నిన్ను నేఁ దద్రహస్యములు నెఱుఁగుట కంపుటయు నివి యెవ్వరు నెఱుఁగరు. నీవు లక్ష్మణసింగును జెఱపెట్టుటకు విశేషముగ శ్రమపడుచున్నావని విని సంతోషించుచున్నాను. ఎట్లయినను లక్ష్మణసింగును బట్టి తప్పక తెచ్చికొని రావలయును. అప్పుడు రాజపుత్రులు తమప్రభువు ప్రాణములను రక్షించుకొనుటకు మనమెట్లు చెప్పిన నట్లు విందురు. దండయాత్ర మాట నిశ్చయమే యైనను, నేను దండెత్తుదునని వారితో దృఢ

ముగఁ జెప్పుము నాకేమరిల్లి యుంచునట్లు చేయుము. మహాత్ముఁడు అల్లాయుద్దీను' అనియాయుత్తరము నరసింగు చదివినతోడనే రాజపుత్రులందఱు లాశ్చర్యనిమగ్నులైరి. అంతట భీమసింగు పాండురంగనాథుఁ జూచి నీకీ సీవేమి చెప్పెదవు? నిజము చెప్పుము' అని యడుగఁ బాండురంగనాథుఁడు నేను మాఱుపలుకు చెప్పను. మీ యిష్టమువచ్చినట్లు చేయుఁడు' అని యుత్తరమిచ్చెను. అంతట లక్ష్మణసింగు సభ్యుల నుద్దేశించి వసంతభట్టు మనతావున గడుటక్కరియై ప్రవర్తించుటచే నతఁడు దుర్మార్గుఁడని యెవ్వరు నెఱుఁగరు. నాపైఁ గొండెము కట్టిలంచ మేయుచున్నాడనియు వరలను నాకప్పగించుననియుఁ జెప్పి నమ్మించి యొక్కనాఁడు రాత్రి నాయింటికిఁ గొంటుఁ దీసికొనిపోయి బావిలో నెక్కించి నన్నుదానిలోదిగా ద్రొక్కిఁ బట్టికొని పోవఁ బ్రయత్నించెను. నేను తప్పించుకొన బ్రయత్నింప నాప్రాణములఁ గూడ నపహరింపఁ జూచెను. నాభాగ్యవశమున మా చిదానందయోగియు మహాత్ముఁడు వచ్చి దుర్గోపముఖవ్యాఘ్రమునుజంపి నాప్రాణసంరక్షణ మాచరించెను. యోగితోవచ్చి నాప్రాణములు నిలిపినమహాపురుషుఁ డెవ్వఁడో కాఁ బలుక మదనసింగు రాజపుత్రమధ్యమునుండి సింహాసనమునకుఁ దేచి వచ్చి దేవా, బ్రాహ్మణవేషము ధరించి రక్షించిన వాఁడను నేనే. మీరు నాకు బహుమానముగ నొసఁగినఖడ్గరత్నమిదిగో' అని సభాసదులాశ్చర్యపడున ట్లొకచేతితో నెత్తి పలికెను. భీమసింగామాటలు విని తనపీఠమునుండి లేచి యానందమును జెందికుమారప్రాణరక్షణ మాచరించినందులకు మదనసింగును గౌఁగిలించికొని యనేకవిధముల స్తోత్రముచేసెను. తనప్రాణములఁ గాచినమహాత్ముఁడు మదనసింగని తెలిసి లక్ష్మణసింగు దకంఠమున వ్రేలాడుచున్నముత్యాలహారమును దీసి మెడనువైచి యానందాలింగనము జేసికొనెను. భీమసింగునాజ్ఞచేఁ బాండురంగవిభుఁడప్పుడే కారాగృహ

ముసకొనఁబడెను. అంతట వారు దర్బారును ముగింపఁదలఁచుచుండఁగా నటకు వేగిరపాటుతోఁ జిదానందయోగి వచ్చి కొలువులో నున్న సమస్తరాజపుత్రవీరులను దాఁటి రాణాకు నెదురుగఁ జనెను. అతని జూచి రాణాయును భీమసింగును లేచి నమస్కరించి తమకాజ్ఞను దెలుపుమాటలేవో యనఁబోవుచుండఁగా వారిని వారించి చిదానందయోగి 'ఓమహారాణా! ఓభీమసింగుమహారాజా! దురాత్ముఁడైన సతిభట్టుపలుకులనమ్మి మీరు యుద్ధసన్నాహములుమానకొనియున్నారు. అల్లాయుద్దీను దండయాత్ర వెడలి మనకు నిరువదికోసుల దూరమునకు వచ్చియున్నాఁడు. రెండుమూఁడు దినములలో మనపై నాకస్మికముగఁ బడుచున్నాఁడు; గాన నిఁక మీ నిద్రలనుండి మేలుకొనుఁడు' అని యెలుఁగెత్తి పలికెను. భీమసింగు సాధారణముగఁ గట్టి యవసరములందుఁ దన్నుడబాయకుండు మనోధైర్యమును జిక్కబట్టి యిట్లనియె. 'చిదానందులవారి మాట నిక్కము. వారు సత్యమును దెలిసికొనిగాని మన కిట్లు చెప్పరు. అయినను మీరు భయపడక యిప్పటినుండి తగుప్రయత్నములఁ జేయుఁడు.' అనిన వెనక యోగి 'రజపుత్రులారా! సూర్యచంద్రవంశజులగు మీరు మీప్రతాపముఁ జూపునవసరము వచ్చినది. మీదేశము నందును మీరాజునందును మీకుఁ బూర్ణాభిమాన మున్న బ్రాణముల కాశింపకఁ బోరాడుఁడు. కులదేశాభిమానము గాని దేవాలయముల నాశనముఁజేసి బ్రాహ్మణులనుజంపి గోవులను వధించు మహామ్మదీయులకు మీరు చిత్తూరుకోట నప్పగించఁదలఁచిన పక్షమున నూరకుందురు.' అని ప్రోత్సాహవాక్యములు పలికెను. రజపుత్రులేకవాక్యముగ 'మారాజు మిత్రము దేశము మిత్రమును మాప్రాణములనా ధారవోసెదము. ఇదె యుద్ధసన్నద్ధులమయ్యెదము.' అనియరచిరి. లక్ష్మణసింగును భీమసింగును వారినభినందించి సెలవొసఁగి యంతఃపురములకుఁ బోయిరి.

పదమూఁడవ ప్రకరణము

"హేమలతా! హేమలతా! ఇటురమ్మ" అని లోపలినుండి యొకయెలుఁగిన మనుష్యకంఠము వినఁబడినతోడనె హేమలత వీథిగుమ్మముననుండి లోనికిఁ బరుగెత్తి శివప్రసాదువద్దకుఁ బోయి 'అయ్యా! యెందుకుఁ బిల్చినారు' అని యడిగెను. శివప్రసా దామెను జూచి 'అమ్మాయీ! చక్రవర్తి చిత్తూరుపై దండు వెడలుటకు సైన్యముల నానాభాగములనుండి పిలిపించుచున్నాఁడు. అందుచేత మనయూరి మీఁదుగ దుర్గమునకు రాజసైనికులుపోవుచున్నారు. నీవువారికంట బడకుము. ఆయన నాకు నిన్నప్పగించి చిత్తూరుకు మరలనిన్ను నేనాయన కప్పగించి మాట దక్కించుకొనవలెను. నీవువీథిలోనికరుగకుము. అని హితోపదేశము చేసెను. హేమలత యామాటల గమనించి 'వీథిలో నొకముసల్మానువాఁడు చిత్రముగఁ బాడుచున్నాఁడు, అదివినుటకయి వెళ్ళి నాను. ఇదె వాఁడు మనయింటికే వచ్చుచున్నాఁడు' అని హేమలత ప్రత్యుత్తరమిచ్చెను. హేమలత పాలిగ్రామమున రహిమానుఖాను ధాటికోడి మూర్ఛిల్లియుండ, నామెకు జ్వరము తగిలినపుడు మందు నొసంగి రక్షరేకఁ గట్టినగోసాయి యామెను మెల్లమెల్లఁగా నావలకుఁ గొనిపోయి యొకబండిపై నెక్కించి తిన్నగా కుల్యానగరమునకుఁ గొనిపోయెను. అచ్చోటఁ దనకు బాల్యమిత్రుఁడయిన శివప్రసాదునకు నామెనప్పగించి యత్యంతజాగ్రత్తగ నుండుమనియుఁ, దాను వచ్చినపుడుగాని మదనసింగువచ్చినపుడుగాని యామెనంపవలయుననియుఁ జెప్పియాతఁడు చనెను. శివప్రసాదు పండితసంప్రదాయమునఁ జేరిన బ్రాహ్మణుఁడు. అగ్రహారీకుఁడు. అందుచే దరిద్రవంతుఁడు నుమాట చెల్లుబడిఁగలవాఁడునునై ధర్మకార్యముల జేయుటకయి తనధనమును కొంతవ్యయపఱచుచు సత్కీర్తిధనుఁడైనందున హేమలత వారియింట

నిరపాయముగ నుండెను గాని పితృహీనుఁడయినందునఁ దాతగారి గృహవాసి యగుటయును దనకుం దల్లిదండ్రులుగాని సోదరులుగాని మఱి యేయితరదిక్కుగాని లేనందునను మనస్సు నెల్లప్పుడు నామె చింత నొందుచుఁ జిక్కి కృశించుచుండెను. ఆమెమాతామహుని పట్టునకు వర్తకసాహు కుమారిక యగుచంద్రావతి యనేకప్రయత్నములఁ జేయుచువచ్చెను గాని యవియెల్ల వ్యర్థములయ్యెను. చంద్రావతిభర్త యప్పటికి నెంతయు సవ్యాపారముకొఱకుఁ గట దేశాంతరమరిగి తిరిగిరాకుండుట వ్యాపారమంతయు యామె మిక్కిలి కష్టభారముచే నలిగియుండెను, పిదప తోసిన సదాయు రాలగు హేమలత నూరార్చుచు నామెచే దానాశ్రయింపఁబడుచు మంచి బుద్ధులు సెప్పుచుండెను. కాలము సకలదుఃఖభారముల నుపశమనము జేసెను. కాఁబట్టి క్రమక్రమముగ హేమలత చంద్రావతి మధురభాషణములచేఁ గొంతయూరటఁ గల్గియుండెను. ఇట్లు కొన్ని నెలలు గడచెను. ఆనాఁటియుదయమున శ్రావ్యతరమగు మనోహరములగు పాటల బాడుచు ముష్టివాఁడు ప్రసాదగాఁడయి వాకిటికిరాఁగా హేమలత గానకళా ప్రవేశము గలదగుటచే నాపాటలు విని సంతుష్టి వానికిఁ బెట్టఁ బోసెను బియ్యము దెచ్చెను. హేమలతను బిచ్చగాఁ డెంతోచేతనో యాపాద మస్తకమును తేఱిపాఱఁ జూడఁ జొచ్చెను. బిచ్చగానివికృతదృష్టికి జడిసి బియ్యము త్వరితముగఁ బెట్టి పాఱలోనికిఁ జని చంద్రావతికామాట జెప్పెను. ఇది చంద్రావతి వచ్చునప్పటికి బిచ్చగాఁడు మరలి పోయెను.

ఇది జరగినకొన్నిదినములకొకనాఁడు హేమలత దీపములు పెట్టి నతరువాత మదనసింహునిగూర్చి తలఁచుకొని తత్సంయోగము లభించుట దుర్లభ మని విచారమునొందుచుండఁగా శివప్రసాదొక సేవకుని వెంటఁబెట్టుకొని లోపలికి వచ్చెను. అతఁడు హేమలతను జంద్రావతిని దనవద్దనుంచుకొని దారివృత్తాంతమును జెప్పుచుండఁగా, అయ్యా! తమయింట హేమలత యున్నదని తెలిసి శ్రీమదనసింహగారు మెను వాఁట

బెట్టికొని రమ్మని నన్నుం బంపినాఁడు. వివాహప్రయత్నము సర్వము జరిగి సిద్ధముగ నున్నది. చిత్తూరు రాజభవనసింగారిని నదోడి తెమ్మని పల్లకియుఁ బండ్రెండుగురు బోయీలను నిరువురు బంట్రోతులను నావెంట నంపినారు. చక్రవర్తికిని రాజపుత్రులకును మహాయుద్ధము సంప్రాప్త మగుచున్నందున సాధ్యమైనంత శీఘ్రముగ రప్పింపుమని వారు సెలవిచ్చి నారు. పైఁది మాటలన్నియు నని చెప్పి శివప్రసాదునకుఁ జూపెను. ఈమా టలు హేమలత హృత్తామరసదళముల వికసింపఁ జేసెను. చంద్రావతి హేమలతాభిప్రాయముం గనుంగొని తనివిఁ జారభరంబునుదాల్చెను. నీయిష్ట మేమని శివప్రసాదు హేమలత నడిగెను. గాని యామె యుత్తరమీయ దయ్యెను. శివప్రసాదనంతరము తన భార్యతో వృత్తాంతమును జెప్ప నామె యభిప్రాయమును నీయఁజాలక సమ్మతిని బడసి యిచ్చెను. రాత్రి జామగు నప్పటికి బోయీలు పల్లకి నెత్తికొని వచ్చి యింటిముంగట నిల్పిరి. శివప్రసాదు వారికందఱకు నన్నముపెట్టి చిన్నదానికొఱకును పాయసము చేసెను. చంద్రావతి, హేమలత మనస్సునకుఁ జిత్తూరుపోవుట కిష్ట మున్నట్లు మాటలవల్ల సూచకముగా నెఱింగి తలిదండ్రుల కెఱిగింప వారును హేమలతవివాహ మప్పుడు మేలుకాదనియు మొదట నాము నప్పగించిన రాణిగారికోసము దనసింగువద్దకంపుటకిష్టపడిరయ్యు, నాలో చించి యామెను చిత్తూరునకంపుటకు నిశ్చయించుకొనిరి. మఱునాఁడు మాధ్యాహ్నమున ప్రయాణము నిర్ణయింపఁబడెను. శివప్రసాదును, భా ర్యయు, నామెను పెంపుడుపుత్రికవలెఁ జూచుకొనుచు రెండు మంచిచీరలు రవి కెలు మొదలగువాని నిచ్చిరి. హేమలత వారినివదలలేక కన్నీటితోఁ బల్లకి నెక్కెను. శివప్రసాదామె నొంటిగా విదేశీయులతో నంపుట యుచితము కాదని మిగుల కృతజ్ఞుఁడును, శూరుఁడు నగు లాహిరియను నొక శూద్రుని బల్లకవెంట సహాయముగ నంపెను. మఱియును ఢిల్లీ నగరము పైఁగాఁ దీసికొనిపోవలదనియు, చిత్తూరునగరమునకుఁ దిన్నగ

గొనిపోవలసినదనియు, బ్రాహ్మణుఁడు చెప్పి సాగిపొమ్మని బోయల కాజ్ఞాపించెను. లాహిరియు నిరువురు సేవకులును నాఁటరానందర దగ్గఱ వేఱువేఱ సెలవుఁ గైకొని హేమలత జాముప్రొద్దువేళకు ల్యాపురమును బాసి మదనసింగును గలసి సుఖించుచున పేటితోఁ బ్రయాణముఁ జేయు చుండెను. లాహిరి స్వామిభక్తి గలవాఁడు సాహసుఁడే యగునగాని యొకరేమి చెప్పిన నది సులభముగ నమ్మి మోసపోయెడు మూఢుఁడు. అందుచేతనే శివప్రసాదాతనితోఁ బలుమాఱు జాగ్రత్తగా నుండుమని చెప్పెను. లాహిరియు సాధ్యమైనంతవఱకు ప్రమత్తుఁడై పల్లకి వెంట నడుచుచుండెను. ఇట్లు కొంతదూరము ప్రయాణము చేసినతరువాత వారు ఫజీబాదునకు సాయంకాలమునకు వచ్చిరి. ప్రయాణమువలన డస్సియున్న బోయలు కొంచెము కలుపీరు త్రాగుటకు గ్రామమున నొక చెట్టుక్రిందఁ బల్లకిని దింపిరి. కూడనున్న సేవకులిద్దఱు గంజాయిదమ్మ పీల్చుటఁ జూచి లాహిరి మనస్సు పట్టజాలక తాను రెండుగుక్కలు పీల్చెను. తదనంతరము బోయలు వచ్చి మరలఁ బ్రయాణము నారంభించిరి. ఫజీబాదుదగ్గఱనే చిత్తూరు కరుగుటకు వేఱుబాటను గ్రహింపవలయును! అయినను బోయలును సేవకులును మార్గమును దప్పింపక ఢిల్లీవైపుఁ బోవుచుండిరి. లాహిరి యదివఱకు మార్గమును మాఱ్పుఁడని వారి నడుగఁ దలఁచియు మత్తుచే సమయమున కూర కుండి వారితోఁ గలిసి చిత్రములైన పాటలఁ బాడుచు నడుచుచుండెను. మద్యపానమత్తులగుటచే బోయలు వడివడిగ నడవసాగిరి. రాత్రి జాముప్రొద్దుపోవునప్పటికి వారందఱు ఢిల్లీనగరముఁ బ్రవేశించిరి. నగర ముఖద్వారమును దాటి వారునాలుగడుగులు సాగిపోవునప్పటికి దీపపు గిరిసీకను గంబళమును గప్పుకొని కూరుచున్న యొకమనుష్యుఁడు బోయలం జూచి. ఓరీ! యిటు యిటు' అని మార్గమును జూపెను. అది మొదలు బోయలు రాజవీథిని విడిచి సందుగొందులవెంట నడవ

సాగుటఁ జూచి లాహిరి గంజాయిమత్తు పూర్ణముగ దిగినందున వడివడి పరిక్రమను నిలిపి 'తూరువచ్చినాము లేవమ్మా!' యని హేమలతను లేపెను. మదనసింగుదర్శనము లభింపగలదని యూటలూరుచు నందు శయించినయా బాలిక యామాటవిని ప్రాణము లేచిరాఁగా దలుపులఁ దీసి వీధులఁ జూచుచుండెను. తరువాత కొన్నివీధులఁ గడచి బోయీ లొకసందులో నున్నతప్రాకారములు గల యొకగృహముదగ్గఱకుఁ బోయి కంబళమును గప్పుకొన్నమనుష్యుఁడు నిలువుఁడని చెప్పఁ దా మచట నిల్పి పల్లకి దింపిరి. ఇప్పటికి లాహిరికి దాదాపుగఁ దెలివి వచ్చెను. పల్లకి దింపినతోడనే కంబళము గప్పుకొన్న సేవకుఁడువచ్చి పల్లకితలుపుఁ దెఱచి 'అమ్మా! స్త్రీలు నిన్ను పెట్టుకొని యున్నారు. లేచి రమ్మ' ని పలికెను. లోపల స్త్రీ లొకదాసి యయిన నేల యుండి తమ్ముఁ గారవింపరైరని హేమలత యోజించుచు మెల్లఁగఁ బల్లకి విడిచి లాహిరిని వెంటఁబెట్టుకొని తప్పటడుగు లిడుచు లోనికిఁ జనెను. ఆయింట హేమలత ప్రవేశించునప్పటికి నందు దీప మైనను లేదయ్యెను. ఈమాయ యేమని మన హేమలత యోజించుచుండ నొకసేవకుఁ డరుదెంచి 'లోపల స్త్రీలున్నారు. వారికి ఘోషా గలదు. మీరు లాహిరిని లోనికిఁ దీసికొని రాకుమ' ని చెప్పెను. అంతట నామె చేయునది లేక లాహిరిని జాగ్రత్తగ నందుమని మెల్లఁగా జని యొక గదిఁ బ్రవేశించెను. ఆగదిలో నొక చిన్నదీపము మాత్రము గూటిలోనుంచుటఁ బట్టి నిలిచియున్న మనుష్యుల మొగమున జూడఁ జొచ్చెను. ఆగదిఁ బ్రవేశించి రెండడుగులదూర మరిగి హేమలత కట్టెదుటనే దీర్ఘకాయమును భయంకరముగు గడ్డమును దాల్చి ప్రత్యక్షయమునివలె నున్న రహిమానుఖానుని గ్రహముఁ జూచెను చూచియాకస్మికభయముచే శరీరము గజగజ వడఁక నోట మాట రాక చేష్టలు దక్కి యెట్టకేలకు లాహిరీ! లాహిరీ యని భయాతిశయముచే నేలమూర్ఛ

ల్లెను. నేను బడుచున్న యామెను దనచేతులతో నిలిపి, హా! నేన్వీ భయపడకు. నేనుండఁగ నీకేమి భయము? లే. దర్హి రహిమానుఖానుఁడే మ నాపఁగోయెను. కాని ఖడ్గవేగముచే సరిగ మొలఁగని యామెను మోహావేశముచే సరిగ మొలఁగని ఖాను పట్టికొనలేకపోయెను. హేమలతపై ధ్యానము విడియుచు లాహిరి లాహిరి యనుకేక తోఁ జేసి, బసవ నవే బాలిక కపాయము మద్దోదటుసను యునదని లేచి గడియ వేయఁబడియున్న తలుపుఁ దన్ని చేతులతో నుంకెను గాని యెన్నటికిని తెరువఁబడ లేదాయె. వెంటనే యింటి వెనుకటి కిటికీలోనికి వచ్చి యెలుఁగెత్తి 'అయ్యో! అయ్యో! రక్షింపుఁడు. రక్షింపుఁడు' అని కేకలు వేయనారంభించెను. అప్పుడు గాఢనిద్రాసక్తులై యుండిన పౌరు సందున జను లందఱు నిద్రనుండి లేచి యుండిరి. ఈకేకలు చెవిసోకుటయు గాని మహా రాణా పెద్దల వారలుం ... వడివడి నాయువనముల ... లాహిరి యున్న వైపునకు వచ్చిరి. లాహిరి వారిని జూచి 'అయ్యా! యింట నొక స్త్రీని చెఱఁబట్టుచున్నారు. దాని ఖలు నూడదీయండి. బడియున్నది. ... మొసపో ... అని ... తెగడ పారంతో ... లుగఁ గొట్టి లోనఁ బడవేసెను. అప్పటికి రహిమానఖానుఁ, గంపని ... మార్గము దర్శించి పైన సంగమును పాఱిపోయిన బాలిక ... హేమలత నేల ... యప్పుడే తెచ్చి ... కను మూసికొని భయముతో, 'అయ్యో దైవమా' అని మూర్ఛ నొందెను. ... తే ... యామెను ... ధైర్యము చెప్పి ... జక్కవ ... గను నుండి ... దేశము ... ఆయన ... వయస్సు ... కలకష్టసుఖములు నాటిన వారు, బాలికపై జాలి గలిగి తానయి ...

లాహిరిసమేతముగ నామెను గొనిపోయెను. అందఱును రహిమాను ఖానును నిందించుచు నిండ్లకుఁ జనిరి. ఆయింటిదొడ్డిలోఁ జెట్లక్రింద దాఁగికొని యున్న రహిమానుఖానును నందుఁడును మనుష్యులసందడి తగ్గినతోడనె మరల గృహముఁ బ్రవేశించిరి. అంతట రహిమాను ఖాను విచారగ్రస్తుఁడై రెండుసారులు తనకు భంగపాటుగలుగుటకుఁ జింతిల్లి నందునితో 'నందా! పాపము నీవు బిచ్చగాని వేషమువైచికొని గ్రామము లెల్లఁ దిరిగి హేమలత యున్నచో టెఱింగి వచ్చి నాకుపకారము జేసినావు. మనము మదసింగుపేరు పెట్టి యామెనురప్పించినాము గాని నామనోరథము సఫలము కాలేదు. నీశ్రమకైనను దైవము మెచ్చలేదు గదా' యని నిట్టూర్పు విడుచుచు నాయిలు విడచి నందునితోఁగూడఁ బోయెను.

అట్లు చంద్రసేనుఁడామెను గృహమునకుఁ గొనిపోయి భోజనము బెట్టించి తరువాత నిట్లనియె. 'అమ్మా నీవును క్షత్రియకన్యవని చెప్పుచున్నావు. నీవుమాయింట నుండవచ్చును. కాని యింక నాలుగు దినములకు మాచక్రవర్తి చిత్తూరుపై దండయాత్ర కరుగుచున్నాఁడు. నేను నాకుటుంబముతో నరుగుచున్నాను. నీవు వచ్చినయెడల నిటఁ దీసికొనిపోవుదును. రానియెడల నిన్నెవరి కప్పగించి పోవలెనో తోఁచకున్నది.' అని చెప్ప నామె యాతనితోఁ జిత్తూరుబోయెద ననెను. లాహిరి హేమలతతోఁగూడ చంద్రసేనునియింట మూఁడుదినము లుండి కల్యాణకరమునకుఁబోయి యావార్త శివప్రసాదున కెఱింగించెను.

పదినాలుగవ ప్రకరణము.

చక్రవర్తి మహాసేనాసన్నాహమును జేసికొని రాజస్థానముపై దండు విడియుటకు వెడలెను. ఆమహాసైన్యమందు హిందువులు, పిండా

రీలు, జాటులు, బౌద్ధులు, జైనులు మొదలగుస్వదేశీయులును, అరబ్బీలు, పారసీకులు, తురుష్కులు, నాఫ్గనులు, అబిస్సీనియనులు, తార్తారీలు, మొగలాయీలు, మొదలగు ననేకమహమ్మదీయులును జేరియుండుటచేత నాశిబిరము కదలి వచ్చుచున్నమహానగరమువలె నుండెను. క్రమశిక్షయుఁ దగుపరీక్షయు లేనందున సైనికులెందఱో, శిబిరానుచరు లెందఱో కొల్లకయి తామంతటవచ్చి చేరినవా రెందఱో యెవ్వరు నెఱుఁగరు. ముందు రణదుందుభులు దిగంతములు ప్రతిధ్వనులనఁగ మ్రోయఁ దళతళ మెఱయు ఖడ్గములను బాసములఁ దాల్చి యమ్ములపొదులమూఁపులనిడి జయైకదీక్షతోఁ గాల్బలములు మొదట నడచుచుండెను. అవ్వెనుక పారసీకతురంగములనెక్కి చేతులఁ బల్లెములఁ గొని నొక్కుమ్మడి నాశ్వికులు వెడలుచుండిరి. వారి వెనుక మదగజేంద్రములపై బంగరుకంబళములతోడను వెండికప్పుతోడ గ్రాలు నంబారీలనెక్కి పచ్చపట్టుపరుపులపైఁ గూర్చుండి సేవకులు వింజామరలిడ సకలసేనాసముద్రనాయకుండై శ్రీశిలీశ్వరుండగు నలాయుద్దీను చక్రవర్తి వచ్చుచుండెను. చక్రవర్తికిరుకెలఁకులను గృహీతకృపాణశస్త్ర దేశములనుగలమహమ్మదీయసామంతులంగరక్షకులైనడచుచుండిరి. వారి వెనుక శిబిరానుచరులును వారివెనుక నేనుఁగులనెక్కియుఁ బల్లకీలలోఁ గూర్చుండియు శ్రీచక్రవర్తియొక్కయు హిందూమ్లేచ్ఛప్రభువుల యొక్కయు సైనికులయొక్కయు నంతఃపురస్త్రీజనంబులును నరుగుచుండిరి. ఇందే చంద్రసేనుని కుటుంబమును వచ్చుచుండుటఁ జేసి మన హేమలతయు నొకపల్లకియందుఁ గూర్చుండి ప్రయాణము సేయుచుండెను. చంద్రసేనునిభార్య హేమలతను దనసోదరివలెఁ గాపాడుచుండెను. సైనికులకోలాహలధ్వనులును హయహేషలును, గజబృంహితములును, బల్లకులయోంకారనాదములును, బ్రహ్మాండమును బ్రద్దలుసేయసాగెను. ఈసైన్యము చిత్తూరునకుఁ బదియేసుక్రోసుల

ద్వారమునకు వచ్చినప్పుడు చక్రవర్తిసైన్యము నిశ్శబ్దముగా నడువవలయుననియు, శత్రువులు తమరాకను గుర్తెఱుఁగరాదనియు, రణదుందుభులు మ్రోయింపవల దనియు, నానతిచ్చెను.

నిరంతరప్రమత్తుఁడై తిరుగుచిదానందయోగిచే నంపఁబడిన వేగులవాండ్రు సైన్యమువచ్చుటెఱిఁగి యోగికివిన్నవింపనతఁడావార్త రాణాకు దర్బారునందుఁ దెలియఁజేయుట మనమీవఱకే చదివినారము. ఆరాత్రి చక్రవర్తి సైన్యమొక్కరాకను దానిస్థితిని దెలిసికొమ్మని భీమసింగు మదనసింగును గోరాసింగును బంప వారు చూచి వచ్చి యావార్త రాణాకును భీమసింగునకును విన్నవించిరి. అంతట రాజపుత్రులు చిత్తూరుసంరక్షణమునకు సమస్తప్రయత్నములు జేయసాగిరి. రాజపుత్రసైన్యములకును శూరాగ్రేసరు లగుగోరాసింగును బ్రతాపసింగును సేనాధిపతులుగ నియమింపఁబడిరి. మదనసింగు శ్రీభీమసింగుగారికిని శ్రీరాణాకును నంగరక్షకుఁడుగ నియమింపఁబడెను. మూర్తిమంత మగుప్రతాపమువలె బ్రతాపసింగు సైన్యములనెల్లఁ జక్కఁజేయ నారంభించెను.

ఆమహమ్మదీయసైన్యములు ప్రయాణముచేసి మెల్లమెల్లఁగఁ జిత్తూరునగరమునకు వచ్చి కోటయెదుట విడిసెను. సైన్యమును గనుఁగొని భీమసింగు రజపుత్రులనెల్ల సిద్ధముచేసి కోటసంరక్షణమున కాజ్ఞ నొసఁగెను. అల్లాయుద్దీనుచక్రవర్తియుఁ గోటముట్టడి నారంభించి తన కాప్తుఁడు రాజకీయవ్యవహారములయం దాలోచన చెప్పువాఁడు నగు రహిమానుఖానునకు సేనాధిపత్యమునొసఁగెను. రహిమానుఖాను కత్తిబట్టనేరనిపిఱికివాండ్రలోఁ జేర్పఁబడఁదగినవాఁడయ్యు, గౌరవార్థ మీమహోద్యోగము నంగీకరించెను. కోటగోడ యిరువదిరెండడుగుల యెత్తుగలిగి యైదడుగులవెడల్పుఁ గలిగియుండెను. కోటచుట్టు నగాధమైనకందకము లుండెను. ఆకందకములమీఁదనుండి లాగివేయఁబడుటకు

వీలుగానున్న యొకవంతెన యుండెను. మట్టడి యారంభమైనతోడనే మహమ్మదీయులు ఫిరంగులను బారుచేసి కోటగోడను నిర్మూలింప బ్రయత్నించిరి కాని యది దుర్లభమయ్యెను. పలుమారు పటాల ముల వెనుక పటాలములువచ్చి యగడ్తమట్టితోఁబూడ్చి కోటగోడఁ లపైగపనెను గాని రజపుత్రుల బాణాసారమున హతము లయ్యెను. తరువాత మేచ్ఛులు లగ్గల కెగసి కోటఁబట్ట సాహసించిరి గాని పై నుండి రాజపుత్రులు నిప్పులను మసలినచమురును, శిలలను వారిపై పై చుటచేఁ జచ్చిరి. మహమ్మదీయు లెన్నిభంగులఁబ్రయత్నించినను గోట స్వాధీనము గాకుండుటఁజూచి చక్రవర్తి స్వసైన్యనాశనము నకు విచారింపఁ దొడఁగెను. ముట్టడి ఫలములేక యనేకమాసము లుండుటఁజేసి యుభయసైన్యములును విసిగి యెట్లయిన ముట్టడి నివా రణమైన బాగుండు నని తలఁచుచుండెను. అలాయుద్దీను సంధి జేసి కొనుటకు సిద్ధముగ నుండెను, గాని రజపుత్రులు ముందుగ సంధికి రా రైరి. ముందుగ సంధియగుటఁ దన కవమానకర మని చక్రవర్తి వెనుకయుచుండెను. భీమసింగుమహారాజుభార్య యగుశ్రీపద్మిని జక్రవర్తికి సమర్పించినపక్షమున నాతఁడు చిత్తూరుముట్టడి మాని స్వదేశమున కరుగుటకు సమ్మతించుననిచక్రవర్తి రహిమానుఖానుచే నా దేశము నంపుటచే నభిమానధను లగు రాజపుత్రులు తమకోపాగ్ని ప్రజ్వరిల్ల శాత్రవాణ్యమును దహింపఁగృతప్రతిజ్ఞులరైరి. రాయ బారిని వధించుట పాపమని భీమసింగు చెప్పివారింపకున్న నాదినమున ఖానుశిరస్సు వేయివ్రక్కలై యుండును. రాజపుత్రులెల్ల రోషమున జేవురించిన మొగములతో భయంకరాకారులై ప్రగదీర్చుకొనవలెనన్న యుత్సాహముతో సింహనాదములఁ జేసిరి. రహిమానుఖాను శత్రు మండలమధ్యమున గజగజ వడఁకుచు ప్రాణములఁ నఱచేతఁ బట్టికొని యుండెను. తరువాత వారు ఖానునంపి కవచశిరస్త్రాణములు ధరించి

యుద్ధసన్నద్ధులైరి. ఈవార్తనలాయుద్దీనువిని మరల ముట్టడి నారంభించెను. ఉభయసైనికులు నొండొరులపై దారుణాగ్నివర్షములఁ గురియుంచుచుండిరి. చిత్తూరుప్రవేశించినకొన్ని దినములకు హేమలత చంద్రసేనునితోఁ దనకు మదనసింగుపైఁ గలయనురాగమును మదనసింగునకుఁ దనపైఁ గలయనురాగమును దెలిపి నాజరుజంగునకుఁ దనరాక నెఱిఁగింపు మని ప్రార్థించెను. అతఁడు హేమలత శిబిరమున నుండుట నాజరుజంగున కెఱిఁగింప వారిరువురు నెట్లయిన నామెను మదనసింగువద్ద కంపుట కుపాయముల వెదకుచుండిరి. అట్టి యుద్ధసమయమున నామె నవలి కంపుట తమకు హానికర మనియెంచి నారప్పటి కూరకుండిరి.

ఆరాయబారము జరిగిననాలుగుదినములకు ముట్టడియతితీవ్రముగ నుండగసాయంకాలమునందుఁ బ్రతాపసింగుగృహమునొద్దకొక బండి వచ్చి నిలిచెను. ఆబండిలో నొకముసలిదియుఁ బదియాఱేండ్ల ప్రాయము గలయొక కన్నియయుఁ గూర్చుండిరి. బండి వారిగుమ్మము వద్ద నిల్చినతోడనే ముసలిది బండిదిగి మదనసింగుగా రున్నారాయని వాకిటఁ గూరుచున్నకృష్ణసింగు నడిగెను. మదనసింగంతకుముందే రెండుగడియలక్రిందట నింటికి వచ్చియుండుటచేఁ గృష్ణసింగామాట విని తలయూఁచి లోపలి కరిగి తనయజమానుని వెంటఁబెట్టుకొని వచ్చెను. బండివైపు వచ్చుచున్నమదనసింగును జూచి ముసలిది యెదురుగాఁ బోయి, అయ్యా! మీదర్శనమునిమిత్తము మీప్రియురాలగుహేమలత వచ్చినది. అదిగో' అనిమేలిముసుఁగుమఱుఁగుననుండి సిగ్గుచే బండిచాటున నున్నయాసుందరిని జూపెను. ఆమాటలు విని మదనసింగునకుఁ బంచప్రాణములును లేచి రా సంతోషమును నివారించికొని 'లోపలికి రం డని యిరువురను బిలిచెను. అంతట నాబాలికనుమాత్రము మదనసింగు వెంటఁబెట్టికొని తనగదిలోనికిఁ దీసికొని

పోయి కూర్చుండ నియమించి, యెట్లు పాలిగ్రామమునుండి యీమె వచ్చెనో యావృత్తాంతము నెఱుంగ జేయు మని యడుగ: 'అయ్యా నేను మిగుల శ్రమం జెంది మీనిమిత్తము వచ్చినాను. మాతాతగారు మృతిఁబొందినారు. నేను దిక్కు లేక యున్నాను. నా సంరక్షణభారము మీదే యని యిటు వచ్చితిని' అని చెప్పి కంట నీరు వెట్టుకొన సాగెను. మదనసింగా మెయెడ దయార్ద్రుడయి 'సుందరీ నీకు భయము లేదు. మా పినతండ్రితోడను పినతల్లితోడను జెప్పి నిన్నెట్లయిన నేను దప్పక వివాహ మాడెదను. నీవు మాయింట నుండుము' అని చెప్పినప్పటికి ప్రతాపసింగు వారున్నగదిఁ బ్రవేశించెను. పినతండ్రిని జూచి మదనసింగు సంభ్రమముతోఁ దెల్లఁబోయి చూడ సాగెను. ప్రతాపసింగు క్రొత్తవిగ్రహమును జూచి 'నాయనా వీరెవరు?' అని యడిగెను. మదనసింగు లజ్జావనతముఖుడై యూరకుండ ముసలిది 'అయ్యా! మీకుమారుని హృదయము నాకర్షించిన హేమలతయీమె యే' యని యుత్తర మిచ్చెను. ప్రతాపసింగును కట్టివివాహ మిష్టమైనను కుమారుని కాగ్రహము కలుగునని వారిని లోనికిఁ దీసికొని రా నాజ్ఞాపించెను. అంతలో ముసలిదియు నావలి కరిగినంతనె యబ్బాలిక మోహాతిశయముచే శరీరము నెఱుంగక మదనసింగు సమీపమునకుం బోయి 'నేను నీదాననే నీవు నన్ను వివాహమాడునట్లు నాకు వాగ్దానము చేయుము' అని మదనసింగును గాఢాలింగనము జేసికొని వదలకుండెను. భయముతో మదనసింగా కౌఁగిలింతను వదిలించుకొని 'సుందరీ! నీవు రాచకన్నియవు. పెండ్లిగాకముందు నన్ను కౌఁగిలించికొనట తప్పు సుమా!' యని నివారించి యుత్తమక్షత్రియకన్యయగు హేమలత కన్యాజనస్వభావ మగు లజ్జను బరిత్యజించి యట్లు జేయుట కాశ్చర్యపడుచు గదివెలుపలికి వచ్చెను. అంతలో భర్తచే దంపఁబడిన సువర్ణబాయి తత్ప్రదేశమున కరిగి కుమారుని జూచి

నవ్వుచుఁ దనకుఁ గోడలు గాఁ దలఁచిన యాబాలికను సగౌరవముగ గృహమునకు వెంటఁ బెట్టికొని పోయెను ముసలిదియుఁ దనకు బంధువు లున్నారని చెప్పి వెడలిపోయెను.

పదునేనవప్రకరణము.

ఆనాఁటినాఁడు పద్మిని నైనఁ, బద్మిని ప్రతిబింబము నైన నొక పర్యాయము రాజపుత్రులు తన్నుఁ జూడ నిచ్చినయెడ ముట్టడిమాని పోవుటకుఁ జక్రవర్తి సమ్మతించి వర్తమానము నంపెను. అందువిషయమై దర్బారు జరుగ నందుఁ జేరిన సామంతులలోఁ గొందఱదియు ననమానకరముగ వాదించిరి. మఱికొందఱద్దములోఁ బద్మినీదేవినీడను జూపుట యవమానకరము కాదని యభిప్రాయపడిరి. స్వకులక్షయమునకును, దేశనాశనమునకును, భీమసింగు వెఱచి తన భార్యయొక్క నీడను చక్రవర్తికిఁ జూపుటకు నియ్యకొనెను. కాని చక్రవర్తియొకఁడె రావలయు నని కట్టడిచేసెను. రాజపుత్రులు నిరాయుధుఁడుగను నిస్సహాయుఁడుగను నున్నవానిని వధింపరన్న దృఢవిశ్వాసముతోఁ జక్రవర్తి కామాంధకారముచే గన్నులు గానక రహిమానుఖాను నొక్కని వెంటఁ బెట్టికొని కోటఁ జొచ్చెను. చక్రవర్తికిఁ దగిన గౌరవము లొనర్చి భీమసింగు తన భార్యనీడ నొకయద్దములోఁ బ్రతిబింబిత మగునట్లు చేసి యాతనికిఁ జూపెను. నీడలో జగన్మోహనాకారము దాల్చియున్న యాస్త్రీలోకసుందరి యగు పద్మిని నిజముగ నెట్లుండునో యని యద్భుతపడి సంతుష్టాంతరంగుఁడై పిమ్మటఁ గోటవెడలిపోవుటకుఁ జక్రవర్తి సిద్ధమైయుండెను. ఆసమయమునఁ జక్రవర్తియు భీమసింగును నిట్లు మాటాడిరి.

చక్రి—నేను మీరు చేసినమర్యాదలకుఁ జాల సంతోషించి నాఁడను. ఈవఱకు నేను మిమ్ము జేసినయవమానములకు నాకు విచారమాఁగ నున్నది. ఇఁకముందు మీరును మేమును స్నేహితులమై యుండవచ్చును.

భీమ—మీ యిత్తము వచ్చినట్లు చేయవచ్చును. మానహాని కంటెఁ బ్రాణహాని మేలు. మే మెవరికైనను వెఱచువారము కాము.

చక్ర—అవును. నేను మీ సంతతి నెఱుఁగక దుర్మార్గుల యోజనమువలన మీ దేశముపై దండెత్తినాఁడను. క్షమింపవలెను.

భీమ—క్షమియించుట యేల? పొరపాటునకు నెవ్వ రేమి చేయఁ గలరు?

ఇట్లు చక్రవర్తియు భీమసింగును, మాటాడుచుండ నొంటిగ దొరకినమహామ్మదీయవిభుని వధింపవలెనని కోరిక యేరికిని జనింపదయ్యె. అంతటఁ జక్రవర్తి శిబిరమునకు మరలఁ బ్రయాణమగుటచే భీమసింగు చక్రవర్తిని సాగనంపుటకుఁ దనకోట విడిచి కొంతదూర మొంటరిగ సాగి పోయెను. అపరిమితములగు కొన్నిమాటలఁ జెప్పి మరలఁ జక్రవర్తికి భీమసింగు కదనసేనాని వేశము దాఁకఁగాఁ బోయెను. అప్పుడాకస్మికముగ నదివఱకుఁ జక్రవర్తిచే నియమితులై పొంచుండి యుండినకొఱకు తురక సైనికులు భీమసింగుమహారాజు పై నొక్కపెట్టునఁ బడిరి. మనోధైర్యమునన హిమాద్రియగు భీమసింగు ఘోరమైనయీమోసమునకు నాశ్చర్యపడి తనకత్తితో ననేకభటుల నాపెను; కాని సైన్యము లపారముగ నుండుటఁబట్టియు రాజపుత్రులు దూరముగా నుండుటఁ బట్టియు భీమసింగు విజయమొందఁ జాలక యలసియుండ రహిమానుఖాను వచ్చి యాతని పైఁ జేయి వైచి నిన్ను ఖైదుగఁ బట్టికొన్నాము. రా రమ్ము' అని లాగెను. అప్పుడు మహామ్మదీయప్రభువులు వచ్చి రాజపుత్రసింహమును గొఱఁబట్టిరి. పద్మినిని సమర్పించినఁగాని బంధవిమోచనము

జేయుట లేదని చక్రవర్తి స్పష్టముగ నుడివెను. భీమసింగు మ్లేచ్ఛుర చేఁ జిక్కినవార్త చిత్తూరుకోటలోఁ దెలిసినపుడు కోటలోనున్నవారి దుఃఖ మింతింత యని చెప్ప నలవి కాదు. దుర్నిరీక్ష్యప్రతాపుండగు భీమసింగను శూరుఁడు శాత్రవసైన్య మను పశ్చిమాంబుధి నడఁగి పోవుటచే నపు డప్పద్మినీముఖారవిందము వికసహీనత నొందెను. నగరమున నాబాలగోపాలముగ జనులు భోజనములు మాని దుఃఖావేశముచే మాటలాడఁ జాలరైరి. కత్తి నటువైచిన నొకరిమొగమునను నెత్తురు చుక్క లేకుండెను. కోటయు మేడలు నుద్యానవనములు మందిరములు వెలవెలఁబాఱుచుఁ జిన్నఁబోయెను. సైనికులెల్లనుస్వరస్వరము దిగులునొంది యుండిరి. మదనసింగు తనవంటిసాహసికులు కొందఱితోఁ జక్రవర్తిసైన్యముపైఁ బోవ దలంచెను గాని యాపడుచుదనపు ప్రయత్నమును గోరాసింగు మాన్పెను. అనంతరము రాజపుత్రవీరులు నిజమందిరముల కరిగి యారాత్రి కర్తవ్యము నూహింపుచుండిరి. ప్రతాపసింగును మదనసింగును విచారముతో నింటికిఁ జనిరి. మదనసింగు తన ప్రియురాలి క్షేమమును గనుఁగొని తరువాత నొక కుర్చీమీఁదఁ గూర్చుండినపుడు మెల్లఁగ సువర్ణబాయి వానికడకు వచ్చికూర్చుండి యిట్లని చెప్పనారంభించెను. నాయనా! నాదొక చిన్నమాట కలదు. నీకీబాలికపై నెట్టిప్రేమ కుదిరెనో నేనెఱుఁగను గాని యిది దౌర్భాగ్యురా లని తోఁచుచున్నది. చెలిమియును గునిసి మూఁడు దినాలకంత యందముగఁ గనఁబడలేదు. అందమున్నంత నీదగ్గఱ దొంగతనము కూడ నున్నది. ఈదినమున నావజ్రపుటుంగరము పోయినది. అది తీసి నటు దాసీజనులు చెప్పినారు. అది నీప్రియురాలగుటచే వారేమియు ననఁజాలకుండిరి. అని తల్లి పలికినమాటలు శూలములవడువునఁ దనచెవులఁబడ మదనసింగు దుఃఖమునకు మితము లేక పోయెను. గాని తల్లి యబద్ధ మెన్నఁడుఁ దనతోఁ బలుకదని తానెఱిఁగి యుం

సేవకులు చేసినమాయ యనినమ్మి తల్లితో 'అమ్మా! హేమలతపయి నీకుఁ బ్రాకారణముగ నరభిప్రాయము కలిగినది. ఆమె సద్గుణపుంజము సుమీ. నీకు నికఁ గడమీఁద నిజము తెలియును. నీవు మాటలచే నన్ను బాధింపకుము' అని పలికెను. 'ఎట్లయిన నీవు దీనిని వివాహమాడ వలను గాదుసుమా' యని సువర్ణాబాయి లోపలికేగెను. మదనసింహు నందేహాస్పదహృదయముతోఁ దనప్రియురాలున్నగదిలోనికిఁ బోయెను. అచట మంచముపైఁ బన్నుండి యున్న యాబాలిక మేలిముసుఁగు వెంటనే మొగమున వైచికొని వందన మొనర్చుచు మదనసింగుపాదముల పైఁబడి యిట్లు చెప్పసాగెను. 'ప్రాణేశ్వరా! మీ తల్లిగారును సేవకులు ను నన్నవమానించుచున్నారు. నేనెందైనను బడి మృతిపొందుటకు సిద్ధముగ నున్నాను. మీ కార్యము చేసి పోవలెనని జీవించియుంటిఁ గాని యిదివఱకే నేను మృతినొందవలసినది. నామీఁద మీకింత నిర్దయ బూనుట ధర్మము గాదు. మాతాతగారు మీకుఁ జేతిలోఁ జేయి వైచి నన్నప్ప గించినాఁడు గదా' యని విలపించుచున్న ప్రియురాలిమాటలకు హృదయము కరఁగ మదనసింగు నిరుత్తరుఁడయ్యెను. ఆమె యంతటితో నిలువక మూఁడుత్తరములఁ దీసి నాపక్షమై మహారాణా రాజసింగు ప్రముఖులకు వ్రాసినయుత్తరములఁ జూడుఁడు. అందు నాసత్ప్రవర్తనమును గూర్చి యాయన యెట్లు శ్లాఘించినాఁడో మీరెఱుఁగుదురు' అని యుత్తరములఁ జేతికిచ్చెను. మదనసింగు నాఁటిం జకువ్వుకొననగు వాఁత నారాత్రి తనప్రియురాలివిషయమగు విచారము ననుభవించి గురు గూర్చిన చింతయుఁ దన్ను బాధింపఁజేయుటచే నాయోగితోఁ దనకాలమును గడపుట యుచితమని యెంచి యాతనిమఠమున కరిగెను. విచారమును సూచించుచున్న యాతని మొగమును జూచి యోగి కారణమును జాల సారులు తెలిసికొనియడుగఁగ మదనసింగు తనప్రియురాలి విషయమయిన చర్య నెఱింగించెను. హేమలత మదనసింగుని యింట నివసించు

చున్నదని యోగివిని యీమెపయి నపనింద వచ్చినందులకు చింతించి మదనసింగుతో 'ఆమె వచ్చినదాని తల్లిదండ్రులు తెలియక పైనెట్టి నిందవచ్చెను? ఆమెను నేను జూచి మాటాడవలె నని యున్నది. నీ కేమయిన నభ్యంతరము కలదా?' అని పలికెను. తన కెట్టి యభ్యంతరము లేదని మదనసింగు త్తరముజెప్ప యోగి తత్క్షణమే వారియింటికి గాత్రి పయనమయ్యెను. మదనసింగు యోగితో గృహముఁ బ్రవేశించి బాలిక యున్న గదిఁ జేరి యామెను జూపెను. ఆమెతోఁ గొన్ని రహస్యము మాటలాడవలసి యున్నదని యోగి చెప్ప మదనసింగు వెలుపలి కరిగెను. తరువాత యోగి బాలికకడ కరిగి 'అమ్మా! జ్వరము నిందాదిగా నున్నదా? యని యడిగెను. దానికామె యుత్తరముచ్చియక యోగిపై నూరక చూచుచుండ నతఁడును నీవెందుండి యిక్కడకు వచ్చినావు? కుమారీ, యని యడుగ నామె మాటలాడదయ్యె. యోగి యామె హస్తమును బట్టికొని 'నీవు నాపుత్రికవు. సిగ్గుపడకుము' అని ప్రియము లాడ నామె సిగ్గు వదలి మాటలాడుటకు సమ్మతించెను. వారిట్లు మాటాడిరి.

చిదా—నీవు నేటిదాఁక నెందున్నావు? ఎవరిసంరక్షణమున నున్నావు?

బాలి—నే నాయలిఘురులో రాజులయింట నుంటిని.

చిదా—నిన్ను పాలినుండి యెవరు తీసికొని వచ్చినారు?

బాలి—ఆగడబిడనుండి నేనే వచ్చినాను. నన్నెవరుఁ దే లేరు.

ఈపలుకులువిని చిదానంద యోగి యనుమానపడియామె మేలిముసుఁగు దీసి మొగముపై పుప్పాడఁజూచి మరల నాముసుఁగిడి యావలకు వచ్చిమదనసింగుతో 'నీమెకు నీనడుమ గలిగినకష్టములచే మతిచాంచల్యము సంప్రాప్తమైనది. నాకడ కంపుము. నేను మందులనిచ్చి రెండుదినములలో జాడ్యముకుదురునట్లు చేసెదను' అని లోని కరిగి

బాలికతో 'అమ్మా! నీకు మదనసింగు తప్పక భర్త కాఁగలఁడు. నీకు శరీరమునకుఁ గొంచెము రుగ్మత కలదు. నామఠమున నిన్ను రెండుదినము లుంచుకొని మందిచ్చి పంపెదను రా!' యని చెప్పి మదనసింగు సమ్మతి మీఁద నామెను గొనిపోయెను. మదనసింగును చింతాక్రాంతుఁడై యారాత్రి యంతయుఁ గొంచెము నిద్రరాక కలవరపడుచుండెను. యోగి మఠమునకు బాలికను గొనిపోయి యామెకు నిద్రవచ్చు తనప్రియశిష్యుఁడైన నవాశివుని బిల్చి యాకన్నదాని విషయమున నాతనితో నేమో చెప్పి యారాత్రి తానును సుఖముగ నిద్రించెను.

పదియాఱవ ప్రకరణము.

ఆమఱునాఁ డుదయమున నిద్ర మేలుకొనకముందే సేవకు లరుదెంచి మహారాణాగారు రమ్మని వర్తమాన మంపి రని చెప్ప మదనసింగు వస్త్రాలంకారములఁ దాల్చి తనయశ్వముపై నెక్కి మఠమునందున్న తనప్రియురాలి యోగక్షేమము నరసికొనుటకు యోగియొద్దకు వచ్చెను. యోగి మదనసింగును రహస్యముగ నొకగదిలోనికిఁ గొనిపోయి యాతనితో 'బాబా! యీపడుచు హేమలత గాదు. పాలిగ్రామమున నుండెడి రాధ యను దాసిసుమీ. దీనివిషయమై దయఁ దలఁపక నేను దగినట్లు శిక్షించెదను. నీదారిని నీవరిగి పనిఁజూచికొనుము' అని చెప్పెను. ఆపలుకులు విని మదనసింగ త్యంతాశ్చర్యము నొంది తన్నట్లు మోసపుచ్చిన రాధ శిక్షార్హురాలని యొప్పుకొనెను. కాని స్త్రీయగుటచే క్షమించి ప్రాణహాని చేయకుండఁ జేయుమని యోగిని బ్రార్థించి తాను గోటకరిగెను. అప్పటికిఁ బ్రతాపసింగు గోరాసింగు మొదలగు

ప్రధానయోధులు వచ్చి దర్బారునఁ గూర్చుండిరి మదనసింగుదన కుచితమగు నాసనమునఁ గూర్చుండి భీమసింగునమ్లేచ్ఛులబారినుండి తప్పించుటకుఁ దగునుపాయ మాలోచించు చుండెను.

అప్పుడు గోరాసింగు లక్ష్మణసింగునుసభ్యులనుజూచి యిట్లనియె. మన మీసమయమునఁ జక్రవర్తి యొద్దకు మదనసింగును రాయబారిగ నంపుదము. అంతటి న్యాయముతోఁ బ్రవర్తించిన మాయెడ నీతఁడింత యన్యాయముతోఁ బ్రవర్తించుట సత్పురుషోచితము కాదని చక్రవర్తికి నతఁడు దెలిపి యతని కోపము నతని కెఱిఁగించినను నతఁడు నానమాట కియ్యకొనఁడేని నగుచర్య జరుపుదము. అని గోరాసింగు నుడువ నంద అది యుక్తమని మదనసింగును సందేశార్థమరుగుమనిరి. మదనసింగు స్వామికార్యార్థ మెంతటిసాహసకార్యమునైన నాచరింప నుద్యుక్తుఁడగుటచే నీకార్యమునకు సమ్మతించెను. అతఁడు మరలనింటికి రాక సువర్ణబాయికడ సెలవుగైకొనక కొలువునున్న పినతండ్రికి నమస్కరించి యతనిచే నాశీర్వచనములఁ బడసి గానావద్ద సెలవుగైకొని చక్రవర్తిసమ్ముఖమునకుఁ గొందఱు సేవకులతోఁ బోయెను.

ఇటఁ జిదానందయోగి యరుణోదయమున లేచి స్నానసంధ్యాదికములఁ దీర్చికొనిన దాసీవుచేరన్పంపఁబడిన మంగలివానినొకచోట గూర్చుండుమని గాడిన నొక చెట్టునకుఁ గట్టించి రాధను దనకడకుఁ బిలిపించి మహాగ్రహముతో 'ఓసీ మూర్ఖురాలా! నీసంగతి నే నెఱుంగుదును. నీవు పాలిగ్రామములోనుండు రాధవు. చిత్తూరు నీ వెట్లువచ్చితివి? అని యడిగెను. అది భయసంభ్రమములచే నోడ లెఱుంగక కొంతసే పుండి తెలిసి యింక బొంకిన కార్యము లేదని యిట్లనెను. 'స్వామీ! మదనసింగు పాలిగ్రామమునకు వచ్చినపుడాయనమీఁద నాకు వెఱ్ఱిమోహ ముదయింప నాపుకొనలేక హేమలత ఖానుపాలయిన దని యెంచి నేనామెవేషము వైచికొనివచ్చి నాకర్మవశమునఁ

బట్టుపడితిని. నాకుఁ బ్రాణదానము జేయవలెను. నేనుమీబిడ్డను' అని యోగిపాదములపైఁ బడి హృదయము కరఁగునట్లు రోదనమారంభించెను. యోగి జాలిఁగొని ప్రాణదానము జేయుటకు వాగ్దానముజేసి దానిని దొడ్డిలోనికిఁ దీసికొనిపోయి తానొక చేయియు సదాశివుఁడొక చేయియుఁ బట్టికొని యావనపరిపూర్ణురాలగు నామెను వికృతాంగిగ నొనర్పఁదలఁచి క్షౌరము జేయుమని మంగలి కాజ్ఞయొసఁగ వాఁడు తుమ్మెదరెక్కలవలె నల్లనైన నిడుద లగు గాఢశిరోజములభారము బాపి విధవవలెఁ జేసెను. వికృతాంగియగు నామెను యోగి తత్క్షణమె గాడిదపైఁ గూర్చుండ నియమించి చిత్తూరునగరమున వీథులవెంటఁ దిప్పించెను. గ్రామనివాసులెల్ల మందలు మందలుగ నామెను జూడ వచ్చి కడుపులు పగులునట్లు నవ్వసాగిరి. ఇట్లు సంభవించిన పరాభవము భరింపలేక రాధ యాపూఁట నగరమువిడిచి గ్రామాంతరము బోయెను. అక్కడ మదనసింగు చక్రవర్తి శిబిరమునకుఁ జని తనరాక నతని కెఱింగించెను. అక్కడ మదనసింగువంటి శూరశిఖామణిని శత్రుమండలమున లేకుండఁ జేయుటకుఁ జిరకాలమునుండి ప్రయత్నించుచున్నచక్రవర్తి యాతనిరాక విని రహిమానుఖానునకు వర్తమానము నంపెను. రహిమానుఖాను మదనసింగుపైఁ గలయసూయచే నాతని రాయబారము విననక్కఱలేదనియు వెంటనే యాతని జెఱఁ బెట్టఁ దగుననియుఁ జక్రవర్తికి నాలోచన చెప్పెను. చక్రవర్తి తత్ప్రకారముగ మదనసింగును గారాగృహమునఁ బెట్టించి రహిమానుఖానును నచటఁ గావలియుండ నాజ్ఞాపించెను. మదనసింగు ననుచరులలో నొకఁడు సత్వరముగఁ బఱతెంచియతనియవస్థను బ్రతాపసింగునకు విన్నవించెను. భీమసింగు చెఱలోఁ బడిననాఁ డెట్లు చిత్తూరునదుఃఖమునొందెనో యట్లే నేఁడును మదనసింగువిషయమై దుఃఖమునొందెను. ప్రతాపసింగు విచారమునకు నలవి లేదు. సువర్ణబాయికిసంగతి తెలిసినప్పుడు

గాలితాకున నేలపైఁ బడుతీఁగవలె నామె మూర్ఛవోయి, తెలిసినతరు
వాత నన్నపానములు ముట్టక దుఃఖపారవశ్యమునొందియుండెను. ఆ
దివసమెల్ల మహమ్మదీయశిబిరమున మహానందముతోడను రాజపుత్ర
శిబిరమున దుఃఖముతోడను గడచిన వెనుక మఱునాఁ డుదయమునఁ
జక్రవర్తి మదనసింగును జెఱఁబట్టి గుడారమునకుఁ జని యొకపీఠముపై
నాసీనుఁడై యతనిని దనయెదుటకుఁ దీసికొనిరమ్మని యాజ్ఞాపించెను.
భటు లట్లే దోడితేర మదనసింగు తనకష్టములకై యెదుట నిర్భయ
ముగ నిలిచియుండెను. ఆతని ధైర్యసంపదకుఁ దనలోఁ జక్రవర్తి
యచ్చెరువడి వానితో నిస్సందేహముగా నిట్లని చెప్పఁదొడంగెను.
"ఓయీ కాఫరు! రాజపుత్రా! నీవు మాచేఁ బడినావు. సింహబారి
నుండి దక్కించుకొనవలెనని యున్నపక్షమున నా కార్యము జక్కఁ
జేయుము. పద్మిని మాకు సమకూర్చునట్లు మీభీమసింగునకు సలహా
చెప్పి కార్యసాఫల్యము గావింపుము. అటయిన నీప్రాణసంరక్షణ
మొనర్చుటయెగాక భీమసింగునువిడుచుటయు నీకనేకవిధములను బహు
మానములను నొసఁగుటయుఁ గూడ నగును. లేకున్న నీవు మరణ
దండన విధింపబడును. నీసుందరకాయమును నీపరాక్రమమును జూడ
నాకు జాలి యగుచున్నది. నీవు మరణమును గోరెదవా నీప్రాణము
లను రక్షించుకొనఁ గోరెదవా? అని చక్రవర్తి పలుక మదనసింగు
మహాకోపోద్దీపితుఁడయి నేత్రద్వయము చిఱునిప్పులవలె జేవురింప
మొగమెఱ్ఱబారఁ, బరవశుఁడై తాను మ్లేచ్ఛసార్వభౌముని స్వాధీనము
నం దుండుటయుఁ దనకు మరణము సంప్రాప్త మగుటయు మఱచి
నిర్భయముగ నిట్లు పలికెను. "ఛీ! నీదురాలాపముల నింకఁ గట్టి
పెట్టుము. నీవు పౌరుషవంతుఁడవనియు, మానాభిమానములు గల
వాఁడవనియు నే ననుకొంటిని గాని యింత నీచుఁడవని నే నెన్నఁ
డెఱుఁగను. నీకు భీమసింగుమహారాజుభార్య యగు మహాపతివ్రత

పద్మిని కావలయునా? మేము ఉత్తమక్షత్రియవంశసంభూతులము గాని కులకళంకులము గాము. మాకు మానాభిమానములే తల్లిదండ్రులు. ప్రాణములఁ దీసివేయుదు నని నీవు బెదరించుమాత్రమున తుచ్ఛప్రాణములకు జడిసి నీచకర్మము నొనర్తు మనుకొంటివి కాఁబోలును! ఈ తుచ్ఛకర్మముల నొనర్చి జీవించుటకంటె మాకు శూరజనసులభమగు మరణమే మేలు. పరాక్రమవంతుఁడవేని యీదుర్భాషలుడిగి కత్తి గట్టి మాతో మగవాఁడవై పోరుము.' అని యనేకభంగుల నిందించుచున్న మదనసింగుమాటల కాశ్చర్యపడి చక్రవర్తి మేర మీఱిన కోపముతో 'నీదుర్మార్గుని జంపివేయుఁడు' 'వీనినాలుకను గోసి మెఱుగాఁ గాలిన యినుపకడ్డీను వీనికన్నులలోఁ జొప్పించి పిమ్మటఁ దలఁదెగవేయుఁడు, అని రహిమానుఖానున కానతిచ్చి తత్క్షణమె యాగుడారము నుండి వెలుపలికిఁ జని భీమసింగును జెఱవెట్టిన గుడారమున కరిగెను. కామపీడచేఁ జక్రవర్తికి యుక్తాయుక్తజ్ఞానము నశించినందున నతఁడు భీమసింగుసమ్ముఖమునఁ గరిగి తన హృదయపద్మమును బాయకుండిన పద్మినీసంయోగమును దనకుఁ గూర్పవలసినదని యాతని వేఁడుకొనెను. కీచకునిమాటలఁ గలఁగిన భీమసేనునివలెఁ జక్రవర్తిమాటలఁ గలఁగి భీమసింగు రౌద్రరస మొల్కఁబల్కెను. 'అపకీర్తితోఁ జిరకాలము జీవించుటకంటెఁ గీర్తితో మరణము నొందుట యుత్తమము. రాజపుత్రరక్తము నరములయందుఁ బ్రవహించునంతకాలమును, కంఠమునఁ బ్రాణము లుండునంతకాలమును భీమసింగు మరణమునకు వెఱచి నీచ్యమున కొడంబడు నని స్వప్నమునం దయిన నమ్మకుము. నాకు మరణము మాటవంటిది కాని భయకారణము కాదు. నాకు మరణము సంభవించినను సరె రజపుత్రవంశములు నిర్మూలమైనను సరె నేనట్టి కార్య మొనర్పను' అని ప్రత్యుత్తర మియ్యగా నమ్లేచ్ఛచక్రవర్తి భీమసింగుమదనసింగుల నిర్వురఁ జంపివేయవలెనని సంకల్పించుకొనెను.

అందుచేత మదనసింగును తత్క్షణమే యంతమొందింప వలదనియు మఱునాఁడు భీమసింగుతోఁగూడఁ దుదముట్టింపవచ్చుననియు రహిమానఖానుతోఁ జెప్పెను. కాని మరల నారాత్రి కొందఱి యాలోచనముచేసినపైన భీమసింగును వధించుట మానుకొనెను. ఇప్పటికైనను బద్మినిపైఁ దనకాస నశింపనందున భీమసింగును జంపిన వ్యవహారము మొదలే మోసమగుననియు నతఁడు సేమముగ నుండిన రసపుత్రులు పద్మినీదేవి వద్దకే నెటికైనఁ బంపి యాతని ప్రాణముల రక్షించుకొందురనియు నమ్మి భీమసింగునకు మరణదండన మాన్పెను. మదనసింగు దానామఱునాఁడు శిక్షితుఁడయ్యెను. రహిమానుఖాను కార్యనిర్వాహకునకు నియమింపఁబడినందున యాతని యాసంగను వర్తకునిదుస్సాధ్యమైయుండెను. అసుధ్యావహ్వానయిన యుసుకళ్లను పాలిమిలోఁ బెట్టి మెల్లఁగఁ గాల్పించుచుండెను. ఆసాయంకాలమునందు రహిమానుఖానువద్దకు నొకఁడు వచ్చి స్వామీ! హేమలత చంద్రసేనునిగుడారములోనేయున్నది. ఆ రాత్రి చంద్రసేనుఁ డామెను గొనిపోయెనని విన్నాను మీఁద మీచిత్తము' అని విన్నవింప నాఁటఁబోయిన తీర్థమెదురయినట్లు తనహృదయమును బీడించు కన్యక శిబిరమున నుండుటకు సంతోషించి రాత్రి రెండుగడియలైనతరువాతఁ దనయశ్వము నెక్కి ఖాను చంద్రసేనుని గుడారమున కరిగి యాఁడుబిడ్డ తనకు నెట్టుకనపేనని తనను సమర్పింపుమని యాతనిఁ బ్రతిమాలుకొనెను. ఆతని మాటలను నతని దుర్వర్తనమునకును జంద్రసేనుఁ డచ్చెరువంది యాతనితో 'మేము రాజులము, మీరు తురకలు; మాకన్యనెట్లు మీకియ్యఁగలమని యడిగినావు? చాలుచాలు నీపరియాచకములు కట్టిపెట్టుము. లేకున్నఁ జక్రవర్తితో నిది చెప్పెదను.' అని మదలించెను. రహిమానుఖాను వెంటనే తిరిగి భగ్నప్రయత్నుఁడై కుటీరమునఁ జింతిల్లుచుండెను. చంద్రసేనుఁడు నెట్టనే చక్రవర్తిసన్నిధి కరుగుదెంచి వినయపూర్వకముగ జరిగిన వృత్తాంత

మంతయు నెఱింగించెను. రహిమానుఖానుయొక్క దౌర్జన్యమునకుఁ జక్రవర్తి మండిపడి చంద్రసేనకుఁ బంపి ఖానును బిలిపించి కఠినముగ నాతని మందలించెను. అంతటఁ దనమీఁద నేరము దప్పించికొనుటకు ఖానుపాయమును వెదకి తుద కొకపన్నుగడ నూహించి యేలికతో నిట్లువిన్నవించెను. 'మహాప్రభూ! ఆతనివద్ద నున్నబాలిక నిజముగ నప్సరస పద్మినివలె నుండును. పద్మిని కామె బంధువని విని నామె నెట్లయినఁ దమకు సమర్పింపవలెనని చంద్రసేనుని నే డిగితిని గని యాకన్యనానిమిత్తముకాదు' అనివిన్నవించిన ఖానుమాటలచే వదన వికార ముదయింప ఖానుపై దయఁజూపి యాంపగ నామె చంద్రసేనుని రప్పించి హేమలతను దనశిబిరమునకుఁ దీసికొనిరావలయునని యాన తిచ్చెను. ఆమాటలువిని చంద్రసేనుఁడు నిర్విణ్ణుఁడై యగురహిమాను ఖాను మాయగాఁ దెలిసికొని చక్రవర్తి సమ్ముఖమున మాఱుమాటాడ లేక సరేయని వెడలెను. మార్గముఁ బోవుచుఁ దానింతకాలము దిక్కులేని రాచకన్నియమర్యాదగాపాడి తుదకు నిర్దయాత్ముఁడగు నన మహమ్మదీయచక్రవర్తికప్పగింపవలసివచ్చెనని విచారమునొందుచు గుడారమునకు వచ్చి యతఁ డావార్త దమయంతికిని హేమలతకును దెలియఁజేసెను. హేమలత యవ్వచనములాలకించి సకలదీనులకును న్యాయమొసఁగి స్త్రీలఁ జెఱబట్టుదురాత్ముల శిక్షింపవలసిన చక్రవర్తి యే స్త్రీలఁ జెఱుపఁదలంచినపుడు తనమర్యాద నిల్పుట దుర్ఘటమని నిశ్చయముగ నమ్మికొని దైవముపై భారమువైచి యొంతె. తవారి నాశ్రయించిన నెన్నిదినములకును దనకష్టముల కంతము సంభవింప దయ్యెనని యారాత్రియెల్ల విచారించుచుండెను.

పదునేఁడవప్రకరణము.

హా దైవమా! నన్నింతదిక్కుమాలినదానిఁగ నేలఁ జేసితివి. పవిత్రమగునట్టియు గౌరవముగలిగినట్టియు రాజపుత్రవంశమునఁ బుట్టి తుదకు నిర్భాగ్యురాలనయి శివప్రసాదుపంచను గొన్నినాళ్ళును జగద్రసేను యింటఁ గొన్నినాళ్ళును వసియించి మహమ్మదీయులబారిఁబడుచున్నాను. నాకేల మరణముగలుగఁజేయవు? హా తాతా! ఎందున్నావు? అయ్యో తల్లీ! నా బాల్యమునందె నీవు మృతినొందుటచేత గద నాకిట్టి యనర్థసంభవించినది. కడుపులోనున్న దుఃఖము నెల్లఁ దెలుపుకొందమన్న నిరుపార్శ్వములబంధువులైన లేరు. నేనేమి చేయుదును. మరణమే నాకు శరణమగుఁ గాక! బలవంతముగఁ జక్రవర్తిచే నవమానింపఁబడుటకంటె మర్యాదగ మృతినొందుటమేలు గద' అనితనలోఁ దాననుకొనుచున్న హేమలతవద్దకు జగద్రసేను వచ్చి యామె గౌరవమును గాపాడలేకుండినందులకు విచారించుచు 'అమ్మా! యీదినమున నిన్నుఁదప్పక తీసికొనిరావలసినదని చక్రవర్తి మరల నాకు వర్తమానము నంపినాఁడు. ఈమాటనీతోఁ జెప్పఁజాలక నేను సందేహించుచున్నాను. ఏమిచేయుటకును దోఁచదు. అయినను నాప్రాణముల నీనిమిత్తము పోఁగొట్టుకొందును. నామరణాంతమున గాని నీకుఁ బరాభవము సంభవింపదు. భయపడకుము' అని పలుక హేమలత యామాటలు విని 'నానిమిత్తము మీరు మృతినొందవలదు నాకవమానము ఘటిల్లెడుపక్షమున నాచేత నున్నవజ్రమును నూరుకొని త్రాగుటకు సిద్ధముగ నున్నాను. నావజ్రపుటుంగరమె నాయవమానమును బాపఁబోవును. అచటనే నీవలెను మృతిపొంది యున్నమాతాతను సత్వరమె నేను గలిసికొందును.' అని యాత్మహత్యకు సిద్ధముగ

నున్న సుందరాంగికిఁ బ్రత్యుత్తరమీయఁజాలక 'మరల నొకపర్యాయము నీవిషయమై ప్రయత్నించెద' నని చంద్రసేనుఁడు కన్నీళ్ళతో వెడలి పోయెను. హేమలత ప్రతిక్షణమును దనకొఱకుఁ బల్లకి వచ్చు ననియెంచుచు మృత్యుదేవత రాక కెదురు చూచుచుండెను.

ఆదినము దశమైనదిమొదలు రహిమానుఖానుఁ మదనసింగును దుదముట్టించు మహోత్సవమునకుఁగాను మహానందముతో నుండెను. హేమలత తన సంయోగమునకు సమ్మతించుటచేతను నామెనైనఁగని చేర్చుకొనఁ దలఁచి చక్రవర్తి కామె నెఱింగించెను. ఆకారణముచే నతఁడు రెండురెట్లు సంతోషముగ నుండెననుటకు సందేహము లేదు. జాముప్రొద్దెక్కినతరువాత మదనసింగును బూర్వప్రకారముగ వధింపవలసినదని చక్రవర్తియొద్దనుండి ఖానున కుత్తరువు వచ్చెను. వెంటనే ఖాను మిగులనెత్తుగఁ గాలి యినుపకట్లను బట్టించుకొని యిరువురు సేవకులతో మదనసింగు వసియించుకారాగారమునకుఁబోయి మదనసింగునుజూచి మరణమునకు సిద్ధముగనుండుమని చెప్ప ఖానుతో నతఁడు దనకు మృత్యువు తృణప్రాయమనియుఁ దాని సిద్ధముగనుండెననియు ధైర్యగాంభీర్యములఁ బలికెను. అంతట ఖానుకోపమునఁ బండ్లు పటపటఁగొఱుకుచు నినుపకట్లను మదనసింగు కన్నులపైఁ గొట్టి కాల్పుడని సేవకుల కానతిచ్చెను. సేవకులును నరహత్యయందాసక్తిలేనివారగుటచే యజమానునియాజ్ఞ తప్పక నామె శిరసావహించి కాలినయినుపకట్లనెత్తిపట్టికొని మదనసింగునసమీపమున కరిగిరి. వెంటనేనాదుఁడు సింగును నెనుకకుఁబడఁద్రోసియ దగ్గఱనే యిరువురుసేవకులు మదనసింగు రెండుచేతులు నొకతాటితో బిగిచికట్టి పాదముల బొటనవ్రేళ్లను గూడబంధించిరి. ఇప్పుడు మదనసింగు మనస్సున నీశ్వరధ్యాన మొనర్చుచుండెను. 'ఇప్పుడైనఁ జక్రవర్తిమాట వినుదువేని నిన్ను రక్షించెదను. అట్లు చేసెదవా?' యని రహిమానుఖానడుగ నిర్భయముగ నతఁడు

నేనట్లు చేయను. నీయిష్టము వచ్చినట్లు చేయుము' అని యుత్తర మిచ్చెను. అపుడు వారినుపకట్టులుగ నున్నలదగ్గఱకుఁ దెచ్చునప్పటికి వెనుకనుండియొక సేవకుఁడఱచుచువచ్చి, 'నిలువుఁడు, నిలువుఁడు చంపవద్దని కేకవైచెను. ఆమాటలు విని రహిమానుఖాను తిరిగిచూచి యీ మనుష్యుఁ డెవ్వఁడని యడుగుచుండ నతఁడు సాహెబుతో వధ నాఁపవలసినదనియుఁ జక్రవర్తి ఖానునురమ్మనెననియుఁ జెప్పెను. ఆఘోర కృత్యము నాఁపి ఖానుమదనసింగుబంధములను విప్పించి చక్రవర్తిగుడారమున కరిగెను. చక్రవర్తి యెదుట రసపుత్రుఁ డొకఁడు కూర్చుండెను. ఖానునుజూచినతోడనే చక్రవర్తి రసపుత్రునివంకఁ దిరిగిరాయబారమును వివరింపుమని కోరెను రాయబారములు నడపుటయందు మిగులనేర్పు గలదుర్గసింగు చక్రవర్తితో నిట్లనియె. 'అయ్యా! రాణాయును శ్రీపద్మినీదేవియు విన్నవింపు మన్నసంగతులను నేను మీతో మనవి చేయుచున్నాను. భీమసింగుగారినిమదనసింగునుమీరు చెఱనుండి విడిపింతురేని పద్మినీదేవిమీభార్యయైయుండుట కొప్పుకొన్నది. ధర్మపాలనరక్షణమునకును, దనకాయము నైన నర్పింపఁదలఁచిపద్మిని మీసాంగత్యమునకు సమ్మతించినది.' అని దుర్గసింగువిన్నవింపఁ జక్రవర్తి యమితానందపరవశుఁడై యఱచి పీఠమునుండి లేచి రహిమాను ఖానుని కౌఁగిలించికొని దుర్గసింగును మెచ్చికొనెను. అంతటదుర్గసింగు మరల 'ఆపద్మినితోఁగూడ మానగరమునందుఁ గలగొప్పస్త్రీ లందఱు సిటకు వచ్చినాగనంపెదరు. వారేడువందలకంటె నెక్కువగనున్నారు. అందఱుఁ బల్లకులలో నెక్కివత్తురు. వారు ఘోషాస్త్రీలు కాఁబట్టి వారికి ప్రత్యేకముగ నొకగుడారమిచ్చి మహమ్మదీయులదృష్టిఁబడకుండ మీరు జాగ్రత్త పెట్టవలెను' అప్పుడు చక్రవర్తి సందేహ మెందుకు? మిగుల జాగ్రత్త పెట్టెదను. త్వరగా రమ్మను త్వరగా రమ్మను. పో పో యని కేకలు వేయసాగెను. ఇట్లు చెప్పి దుర్గసింగు

చక్రవర్తిని వీడుకొనిపోవునపుడు చక్రవర్తి రనపత్తుకొఱకుఁ దనకంఠమున నున్నరత్నములహారమును బహుమానముగా నొసఁగెను. ఆ రాజపుత్రుఁ డరిగినదిమొదలు చక్రవర్తికిఁ బద్మినిపై ధ్యాసమెక్కువగుటచే నతఁడు తీవ్రముగా మదనాగ్నిపాలయ్యెను. ఒకమాఱు సంతోషముచే వెఱ్ఱివానివలె నఱచుచు, నొకపర్యాయము సేవకులకు బహుమానము లిచ్చుచు, నొకమాఱు తోఁచకగుఱ్ఱముపైన వారు చేయు ను మదనావస్థ నొందుచుండెను. పద్మినీప్రముఖు లగువా జప్రసుందరులబల లగుటచే నాయుధపాణు లగుభటులను జూచి భయపడుదురని చక్రవర్తి నిరాయుధులై యుండునట్లు సైనికుల కాజ్ఞ యిచ్చెను. వారును నాయుధములను వదలి బాగుసిపాచేయ హాయిగనిద్రపోవుచుండిరి. మదనపీడితుఁడగుటచే నెంత సేపటికిఁ బ్రొద్దుపోకుండుటఁ దనఖాజీని రహిమానుఖానును రప్పించి వారితోఁ గొంతసేపు దనకు రాఁబోవునూతనభార్యనుగూర్చిపలుపరివిధములముచ్చటించుచుండెను. అట్లు కొంతసేపు ముచ్చటించి తనపెండ్లి నిశ్చయమనియెంచి తాను శయనించుమందిరమును జక్కగ నలంకరింప నాజ్ఞాపించి యమూల్యవస్త్రాభరణములను ధరించెను. దుర్గసింగు దెచ్చినరాయబారమునువిని యుండుటచేఁ జక్రవర్తి హేమలతమాటమఱచియుండ మధ్యాహ్నము చంద్రసేనుఁడే ప్రభుదర్శనమునకు వచ్చిపద్మినిరాకనుజక్రవర్తిముఖమున విని యిదియె హేమలత నపాయమునుండి రక్షించుట కదను యెంచి చక్రవర్తితో నిట్లనియె. "మహాప్రభూ! హేమలతను దీసికొని వత్తునా? వద్దా? ఆమె మీయొద్ద నుండినయెడల మీకొకకష్టము సంభవించును. హేమలతయుఁ బద్మినియు సవతులై యుండుటకు మహారాజపత్నియగుపద్మిని యొల్లదు. ఆమె యిందు కాగ్రహము దెచ్చికొని మరలి పోవునేమో యని నాకు భయమగుచున్నది." అని చంద్రసేనుఁ డనఁ జక్రవర్తి హేమలత తనకావశ్యకములేదని

వాక్రుచ్చెను. వ్యాఘ్రముఖమునుండి బయలువెడలినకురంగ మట్లు చంద్రసేనుఁడు సంతోషించుచుఁ బ్రభువునొద్ద సెలవుగైకొనిపోయి యావార్త హేమలతకును దనభార్యకును దెలిపి వారితోఁ గూడ నానంద మొందుచుండెను. సాయంకాల మగుటతోడనే చక్రవర్తి మధురాహారములు భుజించి యభ్యంతర మొనర్చి పద్మినీరాకనుఁ గోరుచుండెను. వచ్చిన స్త్రీజనంబుల కెల్లనొక పెద్దగుడారము వేయఁ బడి యుండుటచే వారు ఘోషాలోపలి కరుగుటకు వీలేర్పడెను. ఈమహాట్టహాసమును విని పద్మినీసాహసమునకును రాజపుత్రులయవినీతికిని రాజస్థానముయొక్క దురవస్థకును మదనసింహభీమసింగులద్భుత పడుచుండిరి. పతివ్రత యగుపద్మిని మ్లేచ్ఛరాజన భోగమున కియ్య కొనుటకుఁ గారణ ముండకపోదని చంద్రసేనాదులును, నాజరుజంగును నాలోచించిరి. నాజరుజంగు మైఁ జక్రవర్తికి రహిమానుఖాను చెప్పుడు మాటలవలనఁ గోపము నానాఁటి కధిక మగుటచేఁ గనఁబడినచోట మాటలాడుటయును మానెను. నాజరుజంగు మహోపచారము తోఁదన రాజభక్తి జూపనసమయ మెప్పుడు వచ్చునాయని దేవునిఁ బ్రార్థించుచుండెను. ఆసాయంకాలమున సూర్యాస్తమయ మైనతరువాతఁ జిత్తూరుకోటగోపురముయొక్క వరుసనుండి తురుష్క శిబిరమునకు నేడునూరుపల్లకులు రాసాగెను. పల్లకికి నల్వురుబోయ లుండిరి. కోట మొదలు శత్రువులస్కంధావారముదాఁక నేకపంక్తిగనున్నపల్లకులను మోయుబోయల యాఁకారశబ్దములవలన మహమ్మదీయులకర్ణపుటములు పగులుచుండెను. శిబిరమున నొకచోట నాలుగుప్రక్కలను దెరలఁ గట్టించి చక్రవర్తి స్త్రీలపల్లకులను నాస్థలమునకుఁ దీసికొని పొండని బోయల కాజ్ఞాపించెను. లోపలకరిగినమనుష్యులు తురకల కగపడకుండఁ దమఘోషా నిలుపుకొనిరి. శత్రుసైనికులు పల్లకుల వంకఁ జూచుచు నశ్రద్ధతో నిరాయుధులై యుండిరి. ఆపల్లకులలో

బాగరవుఁబరి చేసి పల్లకియందుఁ బద్మిని కూర్చుండెనని చక్రవర్తితో బోయలు చెప్పిరి.

పదియెనిమిదవప్రకరణము.

పల్లకులెల్ల నియమితప్రదేశమున కేగినతరువాత వానితోఁ గూడ వచ్చినదర్గసింగు చక్రవర్తియొద్దకుఁజని యిట్లనియె. అయ్యా! పద్మినీదేవి యిక మీపట్టపుదేవి యగును. కాఁబట్టి శాశ్వతవియోగము సంభవించు చుండుటచేఁ దనభర్తతో నొకమాఱు కడసారి మాటలాడఁగోరు చున్నది. అంత చేసి యొకగడియ సెలవు దయచేయింపవలెను' అని పలుకుటయుఁ జక్రవర్తి సరే యని సెలవొసఁగెను. పిమ్మట పద్మినిపల్లకి భీమసింగుగుడారమునకుఁగొనిపోఁబడ వారిరువురు నొకగడియవఱకును మాట్లాడుచుండిరి. కాని తురుష్కుఁడైన యలాయుద్దీను నిమిషమైనను వియోగమును నోర్వలేక పద్మినితో సత్వరముగా సంభాషింపఁ దలఁచియు, భీమసింగును విడువక ఢిల్లీనగరమునకు బందెగాఁ గొనిపోవఁ దలఁచియు; రహిమానుఖానును బిలిచి యూదంపతులను బట్టి కొమ్మని యానతిచ్చెను. రహిమానఖాను నిజసైన్యముతో నచటికరుగునప్పటికి రాజపుత్రస్త్రీలుండుమందిరమునుండియొకపల్లకి వారి కెదురుగ వచ్చెను. పల్లకివెంట నాయుధపాణు లగురసపుత్రులనేకు లుండి యందున్నవారిని రక్షించుచుండిరి. ఎదురుగవచ్చినవారి ప్రయాణమును నివారించుటకు మ్లేచ్ఛభటులు ప్రయత్నించిరి. కాని రసపుత్రులు నిలుపనందున వారలకిరువురకును సంకులయుద్ధము జరుగసాగెను. అంతలో భీమసింగు పాఱిపోవు చున్నాఁడని మహాధ్వని యొకటి శిబిరమున వ్యాపింప రహిమానఖాను మోసమేదో సంభవించిన దని తెలిసికొని ప్రాణభయము మాను నగ్గ యొంచి వడివడిఁ జక్ర

వద్దఁ బరుగెత్తి విచారముతో "స్వామీ! మోసము. మోసము జరిగినది." అని యఱచెను. అల్లాయుద్దీను క్రిందపడి లేచి యది యెట్టి దని యడుగ ఖాను తొందరతో నిట్లు చెప్పెను. "మహాప్రభూ! పల్లకులలోఁ గూర్చుండి వచ్చినవారు స్త్రీలు కారు ఒక్కొక్క పల్లకియందొక రసపుత్రవీరుఁడు కూర్చుండెను. పల్లకుల మోయువారందఱు రసపుత్రసైనికులే కాని బోయలు కారు. వారు బోయవేషముల దాల్చి పల్లకులలో నాయుధములఁ దెచ్చికొన్నారు. మనసైనికు లశ్రద్ధగ నున్నందున మన మీదినమున మోసపోయితిమి. భీమసింగు పల్లకిలోఁ గూర్చుండి కోటకుఁ బాఱిపోవుచున్నాఁడు. నేనాతని నాఁపఁజాలనైతిని,," అని ఖాను విన్నవించుచుండఁగ జక్రవర్తి నిశ్చేష్టితుఁడై కొంతసేపటికొకతెలివిఁ గాంచి రాజపుత్రులు పన్నిన మహావిపత్సముద్రమునఁ బడి తానును దన సైనికులును వ్యాకులత నొందవలసివచ్చెనని చింతించి ధైర్యమును దెచ్చుకొని "హా పఠానులారా! హా మహమ్మదీయులారా! హా సైనికులారా! [illegible]! అదే నా దురదృష్టము! అదే అదే అల్లా, అల్లా, అల్లా, అయ్యో! [illegible] పట్టికొనుడు. అయ్యో [illegible] పట్టికొనుఁడు. [illegible] తేని యుద్ధసన్నద్ధులు గండు. ఓయీ! ఇంకేల, ఓయీ! [illegible], లెండి లెండి. అదే! జోహారు [illegible] అని యఱచుచుండెను. ఈలోన ముసల్మానుసైన్యము దాఁగి యున్న రాజపుత్రయోధులు పటుత్వముగ నాలుగువేల మంది వచ్చి [illegible] మొదలగు నొక్కసారిగ [illegible] వచ్చి యాశ్రద్ధగ నున్న మ్లేచ్ఛసైన్యముపై బడిరి. అతిత్వరితముగ లేచి మహమ్మదీయసైనికులు తమ తమ యాయుధములు ధరించి రసపుత్రులతో నెదుర్కొని యుభయసైన్యములకును ఘోరయుద్ధము జరిగెను. ఆ స్వల్పకాలయుద్ధములో మహమ్మదీయులు స్వసైన్యపరసైన్యభేదము దెలియఁజాలకతమవారి సహితము మాఁటికి చీకటిలోఁ బొడిచికొనసాగిరి. ఈలోన సుదృఢముగ నగరము

చేరి భీమసింగు మూలబలమునెల్లఁ దీసికొని దక్షిణభాగమున మహమ్మదీయసైన్యమును దాఁకెను. బలపడిన యీసైన్యమునకు మ్లేచ్ఛులకును జరిగిన మహాయుద్ధము వర్ణింప దుస్సాధ్యమై యుండెను. తమ మానప్రాణములకు హాని తటస్థించు నని శిబిరమునందున్న స్త్రీలాక్రందనధ్వనిఁ జేయ యుద్ధము మాని కొందఱు సైనికులు దారపుత్త్రాదుల సంరక్షణకై వెనుకకుఁ బరుగులిడుచుండిరి. కొన్నిచోట్లఁ దెగి దెబ్బదెబ్బకు నెగిరి పడుచున్న మనుష్యులపుఱ్ఱెలును స్రవించురక్తముతో నేల గుభాలునఁ బడు మొండెములును దళతళ మెఱయు యోధుల యాయుధంబులును దక్క మఱేమియు నచ్చట గనఁబడుట లేదు. రజపుత్రులును మహమ్మదీయులును హతులైన తమ బంధుమిత్త్రకళేబరములమీఁదనుండి నిర్దయాత్ములై నడిచి పోవుచు యుద్ధము నొనర్చుచుండిరి. పడినవారితోడను, పడెడువారితోడను, గాయములచే బాధపడి యేడ్చువారితోడను, దేహమును విడుచు నీశ్వరస్మరణము జేయువారితోడను వెన్నిచ్చి పరుగెత్తువారితోడను, యుద్ధభూమి నిండియుండెను. ఈమధ్య మహాశూరుఁడగు ప్రతాపసింగు భీమసింగును విడిచి చక్రవర్తిని జెఱఁబెట్ట నుద్యమించి నాలుగువందల సైనికులను దోడుకొని యల్లాయుద్దీను గుడారముపై నరిగెను. ఒక్కవర్ణముందికి రాజపుత్రు లరుగుటఁ జూచి స్వామిప్రాణరక్షణ మవశ్యము కర్తవ్యమని మహమ్మదీయు లెల్ల వడివడిఁ బ్రతాపసింగునాఁపుటకు వ్యాఘ్రములవలె రోషావేశపరవశులై చని ప్రతాపసింగు దాఁకిరి. ప్రతాపసింగు మధ్యాహ్నసూర్యునివలె దుర్నిరీక్ష్యప్రతాపుఁడై మహమ్మదీయభటులకు భీతి గొలుపుచుండెను. మహమ్మదీయులు రజపుత్రులమీఁదికి వచ్చుటయుఁ జచ్చుటయు నేకకాలమున సంభవించెను. ఎందఱుతురకలను రజపుత్రులు చంపినను తురకలసేన యధికమగుటచే మరల యథాప్రకారముగ సైనికులు ముందుకుఁ జనుచుండిరి.

కొందఱుఁ జీముఁ పుట్టవలె మొంటతురకలు చుట్టుముట్టుటచేనల్పసంఖ్య గల రాజపుత్రులు క్రమక్రమమున క్షీణించిరి. ఏమిచిత్రమో కాని రాజపుత్రసైనికులలో నొక్కఁడైనను రణరంగమును విడిచిపరుగెత్త డయ్యె. శిరమునఁ బ్రాణ మున్నంతవఱకును రసపుత్రులు ఖడ్గముల విడువక యుద్ధము జేసిరి గాని శత్రువుని చేతికిఁ గత్తి నీయరైరి ఇట్లు సైన్యము పలుచఁబడినందునఁ బ్రతాపసింగు ఖడ్గమును డాలునుబూని యకాలమృత్యుదేవతవలెఁ దురకల పైబడి యనేకులను దెగనఱక నాతనిధాటికి వెఱచి ముందటివారు చెల్లాచెదరై పరుగు లిడిరి. తరు వాతనలువదయోధులతో రణరంగముననిలచియున్నప్రతాపసింగుపై పదుగురు మున్నూరుతురకలు గవిసిరి. ప్రతాపసింగు దేహమంతయుగాయము లతో నిండి చిమ్మనగొట్టములనుండి వచ్చునట్లు గాయముల నుండి రక్తము స్రవించి చుట్టుప్రక్కల నున్నవారిపైఁ బడుచుండెను. రక్తక్షయముచే బలక్షయ మగుటయు సింగు నడుమనడుమ సొమ్మ సిలును దెబ్బదెబ్బకు నొక్కొక్క తురకను గూల్చుచుండెను. ఆవేళఁ బ్రతాపసింగుచే నిహతులైనవారు దాదాపుగ నూఱుమందియుండిరి. బలహీనుడై యున్న ప్రతాపసింగుమీఁదికిరహిమానుఖానువడివడివ చ్చి తాఁకి సింగుగుఱ్ఱముమీఁదనున్నఖానునుదిగలాగి తనఖడ్గమాతనిపై నెత్తెను. అప్పుడు మ్లేచ్ఛసేనాపతి యగురహిమానుఖాను ప్రతాప సింగు పాదములపైఁ బడి 'నేనుపిరికిపందవంటివాఁడను. నన్ను జంపినను మీయింటికుక్కను జంపఁ జూచినను నొకటే. బాబూ! నాకుఁ బ్రాణ మును దానము జేయుము. నాతల్లికి నే నొక్కఁడనే కుమారుఁడను. నాకు బిడ్డలు పుట్టిన మీపేరు పెట్టెదను. నన్ను వదలిపెట్టుము మహా ప్రభూ! నన్ను వదలిపెట్టిన యెడల మాచక్రవర్తి యున్నరహస్యస్థల మును మీకుఁ జూపెదను. అతనిని మీరు చంపి మీకసిఁ దీర్చుకొన వచ్చును, గాని నావంటి దిక్కుమాలినవానిని జంపిన నేమిప్రయో

జనము' అని వీరపురుషలక్షణముల విడిచి పరిహరిభంగుల నేడికొన జాలిగుండె గల ప్రతాపసింగు నని విడిచి పుచ్చెను. రహిమానుగం డమునుండి బయలుపడి పారిపోయిన తరియోధుఁడు కొంచెబడకుండగ గొంత సేపు వచ్చినయేనుఁగుచాటున దాఁగికొని యక్కడనుండి లేచి రాజపుత్రులెక్కి వచ్చి పల్లకులలో నొకదానియందు రహస్యముగఁ దలదాఁచికొనెను. అదివఱకు నెఱకో నుండి మదనసింగు మహమ్మదీ యులకొలువుము చూచి చక్రవర్తి తప్పించుకొనిపోయెనని యెఱిఁగి యాత నిచే మోసపోకముందే మేలుకొని తనగుడారమునుండి వెడలివచ్చి రాజ పుత్రవీరులను గలిసికొనెను. భీమసింగు నానిఁ గనుఁగొని కొంత సైన్య మాత్రకచ్చి ప్రతాపసింగునకు సహాయము మొనర్పుమని యనుప నాతఁ డును సత్వరముగఁ జక్రవర్తి గుడారము వరకు వచ్చి ప్రాణసంక్లిష్టుఁడై యప్పటికిఁ దనప్రాణరక్షణము జేసియున్న పినతండ్రినిఁ జూచెను. మదనసింగు పినతండ్రియవస్థఁ గనుఁగొని యుత్తరక్షణము బరీక్షించు నప్పటికిఁ బ్రతాపునిదేహమున ముప్పదిరెండు పెద్దగాయములును నని మితచిన్నగాయములు నుండెను. మదనసింగు పినతండ్రితో 'అయ్యా! మీరు మనశిబిరమున కరుగుఁడు. మీ రింక యుద్ధ మొనర్పలేరు. వ్రణ వైద్యులచే గాయములకుఁ గట్టు కట్టింపుఁడు' అని చెప్పఁ బ్రతాపుఁడు 'నాయనా! రణమునుండి యింటికి మరణభయమున నింతవఱకు నేనరుగ లేదు. నేనింటికిఁ బోఁజాలను. రక్తప్రవాహముచేఁ దడిసిన యీమంటిపై పడుపుపై బడుదుఁ గాని యెద. నీవు చక్రవర్తి మీఁద కరిగి వాని బట్టుము. లేకున్న వదలుము. నానిమిత్తమై విచారింపకుము' అని పలుక మదనసింగు విచారముతోఁ బినతండ్రి ప్రాణముల కాశవదలుకొని చక్రవర్తి మీఁది కరిగెను. చక్రవర్తి యంగరక్షకసైన్యములతో నొకచిన్నగుడారము నుండి సైన్యము పలాయన మగుటకును రాజపుత్రులు చేసినయుక్తి కిని విచారించుచుఁ బ్రాణసంరక్షణ మొనర్చికొనుచుండెను. మదన

సింగును జూచి యంగరక్షకులు నిశ్చేష్టితులుగా నతఁడు శత్రుమధ్యమున నతికి యాకస్మికముగ సింగపుఁగొదమవలెఁ జక్రవర్తియెదుట నిలిచి యాయుధ మెత్తెను. చక్రవర్తిసమీపమున నున్న నజరుజాగు వారిరువురకును నడుమ వచ్చి నిలిచి ఖడ్గమును ద్రిప్పుచు నాతనిదాఁకెను. నాజరుజాగు నసమయమునకు రాకుండినఁ జక్రవర్తిగా రాదినమునఁ బరలోకవాసియై యుండును. చక్రవర్తి మదనసింగును జూచి నిర్విణ్ణుఁడై చేష్టలుడిగి కదలి పోవఁజాలఁడయ్యెను. అప్పుడు నాజరుజాగు మదనసింగుతో నిట్లనియె. "మిత్రుఁడా! నాఁటికి నేఁడు నీవన్యాయమైనదని నే నూరకుండెను. నా ప్రాణములుండినంతవఱకును నీవు చక్రవర్తిపైఁ బడఁజాలవు. అక్కడనే నిలువుము. ఒక్క యడుగు దాఁటివచ్చితివా నీప్రాణములు నీకు దక్కవు. నాస్వామి ప్రాణరక్షణముకంటె నా రక్షణ మెక్కువ కాదు' అని శౌర్యరసమును రాజభక్తిప్రపూరములగు మాటలతో మదనసింగును బలుక నతఁ డాశ్చర్యపడి "చక్రవర్తి యదృష్టవంతుఁ డగుటచే నీవాతనికి నేఁ డడ్డము వచ్చినావు. నీతో యుద్ధముచేసి గెలిచి చక్రవర్తినిఁ బరిమార్చెదను' అని పలికి యాతనితో యుద్ధమారంభించెను. ఇట్లిద్దరును గొంతసేపు యుద్ధమును సలిపి యెవ్వరును గెలువకుండఁ బెనఁగుచుండిరి. అంతలో యుద్ధమాఁపివేయుమని భీమసింగుత్తరువుజేయ మదనసింగు మరలెను. అదివఱకు రాజపుత్రవీరు లనేకులు మృతినొందినను గడకు మహమ్మదీయులు చెల్లాచెదరై నానాముఖములకుఁ బాఱిపోయిరి. ఈనడుమ మంచిదానందయోగి కాగడాలను వేయించుకొని వచ్చి నూఱుగురు భటులతో రంగస్థలము జొచ్చి తురకల గృహములను దివిటీలతోఁ గాల్చుచు వారివస్త్రములను శరీరములను దహనముసేయుచుఁ జిత్రవిచిత్రముగ నఱికి జంప నారంభించెను. మహమ్మదీయు లప్పటికి నిశ్శేషముగ నోడింపఁబడిరి. సరదారులు

చచ్చిన గుఱ్ఱము లొకవైపరుగ నేనుఁగులు చాఱి యొకవంకకుఁ జనఁ సాగెను. స్త్రీలార్తనాదములతో నటునిటుఁ బరువులిడు మ్లేచ్ఛసైన్యమునఁ గలవలమును బాధయు నధికమయ్యెను. ఎచటఁ జూచినఁ బీనుఁగులు, ఎచటఁ గనుఁగొన్న రక్తప్రవాహములు, ఎందు నడచిన నెముకలు, ఏమి విన్న నార్తధ్వనులు నయ్యెను. అట్లున్న రంగస్థలమున మృత్యుదేవత విచ్చలవిడిగ సంచరించుచున్నట్లు మహాభయంకరమై యుండెను. రాత్రి రెండుజాములకు సైనికులు శిబిరములు విడిచి పాఱిరి. రసపుత్రులు తెల్లవాఱువఱకు నుండిరి.

పందొమ్మిదవ ప్రకరణము.

ఇట్లు సమస్తసైన్యమును శత్రువులచే వధింపఁబడుటయుఁ దన కపారకష్టము సంభవించుటయుఁ బద్మినీదేవి చేకూరకుండుటయుఁ జూచి చక్రవర్తి రణరంగము విడచి సత్వరముగ భద్రగజముపై నెక్కి తన యాపత్కాలమున సహాయము నచ్చిన నాజరుజంగును వేనోళ్ల నుతియించుచు నాతనిఁ గూడ నేనుఁగుపై నెక్కించుకొని దీనుఁడయి ఢిల్లీనగరమునకుఁ బ్రయాణమయ్యెను. శిబిరము ననుసరించివచ్చిన స్త్రీజనమెల్ల నాక్రందనధ్వనులతోఁ బరుగెత్తనారంభించినపుడు వారివారి భర్తలు వారికి సహాయముగఁ బోయి వారి కపాయము వాటిల్లకుండఁగఁ జేసిరి. చంద్రసేనుఁడు యుద్ధము జరుగుచున్నంతవఱకును రంగస్థలమును బాసి చనక చక్రవర్తిసైన్యములు పఱచిన వెనుక జయాశపిడి శిబిరమునకుఁ జని భార్యనుగనుఁగొని హేమలతతోఁగూడఁ బ్రయాణమై వెడలుమని యానతిచ్చెను. హేమలత వారియుద్దారమున లేదని భార్య యెఱింగింప గొంతసేపు చంద్రసేనుఁడు బాలికకొఱకు వెదకి యామెను గన లేక

తుదకు విసిగి హేమలతను మహమ్మదీయులో, శత్రునృపులలో నెవరో తీసికొనిపోయియుందురని నిశ్చయించి కొంచెము విచారించి తనరాజు వెంటఁ బోనరిగెను. మదనసింగుపినతండ్రి యవస్థ యెట్లున్నదో యని త్వరితగతి నావంకకు వచ్చుచుండగా యానక మనే భీమసింగు ప్రతాపసింగునిమిత్త్రము మనుష్యులనంపి వెదకి యాతనిఁ దోడ్కొని రమ్మని వారికాజ్ఞ నిచ్చినందునఁ గాయములుండ గాయములతో నున్న యమ్మహా శూరశిఖామణిని వారు భీమసింగుగారి దగ్గఱకుఁ దీసికొని వచ్చిరి. భీమసింగును వాని స్థితిని బట్టి యతఁడు జీవించుట దుర్ఘటమని యెంచినను ప్రాణముతో నున్నంతవఱకు మనుష్యప్రయత్నములు మానుట యనుచితమగుటచే నొకవైద్యునికాతని నప్పగించి, తమమందిరమునకుఁ గొని పోవ నియమించెను. పినతండ్రి భీమసింగు వద్ద సురక్షితుఁడై యున్న వార్త మదనసింగు విని గాయములు తగిలి ప్రాణములతో యుద్ధభూమిని బడియున్న తనయొక్క రసపుత్రులకౌషధ మిప్పించి బ్రదికింపఁ దలఁచి కొందఱు రాజపుత్రులతో యుద్ధభూమిని సంచరించుచుండెను. రహిమాంఖాను ప్రాణభీతిచే ఖడ్గమును దాఁచి యంతఃపురస్త్రీవలె ముసుకుపల్లకిలో యుద్ధము ముగియువఱకుఁ గూర్చుండి తమసైన్యమును శత్రుసైన్యమును యుద్ధభూమిని విడిచినతరువాతఁ బల్లకితలుపులు తెఱచి కోటకు వచ్చి మెల్లఁగా నడచుచుండెను. అతఁడట్లు పోవుచుండ నతనియదృష్టహీనతచే మార్గమున మదనసింగెదురు పడెను. అతనిఁ జూచినతోడనే ఖానుసాహేబుగారు తిరిగి ప్రాణములు మీఁదనే పోవనవచ్చునని నిలువఁబడి తనకు మరణ మతనిచేఁ దప్పదని శూరుని చావు జచ్చుట కిష్టము గలుగ ఖడ్గమును జేతఁబట్టికొని మదనసింగుపైఁ బడనరిగెను. మదనసింగతని పోటుఁ దప్పించుకొని మ్లేచ్ఛసేనానాయకుఁ డుక్కుదక్కి నేలవ్రాలునట్లొక దెబ్బ వైచెను. బాటసారులను దోపించినపాతకమును స్త్రీలను జెఱఁబట్టిన దోషమును నిరపరాధులపైఁ జక్క

వర్తకాగ్రహము గలిగించిన క్రౌర్యమును వానికా సమయమున జ్ఞప్తికి రానతఁడు మనఃక్లేశము నొంది తుదకు మహమ్మదు వారిని సర్వేశ్వరుం డైనయల్లాను దలంచి మక్కావైపు మొగముద్రిప్పి ప్రాణము విడిచెను. తనమిత్రులకు మరణకాలమున కుమారు నొప్పించి తగినవారి సహచారము నకు నియమించి మదనసింహుఁడు పొద్దు జూచి రెండుజాములైన దని తెలిసికొని గృహాభిముఖుఁడై యరుగుచుండ నతనివెంక నొకమనుష్య విగ్రహమువచ్చి సింహుపైఁ జేయివైచి యాకస్మికముగ నతనినాపెను. మదనసింహుఁ డులికిపడి తిరిగి చూచి తనయెదుటఁ బదియారువత్సరముల ప్రాయముగల యొకబాలుని జూచి యాశ్చర్యపడి నీ వెవ్వఁడ వని యడిగెను. 'నాపేరు కుమారసింగు, నేను రాజపుత్రుఁడను' అని యాతఁ డుత్తర మిచ్చెను. అంతట వారిట్లు మాటాడిరి.

మద — నీ విరాత్రి యొంటరిగ నిటు వచ్చుచున్నావు? నీ చరిత్రమును గొంత చెప్పుము.

కుమా — అయ్యా! నేనీపట్టణ చక్రవర్తిగారివద్ద నుంటిని. పాళిగాఁడను నన్నారాయణసింగు మాతాత. హేమలత నా చెల్లెలు. మేము చాలకాలముక్రిందట వియోగము నొందినాము. మాతాత నా పిన్నతనమునందె మృతినొందెను.

మద — అహహా! నీమాటలు లాశ్చర్యమును గల్గించుచున్నవి. హేమలతకు నన్నయుండుట నేనెప్పుడు వినలేదు. ఆహా! నీ మొగ మచ్చుగ నామె మొగమువలెనే యున్నది. హేమలత యిప్పు డెందున్నది? ఆమెను జూచి చాలకాలమైనది. మీతాత నే నెఱుఁగుదును.

కుమా — మాహేమలతా? ఆమెయు నీశిబిరముతో వచ్చినది. కాని యీయల్లరిలో నెటకో పోయియుండును. ఆమె దొరకుట దుర్లభమని నాకుఁ దోఁచుచున్నది.

మద—అయ్యో, నా కాంతసంగతి తెలియదయ్యెను. నే నేమి చేయుదును? నా కామె దొరకు టెట్లు? దైవము నాయెడ నిర్దయుండై యున్నాఁడు.

కుమా—నీ కామెయం దంత ప్రేమ యేల? నీ వామెను వివాహ మాడెదవా యేమి? నీ కామెపై ననురాగ మున్నట్టు లామెకు నీపై నుండునా?

మద—నీ వాలాగున ననుకొనఁబోకుము. ఆమెకు నాయం దనురాగ మున్నది. ఆమె యెందున్నదో నే నెఱుంగఁగోరుచున్నాను. దయచేసి నీవు చెప్పుము. ఆమె నిజముగ నీశిబిరములో వచ్చినదా? అట్లయిన నామెకొఱకు వెదకుదము నాతో రమ్ము.

అని మదనసింగాత్రముతో నడుగఁ గుమారసింగు మందహాసముతో 'నీవు తొందరపడకుము. తెల్లవాఱినదాఁక నోపిక పట్టుము' అని చెప్పి పాలిగారిసమున రహిమానుఖాను హేమలతవిషయమున జరిగిన దౌర్జన్యమును, నారాయణసింగును జైలుసాల కంపుటయుఁ, హేమలత సోనాయిదయవలన కల్యాణగరమున శివప్రసాదునింట నుండుటయు, మాయోపాయమున నామెను రహిమానుఖాను ఢిల్లీకిఁ గొనిపోయి బలాత్కరింపఁజూచుటయుఁ, జాదర్సేనుని దయవలన బాధావిముక్తిఁ బొందియామె చక్రవర్తిశిబిరముతో వచ్చుటయు నాదిగాఁగల పూర్వవృత్తాంతము నెఱింగించెను. రహిమానుఖాను చేసిన దౌర్జన్యమును విని సింగు మిగుల విచారమునొంది హేమలతపై జాలియు ననురాగము నెక్కువకాఁగా నామెను జూపుమని కుమారసింగును వేగిరపెట్టెను. కాని యతఁ డేమియుఁ జెప్పక 'నన్నిన్ని విషయమునను బ్రశ్నించి బాధపెట్టకుము. రేపు నాసంగతిఁ జెప్పి మా చెల్లెలిసంగతిఁగూడఁ బయలుపఱచెదను.' అని పలుక మదనసింగూరకుండెను. అతని మనమున నాందోళన మధికమయ్యెను. వారిరువురును

గొంతసేపు నడచి నగరమును సమీపించునప్పటికి వారికిఁ జిదానంద యోగి కనఁబడెను. యోగినిజూచి కుమారసింగు వినయముతో నమస్కరించి చేతులు జోడించి నిలువ యోగి వాని నాశీర్వదించి యాతని వాలుపట్టి తనబసకు రమ్మని బలవంతము చేసెను. కుమారసింగు మదనసింగునొద్ద సెలవుగైకొని యారాత్రి యోగితో నరిగెను. మదనసింగుమాత్రము కుమారసింగుమాటలయందర్థము నరయుచు నాతని ముఖవిలాసమునం దొకయాకర్షణము గలుగుటచే ధ్యానమగ్నుఁడై యుండి యింటి కరిగెను. కుమారసింగు నారాత్రి చిదానందయోగిమఠమున భుజియించి సుఖముగా నిద్రించెను. మదనసింగు ఇంటికి నరుగునప్పటికిఁ గృష్ణసింగు రోదనము చేయుచుఁ బ్రతాపసింగు గాయములచే మూర్ఛావశిష్టుఁడై రాజమందిరమున నున్నాడనియు, సువర్ణబాయి యటకరిగెననియుఁ జెప్పి యాతని నటకుఁ బొమ్మనెను. ఆమాటలు విని మదనసింగు దుఃఖభారముచే నడువఁజాలక కన్నీళ్ళు విడుచుచు మెల్లమెల్లఁగా రాజాంతఃపురము బ్రవేశించెను. భీమసింగు, మహారాణాలక్ష్మణసింగు గోరాసింగు మొదలగువారందఱు మదనసింగున కెదురుగవచ్చి నేఁటి జయమునకాతని బహూకరించి పినతండ్రియొద్దకుఁ దోడ్కొనిపోయిరి. జయసంతోషమును బితృమరణదుఃఖమును నేకకాలమున సింగుహృదయమున జనియింప నాతఁడు లోపలి కరిగి గాయములచే బాధపడుచు ధైర్యమును విడువని పినతండ్రినింజూచి దుఃఖమునుబట్టఁజాలక యాతని పైఁబడి యేడ్వనారంభించెను. సువర్ణబాయి కుమారుని కౌఁగిలించుకొని 'నాయనగారు పోవుచున్నారు తండ్రీ!' యని రోదనమారంభించెను. అంతట మదనసింగు ప్రతాపసింగుమొగము మీఁద మొగముబెట్టికొని 'కర్మా! నేను దల్లిదండ్రుల నెఱుఁగను. నీవే నన్ను గారాబముతోఁ దండ్రి లేనిలోపము కనఁబడకుండఁ బెంచినావు. అయ్యో! నన్నువిడిచి పోయెదవా? నాకెవరుదిక్కు? నే నింక నెట్లు

జీవింతును? అని వాపోవఁదొడఁగెను. శౌర్యరాశి యగు ప్రతాపసింగు వానిని వారించి 'నాయనా! నీవు రాజపుత్రుఁడ వగుదువా కావా! మరణ మొక్కఁడు మాకుఁ దప్పదుగద. నేను వీరపురుషోచిత మగు మరణమునొందుచున్నాను. దేశస్వాతంత్ర్యమునకుఁ బోరాడి మృతినొందుచున్న నన్నుఁ జూచి సంతోషించుటకుమాని దుఃఖించెద వేల? నీవు రాజభక్తిగలిగి జాగ్రత్తగ నుండుము' అని యూరార్చి భీమసింగును మహారాణాలక్ష్మణసింగును బిలిచి మదనసింగుఁ జూపి 'అయ్యా! నాకును నా యన్న యగుమాధవసింగుకును నితఁడే కుమారుఁడు. ఈతని మీకుమారునిగ నెంచికొని లోపములను క్షమియించి రక్షించుకొనుఁడు. అని చేతిలోఁ జేయువైచి యప్పగించెను. ఇంతలోఁ బ్రతాపసింగున కాయాసముగాఁగా నందఱును 'రామ రామ, రామ' యనుచు హరినామస్మరణ మొనర్చిరి. అప్పుడు భగవద్ధ్యానముతోఁ బ్రతాపసింగు లోకాంతరముఁ జేరెను. తరువాతనమిత గౌరవముతో నూరేగించి ప్రతాపునకు భీమసింగు దహనసంస్కారములు జేయించెను. మదనసింగు పినతండ్రికి నుత్తరక్రియలు చేసి పితృఋణమును దీర్చుకొని పితృవియోగమునకు హేమలతావియోగముతోడ్పడఁ జింతిల్లుచుండ సువర్ణబాయి యొకనాఁడు కుమారుఁ జూచి 'నాయనా! యిఁక వివాహమాడి యిల్లు నిలువబెట్టికొనుము. నీమనోనాయిక యగు హేమలత యున్నచో నామెను జేకొనుము' అని పలుక నామాట లమృతసేవనమట్లు మదనసింగున కపారసౌఖ్యమును గలిగించెను. కాని హేమలత యెందును గానరానందున నతఁడు దీర్ఘవిచారమగ్నుఁడయి యానాఁడుదయమునఁ జిదానందయోగిమఠమున కరిగెను. కుమారసింగు తొలినాఁడే మఠమును బాసి చనినట్లు చిదానందయోగి యెఱిఁగింప మదనసింగు హేమలతజాడలు తెలియనందునకు విచారించుచు నింటికి వచ్చు

చుండెను. అపుడు రాజవీధిలో నొకపల్లకి యూతని కంటఁబడెను. ఆపల్లకివెంట వచ్చుచున్న యేఁబదివత్సరముల ప్రాయముగల యొకతురక మదనసింగును గురుతుపట్టి 'మదనసింగుగారూ! నిలువుండీ' యని పిలువ నతఁడును నిలిచి చూచి యామనుష్యు నానవాలుపట్టి పేరు స్ఫురణకురానందున జ్ఞప్తికిఁదెచ్చుకొనుచుండెను. అంతట నాతురక సింగుతో 'అయ్యా! మీరు నన్ను గుర్తింపఁజాలరు. నాది పాలిగ్రామము; నాపేరబ్దుల్ రహీముమౌలవి. పల్లకిలోనున్నయతఁడు ముసలి నారాయణసింగు. ఇతనిని మీరాదరింపుఁడు' అని సంతోషముతోఁ బల్లకి నంటికిఁదోడ్కొనిపోయి నారాయణసింగును సగౌరవముగ నాదరించి హేమలతకై యూతఁడు వెదకుటవిని చిత్తూరునందామె లేదని చెప్పి 'మీరు పాలిగ్రామమునుండి యిటకెట్లువచ్చిరో మాకుఁ దెలియఁజేయుఁడీ' యని మదసింగడిగెను. రహీమానుఖాను దౌర్జన్యమునుదాను జెఱసాలయందుండుటయు, రహీమానునకుబదులుగవచ్చినవాఁడు తన్నుహింసించుటయు, వేటకుఁబోయినప్పుడొక వ్యాఘ్రము వానిపైఁబడి వధించుటయు గ్రామస్థులు తన్నువిడిపించి హేమలతను వెదకించి యెందును గాన నుండుటయుఁ జెప్పి 'ఆమె చిత్తూరునందున్నదేమో యని మౌలవిని సహాయముగఁ దీసికొని నేనిటకువచ్చినాఁడను. ఈతనిదయవలన నేనాపదనుండి బయటఁబడితిని. అన్యమతస్థుఁడైనను నీతఁడు నాకొనర్చిన యుపకారమునకు నే నీతని ఋణము నెన్నిజన్మములకైనను దీర్పఁజాలను. మాహేమలత యెందును లేదని మీరనుచున్నారుగద. అయ్యో! నేనేమి చేయుదును? ఆమె యిక్కడనుండునని గంపంతయాశతో వచ్చినాఁడను. ఇంక నే మృతిఁబొందుటమేలుగాని జీవించుట మేలుగాదు. ఈమౌలవి నన్ను నమ్మకొని చక్రవర్తిరాజ్యమునుబాసి చిత్తూరునఁ గాపురముండ నిశ్చయించుకొని వచ్చినాఁడు. నే నొకవేళ మృతినొందినను నీవీ

మాలవిసాహేబున కుపకారము జేసి యిక్కడ నుండునట్లుచేయుము' అని చెప్పనారాయణసింగుపలుకులు విని మదనసింగబ్దుల్ ఖరీమున కభయ మిచ్చి హేమలతను వెదకించుచుండెను.

ఇరువదవప్రకరణము.

ఆమఱునాఁడు మధ్యాహ్నము దర్బారు జరగునని భీమసింగు ప్రకటించెను. రాజపుత్రులెల్లరు నియమితకాలమునకు సభామంటపమున కరిగి యుచితాసనములఁ గూర్చుండిరి. భీమసింగును మహారాణాయును వచ్చి కొలువు దీర్చి యుద్ధమునందు వీరస్వర్గమునకుఁ జన్నశూరఖామందులను బార్చి విచారము తెలిపి శరీరముల గాపాడక యుద్ధ మొనర్చినవిక్రమశాలుర కనేకబహుమానములను బిరుదులను నిచ్చి వారిని మిగుల గౌరవించిరి. అందు ముఖ్యముగ మదనసింగు సాహసధైర్యములకు రాణా మెచ్చుకొని శౌర్యనిధియగు ప్రతాపసింగు సేనానాయకత్వమునకు నాతని నియోగించిరి. రాజపుత్ర సేనానాయకత్వము నందుటకు మదనసింగు మహానందము నొందెను, నాఁడు సభామంటపమునఁ దనతండ్రి లేకుండుటయు, సభయెల్లఁ జిన్నవోవుటయు నాతని యుద్యోగమును దాను స్వీకరించుటయు నాతనికిఁ గొంత దుఃఖము గల్గించెను. ఆయుత్సవము దాదాపుగ ముగియునప్పటికి నలుబదియేండ్ల వయస్సుగలయొక చామనచాయమనుష్యుఁ డుత్తమరాజపుత్రులు ధరించుకొనువస్త్రాలంకారములతో సభ కరుదెంచి రాణాయెదుట నిలిచెను. అతఁ డాకృతిగ ముసల్మానుఁ డాగోలుపుంకు రానందున నాతని నెవ్వరు నానవాలు పట్టి తగుగౌరవము నొనర్పక విస్మయమొందుచుండ

భీమసింగాతని నుచితాసనమునఁ గూర్చుండఁ బనిచెను. మదనసింగు మొదలగు వారతని మొగమున్న జూచినట్లున్నఁగని తమలోఁదాము గుసగుస లాడ నారంభించిరి. అప్పు డానూతనపురుషుఁడు లేచి సభాసదులను దనవృత్తాంతమును వినవధరింపుఁ డని వేఁడికొని యిట్లు పలికెను. «ఓ రాజపుత్రులారా! నాచరిత్రమతిదీనమైనది. నేనొక ప్రతిష్ఠ గలరాజపుత్రవంశమునం దుదయించితిని. నా బాల్యముననే నాతల్లి మృతినొందుటచే నేనబ్రయాగలో నా మేనమామలవద్ద పెరిగితిని. మా కాపురము రాజస్థానమున నున్న జయపురమైనను నేనుఢిల్లీ చక్రవర్తుల పాలనము క్రింద నున్న దేశములో నుండుటచే జలాలుద్దీన చక్రవర్తివద్ద సేనాధిపత్యమును గ్రహించి, యిరువదియేండ్లు రాకముందే నే నాచక్రవర్తి యనుగ్రహమునకుఁ బాత్రుఁడనై గొప్పవాఁడనైతిని. ఈయంతరమునందు నాతండ్రి నాతల్లి పోయిన తరువాత మరల వివాహమాడి ద్వితీయభార్యయు బిడ్డలును మృతినొందుటచే వైరాగ్యముగలవాఁడై ప్రయాగకు వచ్చి మా మేనమామలప్రోత్సాహముచేఁ జక్రవర్తిపట్ట సైన్యాధిపత్యమును సంపాదించెను. అల్లాయుద్దీను దక్షిణదేశమునుండి వచ్చి జలాలుద్దీనును జంపించి తానె చక్రవర్తి కాఁగలించి క్రూరకార్యమునఁ దోడ్పడుమని నన్నును నాతండ్రి నడుగ మేమునిరాకరించితిమి. అందుచే మాపై నాగ్రహముగల్గి మాతండ్రికన్నులు పదనచేసి కత్తితోఁ బొడిచివైచి నన్ను వధించుటకు యత్నింపఁగా నేనామహాపద దప్పించుకొని పారిపోతిని. నాభార్యయునంతకుముందే రెండు సంవత్సరములక్రిందటఁ బరలోకగతురాలై నందున నప్పటికి నేఁడెనిమిదేండ్లవయసుగల నాచిన్న కుమారికను శిబిరమున విడిచి నేదేశాంతరములకు మారువేషముతో నరుగఁ బూనితిని. తురుకలవలన నా కింతద్రోహము జరుగుటచే నెట్లయిన నల్లాయుద్దీనుపై హిందూరాజులఁబ్రేరేపించి దండెత్తి కసిదీర్చికొనఁ దలఁచి నేను దక్షిణహిందూదేశములకుఁబోయి మహారాష్ట్రరా

జగు రామదేవుఁడు మీతోఁ గలిసియుండి కొండఁబఱచి వారివద్దనుండి మీ క్షేత్రమునకు గూడఁ దెచ్చితిని కాని మధురానగరమున నేనొకపాడు దేవాలయమున యోగివేషముతో నుండ రహిమానుఖాను సేవకులు నన్ను యమునానదిలోఁ బడఁద్రోసి యాకాగితముల నపహరించిరి. ఈఁత వచ్చినవాఁడ నగుటచే దైవానుగ్రహమున నే నాజలగండమునుండి బైటఁబడి, గోసాయివేషముతోఁ బాలిగ్రామమున కరిగి యచ్చట నాతండ్రి యగునారాయణసింగును నా ముద్దుకూఁతురగు హేమలతయు గ్రుడ్డికి యుండుటను గాంచి రహిమానుఖాను హేమలతను జెఱఁ బెట్ట నుంచియుండ నామె నరక్షించి ల్యానగరమునకుఁ దోడ్కొని పోయి నాస్నేహితుఁడగు శివప్రసాదునింట నుంచితిని. తరువాత రాజస్థానముపైఁ జక్రవర్తి దండెత్తు ననుమాట విని ఢిల్లీనగరమున జరగు వర్తమానము గ్రహించి రాజపుత్రులకు దెలిగింపఁ గోరి సుందరు ఫకీరుగా రహిమానుఖానువద్దనుండి రహస్యములు దెలియుటకుఁ గనితిని. అంతటనుండియు నేనీనగరమున సదానందయోగివేషముతో నుండి రాజపుత్రుల సేవకుఁడనై నాకన్నుల్ల ధారవోసితిని. ఆరాత్రి మహారాణా భీమసింగుగారిని మదనసింగుసాహాయ్యము వలన రక్షించి వసంతభట్టును, శ్యామలాంగస్వామివారి వేషమునఁ బచికొను యుత్తరములఁ దెచ్చిన పాండురంగనాథునిఁ బట్టికొని వసంతభట్టును జంపించి పాండురంగనాథుని బీకానేరు కంపించితిని. నే ననేకసేవకుల నుంచికొని వారిని నానాభాగములకుఁ బంపి వసంతభట్టావాని రహస్యముల నెఱిఁగి నేఁడు తురకల నోడించి సఫలమనోరథుండ నైతిని. నాపేరు జనార్దనసింగు. హేమలత నాకూఁతురు. అంధుఁడగు నారాయణసింగు నా తండ్రి. హేమలత నావద్దకు వచ్చినది. కాని నాతండ్రిజాడలు దెలియలేదు. ఎఱిఁగినవారున్నయెడల నాకాతనిజాడ నెఱిఁగించి నన్ను ధన్యుఁ జేయుఁడు. నా కుమార్తెను మదనసింగున కిచ్చి వివాహము చేసెదను' ఇట్లు జనార్దన

సింగు తనపూర్వవృత్తాంతమును సభ్యులకుఁ దెలియఁజేయ వారాశ్చర్యపడి యందఱు నాతనివంక దృష్టి నిలిపి చూచుచుండ, హేమలత చిత్తూరునగరమున నున్నదనియు నామెను దనకిచ్చి వివాహము చేయుట నిశ్చయమనియు జనార్దనసింగు పలుకుటచే మొదట మదనసింగు మిగుల సంతోషించుచు నారాయణసింగుతనగృహమం దనితోఁ జెప్పి తనతో రమ్మని పిలిచెను. పాలిగ్రామమునుండి ... స్థానము కాయంధుఁడు వచ్చుట కాశ్చర్యము నొంది జనార్దనసింగు చిరకాలముక్రిందటఁ జూచినతనతండ్రిని గన్గొనఁగోరి రాణావద్దను సభ్యులవద్దను సెలవు గైకొని తనమనమునకుఁ జనియొకపల్లకిలో హేమలతను గూర్చుండఁబెట్టి వెంటఁబెట్టికొని మదనసింగుతో నరిగెను. చిరకాలమునుండి పరస్పరవియోగముగలయాప్తబాంధవుల ... సమ్మేళనమును నేత్రోత్సవముగఁ జూడఁగోరి భీమసింగునుసభ్యులును మహారాణాతో బయలుదేఱిమదనసింగుగృహమునకుఁ జేరి మదనసింగుతనయాదృష్టవశమునఁ దనగృహము నలంకరించినమహారాణాప్రభృతులనుయథాశక్తిని గౌరవించి యుచితాసనములిడి వారందఱుఁ గూర్చుండిరి. మనుమరాలు గనఁబడనందులకు చింతించుచున్న నారాయణసింగువద్దకుఁ జని, మదనసింగు 'తాతా! మీహేమలత వచ్చినదిసుమీ!' యని పలికెను. తోడనే నారాయణసింగు దిగ్గున లేచి 'నాయనా! ఏదీమా హేమలత? ఏదీ! నాయనా! నిజమేనా చెప్పుచెప్పు' మని వేగిరపడుచుండ నంతలో హేమలత మేఘములచాటుమెఱపువలెవచ్చి 'దాదా! దాదా!' అని పిలుచుచు నానందాతిశయమున నన్యపురుషు లుండిరనుమాట మఱచి యానందబాష్పములతో ముసలివానియొడిలోఁ గూర్చుండి యతనికంఠమును గట్టిగఁ గౌఁగిలించికొని విలపింపసాగెను. నారాయణసింగు మనుమరాలిపైఁ జేయివైచి కనులనుండి బాష్పములామెశిరముపైఁబడ, 'అమ్మా! నాఁటికి నిన్ను నేఁడు చూచితిని. నన్ను

జూచి యానందించుటకు నీతండ్రి లేఁడు గదా తల్లీ' యని పరిపరిధం గులఁ దనసంతాపసంతోషములను మాటలచేతను జేష్టలచేతను దెలుపు చుండెను. అప్పుడు మదనసింగు వృద్ధునితో 'తాతా! నీకుమారుఁడు వచ్చినాఁడు చూచెదవా?' యనిపలుక నారాయణసింగు తనపుత్రుఁ డావఱకె గులాముద్దీను చక్రవర్తిచేఁ జంపఁబడినట్లు దృఢమగు నమ్మకము గలవాఁడగుటచే నామాట నమ్మక 'నాయనా! మీరు నన్నిట్లు పరిహాసించెదరు? నాకొడుకెక్కడ; నాకనపడు టెక్కడ. జలాలుద్దీను చచ్చుటకు ముందురాత్రి నాకును నాకుమారునకును ఋణముతీరినది. అటువంటి పుత్రరత్నము నావంటి పాపకర్ములకేలదక్కును' నాయనా జనార్దనసింగూ! ఇఁక నాకగపడవు గదా' అని విలపించుచున్న నారాయణసింగు మాటలు కడ్డముగవచ్చి జనార్దనసింగు 'దాదా! నామాటలు నన్నానపట్టఁజాలవా? నేను జనార్దనసింగును. ఆరాత్రి నేనల్లాయుద్దీను చేతఁ బడకుండ దైవానుగ్రహమున బ్రదికి శిబిరమును విడిచి యింత కాలమును మారువేషముతో బహుదేశములందిరిగి సమస్త యాతనలు సేవించి తుదకు బాలిగ్రామమునకు వచ్చి మీరు బ్రదికియుండుట తెలిసికొని మనశ్శాంతిఁ గలిగియుండి నేఁడు గలిసికొన్నాను' అని జనార్దన సింగు తన పూర్వోత్తరవృత్తాంతమును నెఱిఁగింప నారాయణసింగు వానికంఠమునుబట్టి తనకుమారుఁడని తెలిసికొని యక్కునఁ జేర్చి, యనిర్వాచ్యానందము నొంది 'నాయనా! చక్రవర్తి నాకన్నులను పొడిచివేయకముందు నిన్నుఁ గన్నులారఁ జూచినాఁడను. నేఁడు నిన్నుఁ జూచిసంతోషింపనాకుఁ గనులు లేవు. అయినను నీవును హేమలతయు నాకు రెండుకన్నులయి యున్నారు. మీరు దొరకుటచే నాకుఁ గనులు లభించుట' యని పలికి సంతోషమున వెఱ్ఱివాఁడవలె నుండెను. జనార్దనసింగు హేమలతను శివప్రసాదుగృహమునకుఁ గొనిపోవునాఁడు గాక యీరెండుదినములందును దగ్గరనున్నపుడుగాని, తానామెకుఁ

తండ్రి యగుటం జెప్పనందునం దనకు జ్వరము గలిగి యప్పుడు రక్షరేఖ
గట్టిన గోసాయి యెతనతండ్రియని హేమలత ప్రథమ పర్యాయమున
విని విస్మయ మొందెను. తా నాతని విడిచిపోవునాఁటి కెనిమిదిసంవ
త్సరముల బాలికగ నుండి నేఁడు సంప్రాప్తయౌవనయై యుండుటచే
జనార్దనసింగు చాలకాలమున కగపడి కూఁతుం గని ముద్దుపెట్టికొని
యొడిలోఁ గూర్చుండఁ బెట్టెను. తరువాత సువర్ణబాయి హేమ
లతను జూడఁగోరినందున జనార్దనసింగామెను లోనికంపెను. సువర్ణ
బాయి హేమలతాసౌందర్యాదులను, మొగమున రసపుత్రికళను, సత్కుల
జాతచిహ్నములను, వినయసంపత్తిఁ జూచి యామె యెట్టయినఁ దన
కుమారున కిల్లాలైన జూడఁ గోరుచుండెను. అప్పుడు మదనసింగు
జనార్దనసింగును జూచి “అయ్యా! హేమలతకు సహోదరుఁడై యుం
డు కుమారసింగెచట నున్నాఁడు? అతఁ డాదినమున సమరమునకు

గదా' అనియడుగ 'నాయనా! ఆకుమారసింగే యీ హేమ
లతయయ్యెను. యుద్ధమునందు జరిగిన కలకలములో హేమలత దుష్టుల
పాలఁబడకుండఁ బురుషవేషము వైచికొని యాపేరు పెట్టికొన్నది.'
అని జనార్దనసింగుత్తరము చెప్పెను. హేమలతయొక్క సమయోచిత
బుద్ధికిని యుక్తికిని మదనసింగాశ్చర్యపడుచుండ నప్పుడు భీమసింగు
లక్ష్మణసింగు నెదుట, జనార్దనసింగు హేమలతను మదనసింగున కిచ్చి
వివాహము చేసెదనని చెప్పి, తనతండ్రికిని నావివాహ మిష్టమగు
టచేఁ దద్విషయప్రయత్నముల నొనర్పుఁడని భీమసింగుతోడను
దక్కినరసపుత్రులతోడను చెప్పెను. ప్రతాపసింగు మృతినొందుటచేఁ
బెద్ద లెవ్వరును లేరని మదనసింగుపక్షమున భీమసింగు సర్వప్రయత్న
ములను జేయించి పందిళ్లు వేయించెను. నారాయణసింగు జనార్దనసిం
గును హేమలతవివాహమగువఱకును దమమందిరమునకు రండని
భీమసింగు పిలుచుకొనిపోయెను. సంపూర్ణశరత్కాలచంద్రమండలము

నపహాసించు హేమలతముఖము నవలోకించి ముద్దుపెట్టుకొని మొఖువు దీఁగఁబోలునామెదేహమును బిగ్గఁగౌఁగిలించికొను నిమిష మెన్నఁడు వచ్చునాయని మదనసింగు నిమిష మొకయుగమువలె గడపుచుండెను. కాపొందిన మన్మథునివలె నల్లపట్టుకుచ్చులఁబోలుమీసములతోడను నీలోత్పలములవంటి నేత్రములతోడను సంపూర్ణచంద్రబింబమువంటి ముఖముతోడను దనహృదయమును బాయకున్నమదనసింగునుదలఁచి కొని హేమలతయు వానిఁగనిసికొనునుదిన మెన్నడు చూచుచుండెను. అంతట నొక సుదినమున సుముహూర్త మేర్పఱచి జనార్దనసింగు హేమలతామదనసింగులకు సకలరాజపుత్రముఖ్యుల సన్నిధిని మహావిభవముతో భేరీమృదంగాదిమంగళధ్వనులతో వివాహము గావించెను. పద్మినీదేవి హేమలతయొక్కవినయాదిసుగుణములకు మెచ్చియో, పుత్రసమానుఁడైన మదనసింగుపైఁ గల్గినప్రేమ నెంచియో, యామెకు నమూల్యాభరణములను బెట్టి తనయింటఁ బెండ్లికుఁ
జూచినవారందఱు నది యనుకూలదాంపత్యమని పొగడ హేమలత మదనసింగును వివాహమాడెను. వివాహమహోత్సవ మైదునాళ్లును మహావైభవముతో నడచెను. మదనసింగొకపత్నీవ్రతస్థుఁడై విద్యావంతురాలయినయామెసాంగత్యముచే నపారసౌఖ్యము నొందుచు నారాయణసింగుతోడను మామగారితోడను సుఖముగాఁగాలక్షేపము చేయుచుండెను. వివాహమైన నెలదినముల కబ్దుల్ఖరీము మరణించిన వార్తవిని మదనసింగు భీమసింగునకుఁజూపి యాతఁడు మ్లేచ్ఛరాజ్యమును బాసి చిత్తూరురాజ్యమున నుండుట కనుజ్ఞ వేఁడుచుండుటఁ దెలియఁజేయ భీమసింగందులకు సంతోషించి యాతనికి నెలకుఁ బదివేలవరాలవేతనముగలయుద్యోగమునిచ్చి యాతనికుటుంబమును గూడ రప్పించెను. ఆనాఁటనుండియు మాలవి చిత్తూరువాస్తవ్యుఁడై మహారాణాకొలువులో నుండెను.

తరువాత హేమలత సుఖముగ నున్నవార్తను శివప్రసాదునకు జంద్రసేనునకును దెలియఁజేయుటకు మదనసింగు వారికడకు మనుష్యు నంపెను. హేమలత తనకుఁ గడుసహాయ మొనర్చిన చంద్రావతికి నుత్తరము వ్రాసి యామనుష్యులచేతి కిచ్చెను. హేమలతామదనసింగులయనురాగఫలమై, వివాహమైన రెండు సంవత్సరములనాఁటికి వారి కొక కుమారుఁ డుదయించెను. అతనికి మదనసింగు మాధవసింగని తనతండ్రిపేరు పెట్టెను. తరువాత వారి కనేకులు కుమారులుఁ గుమార్తెలు జనించిరి. మదనసింగు రాజక్షత్రియుఁడై తన తండ్రికంటెను బినతండ్రికంటెను బరాక్రమమునఁ బేరుగాంచి శత్రువులఁ జక్కఁబఱచి బలిష్ఠమై రాజ్యమునకు గుండెకాఁడై పుత్రపౌత్రాభివృద్ధి గలిగి వర్ధిల్లుచుండెను.

సంపూర్ణము.

శ్రీవిద్యానిలయముద్రాక్షరశాల:—రాజమహేంద్రవరము.